ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 262, పేజీలు : 12 వెల : 6.50

లిజ్‌ట్రస్ రాజీనామాతో సందిగ్ధంలో
భారత్ వాణిజ్య ఒప్పందం 9లో

అగ్నిప్రైమ్ క్షిపణి పరీక్ష
విజయవంతం

# ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రణాళిక



### వెలిగొండ టన్నెల్-2లో 3.4 కిలో మీటర్లు సొరంగం పనులు పూర్తి చేయాలి
### జూన్ నాటికి కుప్పం బ్రాంచి కెనాల్ పూర్తి
### ఆర్‌అండ్‌ఆర్ పనుల్లో 41.15 మీటర్ల వరకు సహాయ పునరావాసంపై దృష్టి
### సాగునీటి ఎత్తిపోతల పథకాల పర్యవేక్షణకు రైతు కమిటీలు
### జలవనరుల శాఖ, పోలవరం పనులపై సిఎం జగన్ సమీక్ష

**విజయవాడ, అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్వహణపై ప్రభుత్వం పూర్తి దృష్టిని కేంద్రీకరించిందని సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. సాగునీటి వనరులను సమృద్ధి అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు వీలుగా రాష్ట్రంలోని అన్ని ఎత్తిపోతల పథకాలు(లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్) నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకు న్నామని తెలిపారు.విజయవాడ ప్రకాశం బ్యారేజీకి దిగువన మరో ఆనకట్ట నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ కార్యచరణ ప్రణా ళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.పోలవరం ప్రాజెక్టు సంబంధించి అన్ని సాంకేతిక అడ్డంకులను తొలిగించుకుని,నిర్మాణ పనుల్లో వేగవంతంగా ముందుకు వెళ్ళేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వెలిగొండ టన్నెల్-2లో మిగిలి ఉన్న 3.4 కిలో మీటర్లు సొరంగం పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చినట్లు వివరించారు.కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు కుడా జూన్ కల్లా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారుల నివేదికనుసరించి చెప్పారు.ఏపీలో జలవనరుల శాఖ, పోలవరం ప్రాజెక్టు పనులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన వ్యక్తిత కార్యాలయంలో శుక్రవారం సమీక్షను నిర్వహించారు.ఈ సమావేశంలో పోలవరం ప్రాజెక్టు అంశాన్ని ప్రస్తావిస్తూ ఈసీఆర్ఎఫ్ డ్యాంలో కోతకు గురైన ప్రాంతంలో చేపట్టే పనుల ప్రణాళికపై అధికారులతో సీఎం జగన్ చర్చించారు.డ్యాం ప్రస్తుత పరిస్థితులను అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.గోదావరిలో వరద కొనసాగుతుందని, ప్రస్తుతం రెండున్నరలక్షల క్యూసెక్కుల వరద నీరుఉందని అధికారులు సీఎం జగన్‌కు వివరింఆరు.ఈసీఆర్ఎఫ్ డ్యాంలో ఎటువంటి పనులు చేపట్టాలన్నా ముందు కోతకు గురైన ప్రాంతంలో పరీక్షలు చేయాలని అధికారులు సీఎం తెలిపారు.ఈ పరీక్షల్లో వెల్లడైన అంశాలు,దాని తరువాత డిజైన్లు ఖరారు పూర్తయితే తప్పించి పనులు చేయలేమని అధికారులు స్పష్టం చేసారు.కోతకు గురైన ప్రాంతంలో పరిస్థితులు, డయాఫ్రం వాల్ పటిష్టతపై నిర్ధారణల కోసం పరీక్షలు నవంబర్ మధ్యంతరం నుంచి మొదలవుతాయని అధికారులు సీఎంకు వివరించారు.వీటి తుది నిర్ణయం రావడానికి డిసెంబరు నెలాఖరు వరకు పట్టే అవకాశం ఉందన్నారు.ఆ తరువాత సీడబ్ల్యూసీ డిజైన్లు. మెథడాలజీ ఖరారు చేయాల్సి ఉంటుందన్నారు.ఈ పరీక్షలు నడుస్తున్న సమయంలోనే దిగువ కాఫర్ డ్యాం పూర్తి చేస్తామని అధికారులు వివరించారు.ఆ ప్రాంతంలో డీ వాటరింగ్ పూర్తి చేసి,డిజైన్ల మేరకు ఈసీఆర్ఎఫ్ పనులు ప్రారంభిస్తామన్నారు.ఈ లోగా ఆర్‌అండ్‌ఆర్ పనుల్లో ప్రాధాన్యతగా నిర్దేశించుకున్న విధంగా 41.15 మీటర్ల వరకు సహాయ పునరావాస పనులు పూర్తిచేయడంపై దృష్టి పెట్టాలని అధి కారులను సీఎం జగన్ ఆదేశించారు. విజయనగరంజిల్లా ≫2



శుక్రవారం ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ మందిరంలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోదీ

# దేవ భూమిలో ప్రధాని మోడీ

**డెహ్రాడూన్, అక్టోబరు 21:** ప్రధాని నరేంద్రమోడీ దేవభూమిలో శుక్రవారం ఉదయం ప్రఖ్యాత కేదార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్యటన సందర్భంగా సంప్రదాయ తెలుపు వస్త్రాలను ధరించారు. హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన చంబా ప్రాంత మహిళలు వాటిని చేతితో రూపొందించారు. ఆ దుస్తులకు చోళ డోరాఅని పేరు. ఇటీవల హిమాచల్ పర్యటనలో భాగంగా మోడీకి ఆ మహిళలు వాటిని అందించారు. చల్లని ప్రదేశానికి వెళ్లిన సమయంలో ఆ దుస్తులను ధరిస్తానని అప్పుడు ప్రధాని వారికి హామీకూడా ఇచ్చారు. కేదార్‌నాథ్‌కు వచ్చిన సమయంలో ఆ మాటనునిలబెట్టుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించారు. మరి కొన్ని కొత్త ప్రాజెక్టులను శంకుస్థాపన చేయను న్నారు. శుక్రవారం ఉదయం డెహ్రాడూన్ విమానా శ్రయానికి చేరుకున్న ఆయనను ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మిత్‌సింగ్, ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి సాదరంగా ≫2

# మూడు రాజధానులతోనే అభివృద్ధి
## రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రులు, వక్తలు

**అనకాపల్లి, అక్టోబరు 21, ప్రభాతవార్త:** అనకాపల్లి, పెంటాకోట ఫంక్షన్ హాల్‌లో వికేంద్రీకరణకు మద్దతుగా ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, జేఏసి చైర్మన్ ప్రొఫెసర్ లాజపతిరాయ్, మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాధ్, ప్రభుత్వ విప్ కరణ ధర్మశ్రీ అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మేధావులు, విద్యావేత్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ఉద్యోగులు మేధావులు వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ మూడు రాజధానుల వల్ల రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెం దుతుందని అన్నారు. గతంలో హైదరాబాద్ రాజధానిగా పెట్టుబడులన్నీ అక్కడే పెట్టడం వల్ల మిగిలిన ప్రాంతాలు అభివృద్ధి చెందలేదని కావున మూడు ప్రాంతాల్లో వికేంద్రీకరణ పెడితే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ నేపధ్యంలో అనకాపల్లి ఎంపీ బి సత్యవతి మాట్లాడుతూ ప్రజలు ఆకాంక్ష విశాఖ రాజధాని రావాలని రాష్ట్రముఖ్యమంత్రి వినూత్నమైన పరిపాలన అందించాలన్న సద్దు



శుక్రవారం విశాఖలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు

దేశంతో సచివాలయాలు రైతు భరోసా లాంటి కార్యక్రమాలు పెట్టారని కొంతమంది ఉత్తరాంధ్ర అభివృద్ధి చేయకుండా చూస్తున్నారని ఉత్తరాంధ్ర ప్రజలు అందరూ కలిసికట్టుగా వుండాలని ≫2

# జూడాలకు భారీగా స్టయిఫండ్



2లో

## పాదయాత్రలో అనుమతించిన రైతులే పాల్గొనాలి
### హైకోర్టు ఆదేశాలు

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పాదయాత్రలో అనుమతినిచ్చిన 600 మంది రైతులు,నాలుగు వాహనాలు మాత్రమే ఉండాలని స్పష్టీకరించింది.సంఘీభావం పేరుతో ఎవ్వరు ఈ యాత్రలో వచ్చి చేరకుండా చూసుకోవాలని పోలీసులను ఆదేశించింది. యాత్రకు మద్దతు తెలిపే వారు ప్రదర్శనకు అటు ఇటువైపు మాత్రమే ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసులో అమరావతి పరిరక్షణ సమితి కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించింది.తదుపరి విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది.అమరావతి ≫2

## ఉత్తరాంధ్ర కోసం రాజీనామాకు సిద్ధమైన మంత్రి ధర్మాన
### వారించిన సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరాంధ్ర అభివృద్ధి, విశాఖలో పరిపాలన కోసం రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు రాజీనామాకు సిద్ధమయ్యారు.విశాఖ రాజధాని ఉద్యమం చురుగ్గా, చైతన్యవంతంగా సాగేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. సీఎం జగన్‌తో ధర్మాన ప్రసాదరావు శుక్రవారం భేటీ అయ్యారు. సీఎం జగన్ పరిపాలన వికేంద్రీ కరణ అన్నిప్రాంతాల అభివృద్ధికి నిర్దేశించిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల అభిలాషను నెరవేర్చడం కన్నా మంత్రి పదవి గొప్పది కాదన్నారు.తన రాజీనామాను అనుమతిచాలని ముఖ్యమంత్రిని కోరారు.అయితే రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ధర్మానకు పునరు ≫2



శుక్రవారం పోలీసు అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్

# శాంతిభద్రతలకు ప్రాధాన్యం
### వీక్లీఆఫ్ విధానంలో జాప్యం, కొత్తగా 6,511 ఖాళీల భర్తీకి అనుమతి
### పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో తీవ్రవాదం తగ్గుముఖం పట్టిందన్నారు.గత మూడేన్నర ఏళ్ళ కాలంలో రాష్ట్రంలో పోలీసుల పనితీరు బాగా మెరుగుపడిందన్నారు. మహిళలపై నేరాలు జరిగితే తక్షణ విచారణ చేసి నేరస్తులను శిక్షించే కార్యక్రమం చాలా వేగవంతంగా జరుగుందన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ క్రీడా ప్రాంగణంలో శుక్రవారం ఉదయం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఉదయం 8గంటలకు క్రీడా మైదానానికి చేరుకున్న సీఎం జగన్‌కు హోంమంత్రి తానేటి వనిత,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(ఐ/సి) విజయానంద్,డీజీపీ కసిరెడ్డి వెంకట రాజేంద్రనాధ్‌రెడ్డి,ఇతర పోలీసు అధికారులకు పోలీసు సంద్రాయక విధానంలో ఘనస్వాగతం లభించిందన్నారు.వేదికకు సమీపంలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల స్థూపానికి సీఎం జగన్ హోంమంత్రి,పోలీసు ఉన్నతాధికారులతో కలిసి నివాళిని అర్పించారు.పోలీసు శాఖ అమరులైన పోలీసుల త్యాగాల ప్రచురితం చేసిన ప్రత్యేక చిరుపొత్తాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారు, అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ విధి నిర్వాహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పోలీసుల పనిభారం తగ్గించేందుకు ఈఏడాదికొత్తగా 6,511ఖాళీల ≫2

# కొండపై ఇక ఉచిత విద్యుత్ బస్సులు!
## ఒలెక్ట్రా సంస్థతో ఒప్పందం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం....నిత్యం లక్షమంది భక్తులు వస్తున్న తిరుమలకొండపై పర్యావరణ పరిరక్షణలో భాగంగా భక్తులను ఒక చోట నుంచి మరోచోటుకు ఉచితంగా చేరవేసే ధర్మరథాలు(ఉచిత బస్సులు) స్థానంలో విద్యుత్‌తో నడిచేవి తీసుకురావడానికి తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు ఒలెక్ట్రా సంస్థతో టిటిడి ఒప్పందం కుదుర్చుకుంది. దాతల సహకారంతో, టిటిడి కొనుగోలుచేసిన ఉచిత బస్సుల స్థానంలో తొలుత 15కోట్ల రూపాయలు విలువ చేసే 10బస్సులను ఒలెక్ట్రా సంస్థ విరాళంగా అందించనుంది. ఈ ఒప్పందం విషయంపై శుక్రవారం తిరుమలలోని అన్నమయ్యభవనంలో ఒలెక్ట్రా సంస్థ ప్రతినిధులు, టిటిడి, ఆర్‌టిసి అధికారులు సంయుక్తంగా చర్చించారు. తిరుమలలో ప్రస్తుతం 12 ఉచిత బస్సులు (ధర్మరథాలు) నడుపుతున్నారు. ఇవన్నీ టిటిడి రవాణావిభాగం ఆధ్వర్యంలో ≫2

# జోడో యాత్రకు బ్రేక్
## ఢిల్లీ వెళ్లనున్న రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్రకు తాత్కాలిక బ్రేక్ పడనుంది. ప్రస్తుతం కర్ణాటకలో కొనసాగుతున్న ఈ యాత్ర మూడు రోజుల పాటు ఆగిపోనుంది. పార్టీ మాజీ అధ్యక్షుడు, ఈ యాత్రను చేపట్టిన ఎంపి రాహుల్ గాంధీ ఢిల్లీకి వెళ్లనుండటంతో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు యాత్రను నిలిపివేయనున్నట్లు సమాచారం. దీపావళి పండుగతో పాటు మల్లిఖార్జున ఖర్గే పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనుండడంతో రాహుల్ గాంధీ ఢిల్లీకి వెళ్లనున్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయంలో ఖర్గే బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి రాహుల్ హాజరవుతారు. అనంతరం ఈ నెల27న భారత్ జోడో యాత్రను తిరిగి ≫2





పోలీసుల అమరవీరులపై ప్రచురించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన సీఎం జగన్

## శాంతిభద్రతలకు ప్రాధాన్యం

≫భర్తీకి అనుమతినిచ్చినట్టు తెలిపారు.తమ ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థలో మార్పులు వచ్చాయన్నారు.దిశ యాప్,పోలీసు స్టేషన్లు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఇప్పటి దాకా 1.33 కోట్ల అక్కచెల్లెమ్మలు దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారన్నారు.పోలీసు శాఖలో 16వేల మంది మహిళా పోలీసులను నియమించామన్నారు.మహిళలకు మంత్రివర్గంలో అత్యంత ప్రాధాన్యతను ఇచ్చా మన్నారు. హోంమంత్రిగా దళిత మహిళలను నియమించామన్నారు. గత ఏడాది కాలంగా దేశ వ్యాప్తంగా 377 మంది పోలీసులు విధి నిర్వహణలో అమరులైతే. మన రాష్ట్రానికి చెందిన వారు 11మంది ఉన్నారు. ఈ అమరవీరులందరికి నేడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. మొట్టమొదటిసారిగా వారికి వీక్లీఆఫ్ ప్రకటించిన ప్రభుత్వం మనదే అని తెలుపుతున్నాను.వారికి వీక్లీ ఆఫ్ ప్రకటించడం అన్నది తన కోరిక అన్నారు.అయితే కోవిడ్ కారణంగా కొంత,సిబ్బంది కారణంగా కొంత దీనిని అమలు చేయలేకపోయాం. త్వరలోనే ఈ విధానం అమలులోకి వస్తుందన్నారు.. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని ఆదేశించారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు సంపూర్ణ న్యాయం చేస్తామన్న మాట ఇస్తున్నానన్నారు.సీఎం జగన్ ప్రసంగానికి ముందు డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ అనేక మంది పోలీసులు వీరమరణం పొందారన్నారు.వారు మొత్తం పోలీసు వ్యవస్థలోని వారం రోజులు ఆదర్శంగా నిలిచారన్నారు. కరోనాతో మృతి చెందిన పోలీసు కుటుంబాలకు రూ.50లక్షలపరిహారాన్ని సీఎం జగన్ ప్రకటించారన్నారు.హోంగార్డులకు జీతాల పెంపు, పోలీసులకు వారంతపు సెలవును వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు.టెక్నాలజీని ఉపయోగించడంలో ఏపీ పోలీసుకు జాతీయ స్థాయిలో అవార్డులు వచ్చాయన్నారు. హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ పోలీసు సంక్షేమానికి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందన్నారు.ప్రతి ఏడాది అక్టోబరు21 అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుతున్నామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా పోలీసులకు వీక్లీ ఆఫ్ ప్రకటించిన ఉన్నారు. కొంత మంది నాయకులు నోరు ఉంది కదా అని నోటికి వచ్చినట్టు మాట్లాడితే ఊరుకోమన్నారు. ముఖ్య మంత్రి జగన్ హోంగార్డుల ప్రత్యేక వేతనాన్ని కూడా పెంచారన్నారు. గత ప్రభుత్వం పోలీసుశాఖకు బకాయిపెట్టిన నిధులను విడుదల చేసామన్నారు.అధికారం కోసం కులాల,మతాలు మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రతిపక్షం దిగజారిందన్నారు.సీఎం జగన్మోహనరెడ్డిపై రాజ్యాంగ విరుద్ధంగా ఆరోపణలు చేసిన పట్టాభిని వదిలిపెట్టమన్నారు.పోలీసు శాఖలో మహిళా రక్షణ కోసం దిశ చట్టం.మహిళా మిత్ర, జీరో ఎఫ్ఐఆర్‌ను సీఎం జగన్ తీసుకు వచ్చారన్నారు.

## జూడాలకు భారీగా స్టయిఫండ్

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో జూనియర్ డాక్టర్లకు ప్రభుత్వం స్టైఫండ్ పెంచుతూ వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటి వరకు పీజీ ఫస్టియర్ విద్యార్థులకు రూ.44 వేల నుంచి రూ.50,686కు. సెకెండియర్ విద్యార్థులకు రూ.46వేల నుంచి రూ.53 వేలకు,థర్డ్ ఇయర్ విద్యా ర్థులకు రూ.48.973నుంచి రూ.56,319కు, ఎంబీబీఎస్ విద్యార్థులకు రూ.19.589 నుంచి రూ.22,527 స్టైఫండ్ పెంచింది.వివిధ క్యాటగిరీలకు సంబంధించి సవరించిన స్టైఫండ్‌ పెంపుదల ఉంటుందని ఉత్తర్వులు జారీ చేసింది.తమకు చెల్లించే స్టైఫండ్‌ను 42శాతం పెంచాల్సిందేనని జూనియర్ డాక్టర్లు కొంత కాలం నుంచి డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడబతో శుక్రవారం వారు ప్రభుత్వానికి సమ్మె నోటీసును ఇచ్చారు.ఈ నెల 25వ తేది వరకు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతామని తెలిపారు.26వ తేది నుంచి ఓపి నిధులకు హాజరు కాబోమని స్పష్టం చేసారు.ప్రభుత్వం అప్పటికి స్పందించకుంటే 27వతేది నుంచి అత్యవసర సేవలు తప్ప మిగతా వైద్యసేవలన్ని బహిష్కరిస్తామని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపకార వేతనాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది.దీంతో జూనియర్ డాక్టర్లు సమ్మె నోటీసును వెనక్కు తీసుకునే అవకాశం ఉంది.

## ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రణాళిక

≫తారక రామ తీర్థసాగర్ పనులు నవంబర్‌లో ప్రారంభిస్తామని అధికారులు వెల్లడిం చారు. సీఎం జగన్ ఆదేశించినట్లుగానే మహేంద్ర తనయ పనులు పునరుద్ధరణకు అన్ని రకాల చర్యలను తీసుకున్నట్లు తెలిపారు. రూ.852 కోట్లతో రివైజ్డ్ ఎస్టిమేట్స్ చేసి త్వరలో టెండర్ ప్రక్రియను ఖరారు చేస్తామన్నారు.అవుకు టన్నెల్ పనులు కుడా పూర్తికావస్తున్నాయని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి నిర్వహణ సరిగ్గా లేక చాలా ఎత్తిపోతల పథకాలు మూలన పడుతున్నాయని సమావేశంలో అధికా రులు సీఎం జగన్ దృష్టికి తీసుకు వచ్చారు. అయితే వీటి నిర్వహణపై ఒక ఎస్‌ఓపీని రూపొం దించాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు.సంబంధిత ఎత్తిపోతల పథకాల పరిధిలో రైతులను కమిటీలు వేయాలని అధికారులకు సూచించారు.వారి పర్యవేక్షణలో ఈ ఎత్తిపోతల పథకాలు నడిచేలా తగిన ఆలోచన చేయాలన్నారు.వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న మంచి విధానాలను గురించి వాటిపై కసరత్తు చేయాలన్నారు.ప్రభుత్వం నుంచి ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటయ్యేలా చూడాలన్నారు.కరెంటు బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తున్నందున, నిర్వహణ రైతుల పర్యవేక్షణలో సమర్థవంతంగా నడిచేలా తగిన అవగాహన,వారికి శిక్షణ ఇప్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గోదావరి నదికి1990 తరువాత అత్యధిక వరద నీరు ఈ ఏడాది వచ్చిందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.దీని వలన 136 రోజుల్లో వరద ప్రవాహం ద్వారా 6,010 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లిందన్నారు.కృష్ణానది ద్వారా 1164.10 టీఎంసీల నీరు సముద్రంలోకి చేరిం దన్నారు.వంశధార ద్వారా 119.2 టీఎంసీలు, నాగావళి ద్వారా 34.8 టీఎంసీలు,పెన్నా నుంచి 92.41 టీఎంసీల నీరు సముద్రంలోకి చేరింద న్నారు.ఫ్లడ్ కుషన్ పెట్టుకోగా రిజర్వాయర్లు అన్నిం టిలో 90శాతం నీటి నిల్వను ఉంచామన్నారు.ఈ సమావేశానికి జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు,జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్‌కుమార్, నీటి పారుదల ఈఎన్‌సీ సీ నా రాయణరెడ్డిఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## పాదయాత్రలో అనుమతించిన రైతులే పాల్గొనాలి

≫ పాదయాత్రను అడ్డుకుంటున్నారని,ప్రదర్శనను పోలీసు జరుగు నిరసన లేకుండా అడ్డుకోవాలని కోరుతూ రైతులు హైకోర్టులో రైతులు లంచ్‌మోషన్ వేసారు.దీనిపై హైకోర్టు రెండురోజులు విచారణ జరిపింది.పిటిషనర్ల తరఫున న్యాయవాది ఉన్నం మురళీధర్ హైకోర్టులో వాదిస్తూ పాదయాత్ర రాజమహేంద్రవరంలోకి ప్రవేశించినప్పటి నుంచే అధికార పార్టీ నాయకులు అడ్డుకొని భారీ అడ్డంకులు సృష్టిస్తున్నారని వివరించారు. రాళ్ళు,వాటర్ బాటిళ్లు విసిరారని తెలిపారు.అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తూ హైకోర్టు అనుమతితో పాదయాత్ర చేస్తున్నవారు అడుగడుగున న్యాయస్థానం విధించిన నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని వివరించారు. ముఖ్యమంత్రి వ్యతిరేకంగా రాజకీయంగా నినాదాలు చేస్తున్నారని తెలిపారు. పాదయాత్రలో రైతులకన్నా బయట వారే అధికంగా ఉంటున్నారని తెలిపారు. వారంతా సంఘీభావం తెలిపేందుకు వస్తున్నారని ఫిర్యాది తరపు న్యాయవాది చేసిన వాదనల కోర్టు ఏకీభవించింది.ఎందుకు అలా చేస్తున్నారని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. అనుమతినిచ్చిన రైతులే పాదయాత్రలో పాల్గొనాలని ఆదేశించింది.రైతుల పాదయాత్రలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అనుమతి లేకుండా ధర్నాలు,నిరసన ప్రదర్శనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది.

## ఉత్తరాంధ్ర కోసం రాజీనామాకు సిద్ధమైన ధర్మాన

≫ద్వారించారు. అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు పంచుతూ,వికేంద్రీకరణ-సమగ్రాభివృద్ధే విధానమని స్పష్టం చేసారు.మూడు ప్రాంతాలకు సమ న్యాయమే ప్రభుత్వ ధ్యేయమని సీఎం జగన్ మంత్రి ధర్మానతో వ్యాఖ్యా నించారు.మనం పాలనా వికేంద్రీకరణ పట్ల ఉత్తరాంధ్రాలో ప్రజల్లో మంచి ఆదరణ ఉందని సీఎం జగన్ తెలిపారు.తీవ్ర వానలో లక్ష మంది గర్జన వచ్చిన అంశాన్ని గమనిస్తే ప్రజలకు ఈ విషయంపై మరింత అవగాహన కల్పించాలని సీఎం జగన్ ధర్మానను ఆదేశించారు.మనకు ప్రజల మద్దతు ఉంది.మనం చేస్తున్న మంచి పనులకు అనుకూలంగా మౌత్ పబ్లిసిటీ ఉందన్నారు.సీఎం జగన్ మాట్లాడటంతో ధర్మాన రాజీనామా విషయంలో వెనక్కు తగ్గారు.

## తెలంగాణలో కొత్తగా 81 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్21:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 81 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,39,493 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 8573 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,78,52,761మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,34,839 మంది కోలుకోగా (99.45 శాతం) శుక్రవారం 87 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 543కు చేరింది. శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 39 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:21/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 167238
2nd Prize Rs.7000/- 23592
3rd Prize Rs.3500/-
11043 17652 26942 34957 41347
45439 54802 59376 60172 70677
4th Prize Rs.200/-
1590 2469 4078 4736 4763 4776 5272
7449 7886 8481
5th Prize Rs.100/-
1873 4192 4425 5003 5232 7950 9035
9594 9669 9723
6th Prize Rs.50/-
0041 1236 2933 4614 6062 7235 8995
0065 1341 2973 4624 6100 7246 9062
0196 1636 2993 4682 6110 7405 9088
0251 1763 3078 4921 6159 7442 9243
0297 1836 3250 4955 6203 7540 9582
0387 1876 3284 4968 6251 7589 9634
0613 1938 3554 4984 6327 7632 9710
0627 2079 3609 5252 6697 7775 9771
0687 2179 3620 5284 6751 7831 9837
0710 2222 3653 5338 6804 8014 9926
0759 2281 3705 5448 6981 8226
0942 2292 3707 5496 7020 8236
1048 2468 4102 5616 7093 8278
1052 2524 4265 5647 7179 8483
1081 2697 4274 5822 7190 8837

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 292874
2nd Prize Rs.7000/- 96768
3rd Prize Rs.3500/-
19742 25346 33029 35561 46244
48265 49703 74717 96142 97446
4th Prize Rs.200/-
0050 0321 1097 1120 1991 3184 4606
5144 5657 6479
5th Prize Rs.100/-
1063 2773 3418 4265 7005 7960 7996
8473 9412 9459
6th Prize Rs.50/-
0038 1269 3051 5363 6528 7861 9321
0055 1341 3096 5364 6580 7936 9371
0061 1534 3408 5552 6697 8065 9421
0106 1579 3459 5630 6713 8100 9586
0245 2073 3639 5708 6733 8116 9738
0271 2211 4011 5863 7275 8147 9747
0425 2383 4184 6032 7322 8386 9842
0575 2425 4291 6080 7388 8606 9860
0637 2485 4435 6113 7608 8700 9917
0780 2506 4485 6131 7651 8795 9989
0792 2521 4615 6150 7761 8922
0820 2587 4906 6162 7763 8956
0989 2855 4952 6209 7765 8961
1149 2864 5126 6337 7797 9093
1175 2883 5350 6489 7839 9184

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:21/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 398769
2nd Prize Rs.7000/- 40310
3rd Prize Rs.3500/-
08146 10053 19325 35750 48776
48800 61751 79036 86646 98664
4th Prize Rs.200/-
0996 1616 2968 3604 4666 5823 5877
7617 9683 9997
5th Prize Rs.100/-
1513 2122 3415 4565 5406 6120 6938
7010 7123 7559
6th Prize Rs.50/-
0043 1305 2429 4693 6031 7412 9104
0115 1509 2527 4771 6176 7511 9189
0383 1575 2666 4807 6291 7561 9302
0557 1589 2778 4852 6300 7780 9338
0666 1604 2977 4873 6395 7791 9394
0708 1679 3021 4880 6446 7856 9675
0788 1690 3437 4901 6520 8207 9710
0791 1836 3602 5053 6555 8213 9742
0876 1999 3948 5598 6758 8251 9833
0938 2072 3955 5627 6803 8406 9841
0986 2136 4124 5799 6805 8429
1015 2281 4157 5817 7005 8443
1135 2285 4238 5866 7077 8466
1143 2363 4449 5985 7091 8568
1267 2426 4660 6022 7229 8986

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 915826
2nd Prize Rs.7000/- 76258
3rd Prize Rs.3500/-
07765 13860 14467 34883 58136
58372 58542 82279 91816 94103
4th Prize Rs.200/-
0043 2573 3550 4852 6086 6873 6921
7911 9564 9988
5th Prize Rs.100/-
1329 2967 4740 4945 5185 5240 6271
6758 8010 8545
6th Prize Rs.50/-
0033 1801 3468 4855 6429 7510 9115
0084 1979 3557 4856 6440 7526 9170
0175 2002 3564 4890 6622 7587 9214
0300 2210 3595 4980 6754 7881 9383
0669 2366 3619 5002 6776 8105 9436
0670 2377 3824 5104 6798 8115 9530
0834 2600 3995 5310 6814 8193 9741
0971 2841 4133 5370 6874 8337 9812
0973 2935 4262 5481 6949 8409 9817
1078 3124 4339 5591 7083 8490 9847
1242 3194 4518 5961 7127 8540
1323 3292 4744 6000 7285 8770
1333 3382 4770 6119 7307 8834
1739 3418 4828 6209 7338 8905
1744 3421 4846 6294 7357 9076

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:21/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 588183
2nd Prize Rs.7000/- 82752
3rd Prize Rs.3500/-
06568 22861 34958 42097 55640
59292 74663 82265 83075 99671
4th Prize Rs.200/-
0070 0451 1308 2051 2360 2457 2518
4054 5677 9336
5th Prize Rs.100/-
0297 0376 1352 3469 3931 6347 6434
6439 8319 8644
6th Prize Rs.50/-
0151 1433 2904 4189 5436 7195 8848
0264 1567 3028 4254 5573 7354 8927
0293 1834 3138 4296 5608 7431 9023
0444 1871 3271 4448 5645 7749 9107
0523 1925 3301 4496 6037 7750 9166
0666 2020 3332 4600 6048 7766 9658
0687 2064 3401 4701 6050 8005 9732
0717 2190 3491 4729 6243 8279 9782
0905 2384 3551 4747 6376 8341 9849
0943 2414 3627 4757 6684 8481 9939
1160 2420 3682 4791 6695 8512
1235 2483 4006 4825 6866 8601
1346 2739 4084 5224 6948 8818
1347 2841 4100 5374 7036 8828
1395 2901 4122 5415 7147 8840

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 549612
2nd Prize Rs.7000/- 47865
3rd Prize Rs.3500/-
05857 07095 15947 44646 46001
47384 67030 74418 85683 93859
4th Prize Rs.200/-
0420 3973 4543 5377 5775 5911 5968
6020 6818 9743
5th Prize Rs.100/-
1618 2181 2664 3208 3921 4186 4793
6623 6794 7601
6th Prize Rs.50/-
0037 2058 3355 4324 5747 7050 8564
0096 2107 3404 4447 5805 7105 9124
0257 2126 3494 4453 5818 7220 9400
0770 2273 3571 4465 6063 7266 9410
0858 2353 3653 4503 6070 7349 9502
1081 2504 3705 4667 6077 7391 9686
1136 2541 3726 4768 6214 7409 9699
1428 2602 3742 4855 6228 7447 9738
1514 2749 3744 5040 6237 7524 9786
1552 2865 3778 5124 6419 7554 9873
1634 2881 3780 5266 6444 7690
1732 3159 3962 5336 6538 7886
1817 3165 4133 5387 6588 7980
1832 3197 4252 5582 6944 7991
2012 3213 4273 5595 7011 8366

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:21/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 759803
2nd Prize Rs.7000/- 87967
3rd Prize Rs.3500/-
13956 14579 21715 31716 41107
54763 76398 82175 97772 98049
4th Prize Rs.200/-
0258 2552 4267 5344 6785 7275 7992
8140 8570 9564
5th Prize Rs.100/-
0271 1492 3151 4576 4718 4902 4930
5730 7437 9608
6th Prize Rs.50/-
0247 1276 3176 4334 5492 7124 8230
0461 1289 3441 4361 5602 7246 8709
0531 1293 3445 4627 5731 7367 8734
0622 1339 3497 4658 5959 7491 8962
0632 1361 3515 4667 6067 7539 9482
0641 1387 3571 4805 6140 7559 9535
0669 1480 3639 4814 6249 7605 9707
0713 1530 3709 4828 6285 7687 9760
0720 1791 3749 4903 6323 7709 9862
0782 1891 3840 4967 6412 7780 9866
0965 2017 3970 5087 6476 7798
1082 2627 4085 5176 6561 7813
1120 2737 4127 5263 6587 7840
1240 2941 4227 5268 6687 7877
1264 3155 4330 5417 6699 8081

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 921109
2nd Prize Rs.7000/- 42898
3rd Prize Rs.3500/-
18703 28805 37530 44852 47077
55748 75156 89807 89903 98716
4th Prize Rs.200/-
1136 1470 1957 2746 2823 2854 4083
5503 6831 8951
5th Prize Rs.100/-
0811 2832 3755 3824 6768 7422 7598
7730 8374 9561
6th Prize Rs.50/-
0132 1616 3137 4618 5876 7431 9492
0272 1624 3243 4637 5913 7516 9548
0349 1712 3411 4686 5929 7593 9813
0533 1854 3453 4739 5979 7613 9823
0536 2035 3574 4763 6104 7746 9917
0548 2355 3657 4946 6207 7828 9921
0589 2433 3742 5022 6358 7919 9923
0596 2519 3830 5146 6374 7999 9977
0684 2535 3984 5205 6447 8077 9979
0732 2562 4181 5296 7016 8334 9992
0819 2608 4195 5370 7196 8561
0959 2646 4256 5401 7250 8685
1016 2730 4263 5500 7306 8697
1063 2812 4386 5675 7338 9448
1164 2870 4421 5805 7362 9450

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:21/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 524311
2nd Prize Rs.7000/- 43719
3rd Prize Rs.3500/-
02128 14952 22216 35679 36065
45345 45819 53466 92250 96747
4th Prize Rs.200/-
1260 2041 2108 2387 2828 2872 4963
5878 7076 7671
5th Prize Rs.100/-
1264 1403 1559 1809 1850 4401 4517
4755 5834 6767
6th Prize Rs.50/-
0013 1492 2502 3404 4980 6588 8945
0149 1514 2528 3499 5332 7066 9003
0233 1612 2562 3537 5565 7085 9152
0264 1726 2586 3645 5643 7499 9228
0534 1763 2595 3856 5674 7522 9245
0703 1830 2601 3874 5707 7556 9634
0713 1838 2621 3928 5715 7598 9747
1003 1956 2623 4173 5717 7610 9902
1084 1962 2714 4338 5850 7825 9907
1108 1997 2915 4363 6071 7868 9919
1338 2182 2943 4440 6255 8068
1417 2206 3111 4628 6357 8273
1448 2283 3162 4728 6429 8409
1456 2391 3271 4777 6548 8653
1487 2396 3304 4842 6584 8658

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 635609
2nd Prize Rs.7000/- 75111
3rd Prize Rs.3500/-
03579 07119 27892 41357 44101
50314 57698 61553 81570 84276
4th Prize Rs.200/-
0661 0675 2133 4405 4557 5772 6002
7947 8458 9768
5th Prize Rs.100/-
0392 1096 3383 4973 6550 6867 7466
7696 8599 8829
6th Prize Rs.50/-
0086 1735 3279 4466 6327 7838 9303
0234 1930 3394 4471 6398 7896 9480
0529 1936 3415 4865 6526 7976 9548
0758 1995 3421 5100 6960 8081 9561
1141 2356 3465 5151 6990 8342 9653
1300 2375 3494 5190 7093 8433 9697
1329 2600 3511 5543 7157 8580 9716
1399 2629 3529 5592 7210 8709 9762
1454 2669 3575 5696 7216 8784 9933
1530 3134 3626 5815 7246 8828 9983
1580 3188 3772 5832 7439 8849
1596 3232 3849 6065 7448 8877
1684 3238 4155 6067 7598 9084
1692 3246 4242 6120 7622 9140
1733 3258 4255 6197 7688 9300

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:21/10/22

SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 843928
2nd Prize Rs.7000/- 54626
3rd Prize Rs.3500/-
19637 21346 21522 32225 43427
54101 65326 76528 87704 98902
4th Prize Rs.200/-
1741 2028 2307 2738 4028 4396 4723
5856 7014 8869
5th Prize Rs.100/-
0562 0573 3066 3742 4011 4269 4783
5233 5905 7072
6th Prize Rs.50/-
0201 2254 3644 4990 6044 7573 9043
0280 2262 3655 5143 6070 7766 9406
0452 2316 3872 5172 6112 7793 9429
0609 2449 3900 5203 6443 7929 9477
0631 2830 3938 5371 6481 8002 9502
0703 2887 3993 5392 6564 8042 9716
0772 2917 3997 5476 6645 8065 9735
0842 3185 4043 5501 7062 8146 9750
0994 3188 4231 5589 7110 8383 9950
1393 3224 4420 5732 7194 8495 9987
1636 3279 4559 5754 7248 8531
1641 3448 4602 5761 7370 8578
1845 3451 4624 5787 7372 8811
1986 3534 4695 5842 7376 8915
2110 3541 4969 5989 7526 9024

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 697684
2nd Prize Rs.7000/- 31595
3rd Prize Rs.3500/-
18740 29471 31103 42302 53177
53861 64780 75600 86231 97249
4th Prize Rs.200/-
1424 2155 2261 2309 3712 5075 6038
7094 8178 9909
5th Prize Rs.100/-
1892 2981 3138 3237 3612 4063 4837
7688 7821 8886
6th Prize Rs.50/-
0072 1504 2856 4883 6049 7820 9308
0098 1769 2944 4932 6066 7931 9338
0626 1878 2965 5125 6087 7938 9346
0726 1911 3277 5218 6478 7942 9359
0772 1926 3408 5336 6526 7961 9511
0969 1950 3514 5342 6963 8082 9579
1036 2163 3729 5465 6975 8259 9672
1041 2203 3971 5513 7036 8279 9890
1091 2222 3977 5586 7070 8572 9925
1219 2325 4125 5686 7275 8666 9984
1240 2346 4312 5722 7384 8840
1304 2553 4325 5789 7437 8917
1322 2819 4681 5832 7589 8920
1361 2826 4765 5966 7614 9021
1450 2828 4866 5993 7670 9027



## సిఎం జగన్‌ను కలిసిన తూర్పు నావికా దళాధికారులు

**విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని శుక్రవారం తూర్పు నావికా దళం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్, వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాసు కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. అనంతరం సీఎంకు వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాసు జ్ఞాపికను అందజేశారు. వైస్ అడ్మిరల్‌తో పాటు సీఎం జగన్‌ను కలిసిన వారిలో పలువురు నావికా దళ అధికారులు కూడా వున్నారు.

## దేవ భూమిలో ప్రధాని మోడీ

≫ఆహ్వానించారు. తర్వాత ఆయన కేదార్‌నాథ్ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆదిగురు శంకరాచార్యుల సమాధి స్థల్‌ను సందర్శించారు. 9.7 కిలోమీటర్ల పొడవైన గౌరీకుండ్, కేదార్‌నాథ్ రోప్‌వే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. అక్కడ కూలీలతో ముచ్చటించారు. మధ్యాహ్నం కల్లా బద్రినాథ్‌కు చేరుకోనున్నారు.

**శంకరాచార్య సమాధి సందర్శన**

ఉత్తరాఖండ్ పర్యటనలో భాగంగా కేదార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించిన ప్రధాని మోడీ, అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోడీ రాక సందర్భంగా కేదార్ నాథ్ ఆలయంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రధాని మోడీ కేదార్ నాథ్‌లోని ఆదిగురువు శంకరాచార్య సమాధిని సందర్శించారు. ఇక్కడ శంకరాచార్యుడి భారీ ప్రతిమ ఉంది. దాని ముందు నిలబడి ప్రధాని ప్రార్థన చేశారు. సంప్రదాయ వస్త్రధారణలో కేదార్‌నాథ్‌లో పర్యటిస్తున్న ప్రధాని మోడీ, శంకరాచార్య సమాధి వద్ద ఉన్న ప్రత్యేక దుస్తుల్లోనే కనిపించారు. మోడీ తన టూర్‌లో కేవలం ఒక్కరే ఆలయాలను సందర్శిస్తున్నారు. అనంతరం ప్రధాని మోడీ కేదార్ నాథ్‌లో చేపడుతున్న పలు అభివృద్ధి పథకాల పురోగతిని అధికారులతో కలిసి సమీక్షించారు. స్వయంగా వాహనం నడుపుతూ మందాకిని అష్టపథ్, సరస్వతీ అష్టపథ్ పనుల్ని పరిశీలించారు. అధికారులు అక్కడ పనులు జరుగుతున్న తీరును ప్రధానికి వివరించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రధాని మోడీ ఆదేశాలు ఇచ్చారు.

## జోడో యాత్రకు బ్రేక్

≫ కొనసాగిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో 96 కిలో మీటర్లకు పైగా కొనసాగిన భారత్ జోడో యాత్ర శుక్రవారం తిరిగి రాయచూర్ వద్ద కర్ణాటక లోకి అడుగుపెట్టింది. మూడు రోజులపాటు ఎపిలో కొనసాగిన యాత్రలో స్థానిక నేతలు రాహుల్‌తో కలిసి నడిచారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాహుల్ గాంధీ కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటకలోని రాయచూరు జిల్లాలో ప్రజలు రాహుల్‌గాంధీకి ఘనంగా స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక అధ్యక్షుడు డికె శివకుమార్‌తో పాటు ఎమ్మెల్యేలు రాహుల్ గాంధీతో కలిసి యాత్రలో పాల్గొన్నారు. కాగా, భారత్ జోడో యాత్ర ఈ నెల 23న తెలంగాణలోకి ప్రవేశిస్తుందని పార్టీ వర్గాల సమాచారం.

**26న అధ్యక్షుడిగా ఖర్గే ప్రమాణం**

కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా మల్లికార్జున్‌ఖర్గే ఈ నెల 26న బాధ్యతలు చేపట్ట నున్నారు. ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పాల్గొననున్నట్లు సమాచారం. భారత్ జోడో యాత్రను మధ్యలో వదిలేసి మొదటిసారిగా రాహుల్ బయటకు వెళ్లనున్నారు.

## వారం - వర్జ్యం

22-10-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
ద్వాదశి మ.03-43; పుబ్బ మ.12-40
వర్జ్యం రా.08-13 ల 09-53
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## మూడు రాజధానులతోనే అభివృద్ధి

≫ కోరారు. అనంతరం మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ విశాఖ గత నెలలో సెప్టెంబర్ 27న నాన్ పొలిటికల్ జేఏసీ మీటింగ్లో ప్రకటించిన ఆదేశాల మేరకు ఈ సమావేశం జరుగుతుందని ఎలక్షన్లో రాష్ట్రానికి మూడు రాజధానులు ఉండాలని సీఎం అన్నారని, అమరావతిలో పెట్టుబడులు పెట్టిన పెత్తందారులు ఆటలు సాగవని ఈ ప్రాంత ప్రజలు తరిమితరిమి కొడతారని అన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే ని ప్రజలను రెచ్చగొట్టే విధంగా అక్కడ నాయకుడు మాట్లాడుతున్నాడని కాళ్ళు విరిగిపోయాయని విమర్శించారని జాయింట్ యాక్షన్ కమిటీ వేదిక చెబుతున్నాను, పాదయాత్ర ఆపివేసి వెనక్కి వెళ్ళిపోవాలని రైతులను కోరుకుంటున్నానని అన్నారు. దాడి వీరభద్రరావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అయినా ఐదు సంవత్సరాలు పరిపాలిస్తుందని ఆ సమయంలో కొంతమంది చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటారని మరి కొంతమంది కాలగర్భంలో కలిసిపోయే నిర్ణయాలు తీసుకుంటారని చారిత్రాత్మక నిర్ణయాలు మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకుంటే కాలగర్భంలో కలిసిపోయే నిర్ణయాలు చంద్రబాబు నాయుడు తీసుకున్నడని అన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో 13 జిల్లాలు 26 జిల్లాలు చేశారని అమరావతి పాదయాత్రకు వస్తున్న రైతులను జిల్లా ఎంట్రన్సలో శాంతియుతంగా బ్లాక్ బ్యాడ్జీలు, నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేయాలని పాదయాత్ర జరుగుతున్న ప్రాంతాల్లో స్వచ్ఛందంగా బంధు ప్రకటించాలని స్కూల్, ఆఫీసులు, షాపులు మూసివేయాలని కోరారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ త్వరలో జిల్లా అంతా ప్రణాళిక రూపొందిస్తామని, మానవహారం, మీటింగులు, రూట్ వ్యాప్ తయారు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## కొండపై ఇక ఉచిత విద్యుత్ బస్సులు!

≫ ప్రతిరోజూ తెల్లవారు జామున 2గంటల నుంచి రాత్రి 11గంటల వరకు కొండపై పలు ప్రాంతాలకు "ఎ","బి"రూట్‌ల ప్రకా రం నడుస్తున్నాయి. రోజుకు సరాసరి 40వేలమంది వరకు భక్తులను అన్నిచోట్లకు చేరవేస్తున్నాయి. ముఖ్యంగా సిఆర్‌ఓ కార్యాలయం వద్ద నుంచి ఎఎన్‌సి, జిఎన్‌సి, హెచ్‌విసి, సన్నిధానం, పద్మావతి విచారణ కార్యాలయం, ఎస్‌ఎంసి, గోకులం అతిథిగృహం, ఎంబిసి, ఏటిసి, ఎస్వీ మ్యూజియం, మేదరమిట్ట, పాపవినాశనం మార్గం, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం, శ్రీవారి ఆలయం సమీపంలోని రాంభగిచా అతిథి గృహాల ప్రాంతం, నందకం, కౌస్తుభం తదితర ప్రాంతాలకు భక్తులను ఉచితంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. కాలుష్యనివారణ చర్యలు కూడా ఈ బస్సులు పాటించేలా టిటిడి చర్యలు తీసుకుంది. దేశంలోనే మరే ఇతర ఆలయాలు, పుణ్యక్షేత్రాల్లో భక్తులకు కల్పించని విధంగా ఏడుకొండలపై తిరుమలక్షేత్రంలో భక్తులను ఉచితంగా గమ్యస్థానాలకు చేరవేస్తుండటంలో టిటిడి అధిక ప్రాధాన్యతనిస్తోంది. ఇందుకు ధర్మరథాలు ఉపయోగం ఎంతైనా ఉంది. ప్రస్తుతం డీజిల్‌తో నడుస్తున్న ఈ ఉచిత బస్సులను పూర్తిగా విద్యుత్‌తో నడిచేవి అందుబాటులోకి తీసుకురావడానికి టిటిడి పాలకమండలి కార్యాచరణ రూపొందించింది. దీనికి తగ్గట్లు అవసరమైన ప్రణాళికలు కూడా రూపొందించారు.

-కాలుష్యరహిత ఏడుకొండలకే ప్రాధాన్యత!:

శేషాచలంఅటవీప్రాంతంలో ఏడుకొండల్లో వెలసిన తిరుమలక్షేత్రం కాలుష్యరహితంగా తీర్చిదిద్దేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం పదేళ్ళ క్రిందటే ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగానే కొండపై వ్యర్థాలతో సేంద్రీయ ఎరువులు తయారీ, ప్లాస్టిక్ వినియోగం నిషేధంవంటివి అమలుచేస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రంగా తిరుమల ఉండటం, రోజువారీగా దేశవిదేశాల నుంచి లక్షమందివరకు భక్తులు వస్తుండటంతో కాలుష్యరహితంగా ఉండేలా చూడాలని పర్యావరణ శాస్త్రవేత్తలు కూడా సూచించారు. ఇందుకోసం ఇప్పటికే టిటిడి డీజిల్‌తో నడిచే వాహనాల స్థానంలో విద్యుత్‌తో నడిచేవి ప్రవేశపెట్టారు. ఆర్టీసి కూడా తిరుమల-తిరుపతి మధ్య తొలుత 10బస్సులను విద్యుత్‌వి తీసుకువచ్చి విజయవంతంగా ప్రయాణీకులతో తిరుగుతున్నాయి. ఇప్పుడు కొండపై ఉచిత ధర్మరథాల బస్సులను పూర్తిగా విద్యుత్‌తో నడిచేవి అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ విషయంపై శుక్రవారం ఒలెక్ట్రా సంస్థ అధినేత కృష్ణారెడ్డి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, సిఎండి ప్రదీప్, ఆర్టీసి ఇడి గోపీనాథరెడ్డి,తిరుమల ఆర్టీసి డిపో మేనేజర్ విశ్వనాథ్ సుదీర్ఘంగా చర్చించారు. 10బస్సులు విరాళంగా ఇచ్చేందుకు, ప్రయాణీకులైన భక్తులను తరలించేందుకు సహకారం అందిస్తున్నారు. ప్రయోగాత్మకంగా ఉచిత విద్యుత్ బస్సును తిరుమలలో అన్నమయ్యభవనం నుంచి లేపాక్షి కూడలి వరకు నడిపి అధికారులు,టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి ప్రయాణించారు. త్వరలోనే ఏడుకొండలపై ధర్మరథాలు స్థానంలో ఉచిత విద్యుత్ బస్సులు రోడ్డెక్కనున్నాయి. అంతేగాక తిరుమల-తిరుపతి మధ్యనడిచే ట్యాక్సీ వాహనాలు, అద్దె వాహనాల స్థానంలో విద్యుత్‌తో నడిచేవి తీసుకురావడానికి ఆయా వాహనాల యజమానులకు అవసరమైన బ్యాంకు రుణాలు ఇప్పించి మార్పులు చేసే దిశగా కూడా టిటిడి చర్యలకు ఉపక్రమించనుంది.

## వార్తాఫలం

**మేషం:** దీర్ఘకాల సమస్యలు పరిష్కారం. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**వృషభం:** సామాన్యంగా ఉంటుంది. క్రీడాకారులకు సన్మాన యోగం.

**మిథునం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం.

**సింహం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**కన్య:** బాల్య మిత్రులను కలుసుకుంటారు. ఊహించని సంఘటనలు ఎదురవుతాయి.

**తుల:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. వృధా ఖర్చులుంటాయి.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయి. స్త్రీలకు ఆరోగ్య సమస్యలు.


**ధనుస్సు:** ఉద్యోగంలో పనివత్తిడి అధికం. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కుంభం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు. వాహన యోగం.

**మీనం:** హోల్ సేల్ వ్యాపారులకు లాభం. పెట్టుబడులు వాయిదా వేయటం ఉత్తమం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 63.21 కోట్లు
మరణాలు-65.80 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 2114
మరణాలు - 5

**తెలంగాణలో**
తాజా కేసులు- 81
మృతులు -0






శుక్రవారం రాహుల్‌గాంధీకి వినతిపత్రం అందిస్తున్న ఆర్‌ఏవిఎఫ్ నాయకులు, మహిళా అభిమానులతో రాహుల్

# జోడో యాత్రకు ప్రజల నీరాజనాలు

● మహిళా అభిమానుల గృహంలో అల్పాహారం ● తుంగభద్ర నది మీదుగా కర్ణాటకలోకి ప్రవేశం

**మంత్రాలయం,అక్టోబర్ 21,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్‌గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్ర శుక్రవారం మంత్రాలయం మండలంలో కొనసాగింది. మంత్రాలయం నుండి చెట్నహళ్ళి,మాధవరం మీదుగా కర్ణాటకలోకి ప్రవేశించారు. ఈ పాదయాత్రలో రాహుల్ గాంధీకి స్థానిక ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహిళలు,పురుషులు,యువకులు రాహుల్‌గాంధీ తో కలిసి పాదయాత్ర చేశారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర సం దర్భంగా ఆర్‌ఏవిఎఫ్ నాయకుల విభజన హామీలు, శ్రీబాగ్ ఒప్పందంపై కర్నూలులో పూర్తిస్థాయి రాజధానిని ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఆదేవిధంగా మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన ఇందిరమ్మ గృహంలో రాహుల్‌గాంధీ అల్పాహారం సేవించారు. మాధవరంలోని తుంగభద్ర నదివంతెనపై నుండి రాహుల్‌గాంధీని పాదయాత్రతో కర్ణాటకలోకి వెళ్ళారు. రాహుల్‌గాంధీని తిలకించడానికి ప్రజలు మేడలు, మిద్దెలపై ఎక్కి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వీరివెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు జైరాం రమేష్, తులసిరెడ్డి,ఏపిసిసి అధ్యక్షులు శైలజానాథ్,మంత్రాలయం ఇంఛార్జ్ బాబురావు, జిల్లా అధ్యక్షులు సుధాకర్‌బాబు తదితరులు ఉన్నారు.

# దీపాల వెలిగింపునకు ప్రత్యేక ఏర్పాట్లు: ఇఒ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 21 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా ప్రముఖ శైవ క్షేత్రంగాను, పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం మహిళ మనోభావాలకు అనుగుణంగా దీపాలు వెలిగించుటకు ప్రత్యేక స్థానం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వికె సాగర్‌బాబు శుక్రవారం తెలిపారు.ఈ మేరకు గతంలో దీపాలు వెలిగించుటకు కేటాయించిన శివయ్య గోపురం, రంగుల గోపురం మధ్య స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ కార్తీక మాసం శివయ్య సన్నిధిలో దీపాలు వెలిగిస్తే శుభం అనే భావం ఉంది.ఈ మేరకు శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా దీపాల వెలిగింపు సమస్యగా మారింది. నాలుగైదు సంవత్సరాల ముందు వరకు దీపాలను ఆలయం ప్రాకారం లోపల వెలిగించే వారు.అయితే కాలుష్యం ఆలయం మసిబారిపోతుందనే భావంతో దీపాలను ప్రాకారం బయట ఏర్పాటు చేస్తున్నారు. కొంత కాలం ప్రస్తుతం సప్త గోకులం ఏర్పాటు చేసిన చోట వెలిగించేవారని రికార్డుల్లో ఉందని ఇఒ వివరించారు.



ఇఓ వికె సాగర్‌బాబు

**ప్రత్యేక స్థలం:** కార్తీక మాసం ప్రతి రోజూ, ప్రత్యేకంగా సోమవారం దీపాలు వెలిగించాలనే లక్ష్యం మహిళల్లో ఉంటుందని వివరించారు. ఈ మేరకు స్థానిక భక్తులతో పాటు, చుట్టుపక్కల గ్రామాలకు సంబంధించిన మహిళలు వస్తుంటారు. కాబట్టి మహిళ మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఒ వివరించారు.స్థానిక మహిళల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.అంతేకాక నేతిని ఏర్పాటు చేస్తామని చిన్నారును అనుమతించే విధంగా ధర్మకర్తల మండలితోను, స్థానిక శాసనసభ్యునితో చర్చిస్తామని ఇఒ తెలిపారు. కార్తీక మాసం ఏ ఒక్కరు అసంతృప్తి చెందకుండా దర్శనం చేసుకునేందుకు స్థానిక మహిళా భక్తులకు అవకాశం కల్పిస్తామని ఇఒ వివరించారు.

**పార్కింగ్ అప్పగిస్తాం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత కొంత కాలంగా దేవస్థానమే పార్కింగ్‌ను నిర్వహిస్తుంది. కరోనా కాలంలో పాడుకున్న కాంట్రాక్టర్ తనకు నష్టం వచ్చిందని కోర్టును ఆశ్రయించడం వల్ల ఈ సమస్యను పరిష్కరించి జీవీఎల కార్పొరేషన్‌కు టెండర్లు నిర్వహించి కాంట్రాక్టర్‌ను ఫిక్స్ చేసామన్నారు. అయితే దేవాదాయ శాఖ కమిషనర్ నుంచి అనుమతి లభించిన వెంటనే కాంట్రాక్టర్‌కు అప్పగిస్తామని ఇఒ వివరించారు. కార్పొరేషన్‌కు రూ.1.06కోట్లు దేవస్థానంకు ఆదాయం వచ్చిందన్నారు.

**మున్సిపాలిటీకి ఎందుకివ్వాలి?:** శ్రీకాళహస్తీశ్వరాలయం, మున్సిపాలిటీ గతంలో కలసి పార్కింగ్ ఫీజులను వసూలు చేసే వారని దేవస్థానంకు స్థలాలు లేనందువల్ల మున్సిపల్ స్థలాల్లో పార్కింగ్ చేయటం వల్ల 2004 నుంచి వారికి దేవస్థానం రూ.30లక్షలు చెల్లించే వారని ఇఒ సాగర్‌బాబు తెలిపారు.అయితే 2017లో అప్పటి ఇఒ భ్రమరాంబ ఇక్కడ దేవస్థానం మాస్టర్‌ప్లాన్ అమలుకు రూ.100కోట్లు వెచ్చించి స్థలం సేకరించారని తమ స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేసుకుంటున్నాము కాబట్టి ఎందుకు చెల్లించాలని నివేదికలు సిద్ధం చేసి దేవాదాయశాఖ కమిషనర్‌కు పంపారని కాబట్టి చెల్లించలేదని వివరించారు.

## ఎఎన్‌యులో అతిథి అధ్యాపకులకు వరాలు




మాట్లాడుతున్న వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు21, ప్రభాత వార్త:** వర్సి టీలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు వర్సిటీ త్వరలో తీపికబురు చెప్ప నుంది. ఎన్నో ఏళ్ళుగా అతిథి అధ్యాపకుడు అనే హోదా మార్చాలని చేస్తున్న అభ్యర్థనలను ప్రస్తుత వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ పరిగణ లోకి తీసుకున్నారు. త్వరలోనే అతిథి అధ్యాపకుల హోదాను మార్చేందుకు చర్యలు తీసుకుంటామని వీసి హామీ ఇచ్చారు. శుక్రవారం వర్సిటీలోని అతిథి అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీసి రాజశేఖర్ మాట్లాడుతూ వర్సిటీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న వీరు ఇతర యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అతిథి అధ్యాపకుడు అనే పదానికి గుర్తింపు ఇవ్వడంలేదని పలువురు తనదృష్టికి తెచ్చారని, వారి భవిష్యత్ దృష్ట్యా వర్సిటీ నిర్ణయం తీసుకుం టుందన్నారు. అలాగే వారికి తగిన వేతనాలు కూడా పెంచే ఆలోచనలో ఉన్నట్లు స్పష్టం చేశారు. పెద్దపెద్ద యూనివర్సిటీలలో పోస్టులకు దరఖా స్తులు చేసుకోవచ్చునని, కేంద్రీయ యూనివర్సిటీలలో జరుగబోతున్న టీచింగ్ పోస్టులకు కూడా సిద్ధపడాలని సూచించారు. ముఖ్యంగా అతిథి అధ్యాపకులు అనవసర విషయాలజోలికి వెళ్ళకుండ బోదనపై దృష్టి సారించాలని, ఆంగ్ల మాధ్యమంలోనే బోధించాలని అందుకు తగిన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని ఆదేశించారు. ప్రతీ ఒక్కరు విద్యార్థులతో తత్స బంధాలు కలిగి స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వర్సిటీ నియమ నిబంధనల ప్రకారం కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడబోదని హెచ్చరికలు జారీచేశారు. వర్సిటీ త్వరలో నాక్ రీఅక్రిడిటేషన్‌కు వెళ్ళనుందని దానికి అతిథి అధ్యాపకులంతా తమవంతు సహకారం అందించాలన్నారు. వర్సిటీకి ఉన్నత స్థానం వస్తే అది వర్సిటీ కుటుంబం మొత్తానికి వచ్చే గుర్తింపుగా పేర్కొన్నారు. అటువంటి గుర్తింపులతో సమాజంలో వర్సిటీపై మంచి ప్రభావం చూపుతాయని అన్నారు. ముందుగా రెక్టార్ ఆచార్య వరప్రసాద మూర్తి మాట్లాడుతూ చాలా మంది అతిథి అధ్యాపకులు సమయపాలన పాటించ డంలేదని ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ఆర్ట్స్, సైన్స్,ఇంజనీరింగ్ ఆర్కిటెక్చర్ కళాశాలల అతిథి అధ్యాపకులు పాల్గొన్నారు.

## గజ్జెలకొండ-తర్లుపాడు స్టేషన్లమధ్య పూర్తైన డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో కీలకమైన సెక్షన్‌లో డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం అందుబాటులోకి వచ్చింది. రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వేరాయలసీమ, తీర ప్రాంతంతోపాటు దక్షిణాది ప్రాంతాలను కలిపి అత్యంత కీలకమైన గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలోని గజ్జెలకొండ-తర్లపాడు రైల్వే స్టేషన్ల మధ్య 25 కిలోమీటర్ల డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గంలో పనులు పూర్తయ్యాయి. ప్రారంభంలో మీటర్ గేజ్ రైలు మార్గంలో రైలు రవాణా వ్యవస్థ ఉండగా, యూనిగేజీ ప్రాజెక్టులో భాగంగా 1997 జులై 05 నుంచి ఈ రైలు మార్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా మార్చారు. 405 కిలోమీటర్ల ఈ మార్గంలో డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం పనులను చేపట్టేందుకు 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.3,887 కోట్ల రూపాయల నిధులను రైల్వే శాఖ మంజూరు చేసింది. దీంతో ఇప్పటి వరకు నల్లప్పాడు-సాతలూరుల మధ్య 32 కిలోమీటర్లు , మద్దికెర-పెండేకల్లు-ద్రోణాచలంల మధ్య 58 కి.మీలు, గజ్జెలకొండ-గుండ్లకమ్మల మధ్య 37 కి.మీ.లు వెరసి ఈ మార్గంలో ఇప్పటి వరకు మొత్తం 152 కిలోమీటర్ల మేరా డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాం పనులు పూర్తయ్యాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గజ్జెలకొండలో 51 రూట్లతో కూడిన ఎలక్ట్రానిక్ ఇంటర్లాకింగ్ విధానంతో, మర్కాపురంలో 42 రూట్లలో, తర్లుపాడులో 40 రూట్లతోపాటు గజ్జెలకొండలో యార్డు పునర్నిర్మాణ పనులు పూర్తయ్యాయి. దీంతో ఈ వర్గంలో విస్తృత తనిఖీలు నిర్వహించిన రైల్వే భద్రత కమిషనర్ అభయ్‌కుమార్‌రాయ్ ఈ మార్గంలో ప్రారంభంలో 90 కిలోమీటర్ల వేగంతో రైళ్లను నడిపేందుకు అనుమతించారు.



గజ్జెలకొండ-తర్లుపాడు స్టేషన్ల మధ్య పూర్తైన డబ్లింగ్ విద్యుత్ రైలు మార్గం

# అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

### డిఆర్‌సి సమావేశంలో పురపాలక శాఖ మంత్రి ఆది మూలపు సురేష్



**కడప, అక్టోబరు 20, ప్రభాతవార్త:** అభివృద్ధి సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్ళ లాంటి వని పురపాలక శాఖ మంత్రి ఆధి మూలపు సురేష్ పేర్కొన్నారు. శు క్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో కలెక్టర్ విజయరామరాజు అధ్యక్షతన అన్ని శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులతో జిల్లా స్థాయి సమీక్ష కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆధి మూలపు సురేష్, ఉప ముఖ్య మంత్రి ఎస్‌బి అంజాద్‌భాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు. మాట్లాడుతూ ఒక వైపు సంక్షేమ పథకాలను, మరోవైపు అభివృద్ధిని సంతృప్తి స్థాయిలో ప్రజలకు అందిస్తూ ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారని రెండు సంవత్సరాల పాటు కరోనా సమయంలో విపత్తును అధిగమించి భవిష్యత్‌లో ముఖ్యమంత్రి ఆలోచన విధానాన్ని అందుకొని జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందేల చర్యలు తీసుకున్నామన్నారు. జడ్పీ ఛైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచన, ప్రభుత్వ ఉద్దేశాలను అర్థం చేసుకొని ప్రజల సమస్యల పట్ల అవగాహన కల్పించుకొని వాటిని పరిష్కరిస్తే ప్రజలకు మేలు చేయగలుగుతామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో సాదరణ వర్షపాతం నమోదైందని, పై ప్రాంతాల్లో కురిన వర్షాలకు జిల్లాలో నీటి మట్టం పూర్తి స్థాయిలో పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప నగర మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీలు, రామచంద్రయ్య, శివనాథరెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ సుధా, రవీంద్రనాథరెడ్డి, ఆపా క్బ్ చైర్ పర్సన్ మల్లేల ఝాన్సిరాణి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ శివప్రసాద్‌రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ సాయి కాంత్ వర్మ, నగర కమిషనర్ జిఎస్‌ఎస్ ప్రవీన్ చంద్, డిఆర్‌ఓ గంగాధర్‌గౌడు, కడప, బద్వేల్, జమ్మలమడుగు, పులివెందుల ఆర్‌డిఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పామాయిల్ టన్నుకు రూ.19,500లు ధర నిర్ణయించాలి

### జిల్లా పామాయిల్ రైతుల డిమాండ్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రధాన వాణిజ్య పంట అయిన పామాయిల్ పంటకు టన్నుకు ధర నెల నెలకు దారుణంగా తగ్గిపోవడంతో రాష్ట్రంలోని పామాయిల్ రైతాంగం ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని పూర్వపు 13 జిల్లాల్లో 1.75లక్షల హెక్టార్లలో పామాయిల్ పంట పండుతుంది. ఇందులో ప్రధానంగా పూర్వపు పశ్చిమగోదావరి జిల్లాలోనే 75 వేల హెక్టార్లలో పంటను పండిస్తున్నారు. ప్రస్తుతం ఏలూరు జిల్లాలోని నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీలో టన్నుకు రూ.13వేలకు మించి ధర రావడం లేదని ఆందోళణ చెందుతున్నారు. నవంబరు 21 నుంఇచ అక్టోబరు 22వ తేది వరకు ల పామాయిల్ పంట ధరను పరిశీలిస్తే రైతు ఎంత నష్టపోతున్నారో తెలుస్తోంది. గత ఏడాది నవంబరులో టన్నుకు రూ.17,832లు ఉంటే, డిసెంబరు, జనవరి వరకు రూ.17,467లు ధర పలికింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి రూ.19,713లతో పెరుగుతూ మే 22వ తేటి నాటికి రూ.23,369లకు చేరుకుంది. తిరిగి జూన్ నుంచి ధర తగ్గుముఖం పట్టింది. జూన్‌లో రూ.20,453లు ఉండగా, సెప్టెంబరు నాటికి రూ.13,060లకు దారుణంగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మే నెలలో అత్యధిక ధర రూ.23,369లు ఉండగా, సెప్టెంబరు నెలాఖరుకు రూ.13,060లకు దారుణంగా పడిపోవడంతో రైతాంగానికి టన్నుకు రూ.10,309లు నష్టపోతున్నారు. అక్టోబరు నెలలో కూడా ఇదే ధర కొనసాగుతుంది. ఇదిలా ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో సరాసరి ధర రూ.18,856లు, తెలంగాణలో రూ.19,238లు ఉంది. దీంతో పామాయిల్ రైతాంగం ధర విపరీతంగా పడిపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో విలవిల్లాడిపోతున్నారు. దీంతో ఏలూరు జిల్లా టి.నర్సాపురంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు నవభారత్ జోన్‌లోని తొమ్మిది మండలాల పామాయిల్ రైతులు సమావేశాన్ని ఏర్పాటు చేశాఉ. ప్రధానంగా టన్నుకు కనీస మద్దతు ధర రూ.19,500లకు తగ్గకుండా ఫ్యాక్టరీ కొనుగోలు చేసేలా దిశా నిర్దేశం చేయాలనే డిమాండ్‌తో ఈ సమావేశం జరగనున్నది. పామాయిల్ రైతాంగానికి కనీస మద్దతు ధరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని కోరుతున్నారు. దీంతో పాటు తెలంగాణా పామాయిల్ కంపెనీల ధరలతో సమానంగా ఆంధ్ర పామాయిల్ కంపెనీలు ధరలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, పామాయిల్ కంపెనీలు ఐదు కిలో మీటర్లు దాటిన రైతుల పొలాల నుంచి ఫ్యాక్టరీలకు పామాయిల్ గెలలు రవాణా చేయడానికి అయ్యే రవాణా ఖర్చులు కంపెనీల ద్వారా ఇప్పించేలా సహకరించాలని, ఏ నెల రేటు ఆ నెలలో మొదటి వారంలో నిర్ణయించాలని, రైతులకు పంట నగదు జమలు నాలుగైదు రోజుల్లోనే రైతుల ఖాతాలకు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని, నవభారత్ జోన్‌లోని తొమ్మిది మండలాలైన కొవ్వూరు, తాళ్ళపూడి, గోపాలపురం, పోలవరం, కొయ్యలగూడెం, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి, టి.నర్సాపురం రైతులు డైరెక్టు పంపింగ్ బోర్లపై ఆధారిత పంటలు పండించడంతో వారికి డ్రిప్ ఇరిగేషన్ సదుపాయం కల్పించాలని, వే బ్రిడ్జి కాటాల సంఖ్యను పెంచాలని, సన్న, చిన్నకారు, ఎస్సీ ఎస్టీ, బీసీ, రైతాంగానికి నూతనంగా పంట వేయడానికి పామాయిల్ మొక్కలకు అధిక డిమాండ్ ఉన్నప్పటికీ మొక్కను 300 నుంచి 500 రూపాయల వరకు కొనుగోలు చేసి, వేసుకోవలసి వస్తుందని, గత నాలుగైదేళ్ళుగా నర్సరీ మొక్కలు లభించకపోవడంతో కేవలం ఒక్క పూర్వపు పశ్చిమగోదావరి జిల్లాలోనే సుమారు 25వేల హెక్టార్ల పంటను రైతాంగం వేయలేకపోయారని, ఫ్యాక్టరీ వారు పామాయిల్ నర్సరీ మొక్కలను సరఫరా చేయకపోవడంతో ప్రభుత్వం వారే రైతులకు మొక్కలు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం జంగారెడ్డిగూడెంలో ఉన్న నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ క్రషింగ్ పరిమాణం సరిపోకపోవడంతో రైతులకు జీలుగుమిల్లి మండలంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మరొక ఫ్యార్టరీని స్థాపించి రైతులకు మేలు చేయాలని కోరుతున్నారు.





## తిరుపతిలో డేటా కేంద్రం, అధునాతన ప్లానిటోరియం

### కేంద్రమంత్రి నిర్మలకు తిరుపతి ఎంపి గురుమూర్తి వినతి

**తిరుమల,అక్టోబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికక్షేత్రం, స్మార్ట్‌సిటీ తిరుపతి నగరంలో ఖగోళ గమనం, ఖగోళ అధ్యయనం సంబంధిత ప్రయోజనాలు వాటి శిక్షణకు తిరుపతిలో అధునాతన సాంకేతికతతో అంతరిక్ష అధ్యయనం కోసం ప్లానిటోరియం ఏర్పాటు చేయాలని తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి కోరారు. ప్రపంచం డిజిటల్ పరివర్తనలో ఉన్న ఈ సమయంలో, దాదాపు అన్ని రంగాల్లో డిజిటల్ సాంకేతికతను సమగ్రపరచడం, సేవలను నవీకరించడంలో ,కొత్త పద్ధతులు ప్రవేశ పెట్టే సమయంలో తృతీయశ్రేణి నగరాలను చేర్చడంలో డిజిటల్ డేటా ప్రధాన పాత్ర పోషిస్తుందని ఎంపి గురుమూర్తి వివరించారు. మూడురోజుల తిరుమల పర్యటనలో భాగంగా తిరుమలలో ఉన్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌ను శుక్రవారం ఉదయం తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి కలిశారు. తిరుపతినగరంలో ఇది వరకే ఉన్న ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో అందుబాటులో ఉన్న ప్లానిటోరియంను సాంకేతికతతో అంతరిక్ష అధ్యయనం కోసం అధునిక సాంకేతికతతో ఆధునీకరించడం, ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలోనే అందుబాటులో ఉన్న స్థలంలో కొత్త ప్లానిటోరియం ఏర్పాటు చేయవచ్చని కేంద్రమంత్రికి వివరించారు. ఆర్థికమంత్రిత్వ శాఖ మద్దతునివ్వడానికి ,మన దేశంలో జరుగుతున్న మార్పులకు మద్దతు ఇవ్వడానికి కీలకమైన ఎకనామిక్ ఇంటెలిజెన్స్ సర్వీస్‌ను అమలుచేయడానికి భారతదేశానికి డేటా ఆధారిత ఇన్‌స్టిట్యూట్ అవసరం ఉందని అన్నారు. రెండు అత్యంత ముఖ్యమైన రంగాలకు సంబంధించిన డేటా సెంటర్, ప్లానిటోరియం తిరుపతిలో స్థాపించి తిరుపతి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు.



## 24న దీపావళి ఆస్థానం: ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,అక్టోబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 24వతేదీ (ఎల్లుండి)సోమవారం“దీపావళి ఆస్థానం”శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళిరోజు ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలలోని ఘంటామండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీదేవి భూదేవిలతో కలసి మలయప్పస్వామి ఘంటామండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాలత వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపుచేస్తారు. సేనాధిపతి విశ్వక్సేనులవారిని స్వామివారి ఎడమపక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపుచేస్తారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం 5గంటల నుంచి 7గంటల వరకు మలయప్పస్వామి ఉభయనాంచారులతో కలసి సహస్రదీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగుతారు. దీపావళి ఆస్థానం సందర్భంగా 24న ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టిటిడి రద్దుచేసింది.

## 25న తిరుమల ఆలయం 12గంటలు మూసివేత

### 24,25న విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు



**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆల యాన్ని ఈనెల 25వతేదీ మంగళవారం 12గంటలు పాటు నిరవధికంగా మూసి వేస్తున్నారు. 25వ తేదీ అమవాస్య సూర్యగ్రహణం కారణంగా ఆలయాన్ని మూసివేస్తున్న టిటిడి ఆ రోజు అన్ని రకాల ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శ నాలు, శ్రీవాణి దర్శనాలు, ఆర్జితసేవలను రద్దు చేసింది. సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుమతించనున్నారు. 25వతేదీ మంగళవారం సాయంత్రం 5.11గంటల నుంచి రాత్రి 6.27 గంటల వరకు సూర్యగ్రహణం ప్రభావం ఉం టుంది. ఈ కారణంగా ఉదయం 8.11గంటల నుంచి రాత్రి 7.30గంటల వరకు తిరుమల శ్రీవారి ఆలయ తలుపులు మూసివేస్తారు. సాధారణంగా గ్రహణం రోజు ల్లో గ్రహణం తొలగిపోయే వరకు వంట చేయరు. తిరుమలలోని మాతృశ్రీ తరిగొం డ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూకాంప్లెక్స్, ఇతర ప్రాంతాల్లో అన్నప్రసాద వితరణఉండదు. భక్తులు 25వతేదీ గ్రహణం సమయంలో ఆలయాన్ని మూసివేస్తున్న విషయం తెలుసుకుని తిరుమలయాత్రను రూపొందించుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఈ కారణంగా సోమవారం విఐపి బ్రేక్ దర్శనం రద్దు చేయ డంతో 23వతేదీ ఆదివారం సిఫార్సు లేఖలు కూడా స్వీకరించరు. 25న సూర్యగ్రహణం కారణంగా విఐపి దర్శనాలు రద్దుతో 24న కూడా సిఫార్సులేఖలు తీసుకో బడవని టిటిడి తెలిపింది. భక్తులు ఈ విషయాన్ని తెలుసుకుని తమ తిరుమల యాత్రను బుక్ చేసుకోవాలని కోరారు.

## నాడు-నేడు పనులపై రాష్ట్ర ఇన్‌ఫ్రా అడ్వయిజర్ మురళి అసంతృప్తి

**ఎ కొండూరు, అక్టోబరు 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి నాడునేడు మనబడి ప్రోగ్రాంలో ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రూ.39 లక్షల నిధులతో చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి పనుల డొల్లతనంపై ఫిర్యాదులు అందడంతో ఎపి రాష్ట్ర ఇన్‌ఫ్రా అడ్వయిజర్ ఎ మురళి శుక్రవారం హైస్కూలును సందర్శించి పనులను పరిశీలించి హెచ్‌ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.39లక్షలు నిధులు ఖర్చుతో కనీసం హైస్కూల్ ఆవరణ కొద్దిపాటి వర్షానికి వరద నీరు నిల్వ ఉండి ఆవరణ దుర్గంధం వెదజల్లుతుండడంతో కనీసం మట్టితోలి ఆవరణ మెరకచేయకపోవడం పట్ల రూ.39 లక్షల నిధులను ఏ విధంగా వినియోగించారో అర్ధం కావడంలేదని రాష్ట్ర ఇన్‌ఫ్రా అడ్వయిజర్ మురళి హెచ్‌ఎంపై అసహనంపై వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
సం. EE/DB/T.O/48 to 49/2022-23 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 19.10.2022
బాపట్ల జిల్లాలో 2 పనుల కొరకు ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. O&M గ్రాంట్ల క్రింద అంచనా విలువ రూ. 14.12 లక్షలు. అర్హులైన బిడ్డర్లు పర్సెంటేజ్ రేట్ టెండర్లకు మరియు షెడ్యూళ్ళ డౌన్‌లోడింగ్ 24.10.2022, ఉ.10.30గం.ల నుండి చేసుకొనవచ్చును. వివరాలకు www.tender.apeprocurement.gov.in ను దర్శించండి. ఫోన్: 9440907005.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డ్రైనేజ్ డివిజన్, చీరాల.
DIPR.No. 6391/CL/Advt/1/1/2022-23 తేది: 21.10.2022

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
MECHANICAL DIVISION
Request for proposal (REP)
REP Tender Notice No : 41/2022-23/CE/SE(Mech)/EE(Mech)/DB, Dt. 19-10-20022
Name of the Work : Bio-Mining Process for 4.35 Lakhs MTs in 20.75 Acres in Kapuluppada Dump Site.
Tender Downloading Starting Dt : 19-10-2022, Closing Dt : 02-11-2022
Note : Further details at http://www.tender.apeprocurement.gov.in
EE (Mech) Cell No. 8187897589, SE (Mech) Cell No : 8187897562
CE, GVMC Cell No. 9966000294
- Commssioner, GVMC

వార్త

ప్రకటనను విశ్లేషించి చూస్తే అది వార్త కావాలి. అలా కాకపోతే అది నిరుపయోగం.

-అడాల్ఫ్ సైమన్

# పెరిగిన ఫీజుల భారం


ఒగ్లిఒగ్లివారుపోతారు వండుకతిని మనం పోదాం అన్నట్టుగా ఉంది విద్యాఫీజుల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. కరోనా ప్రభావం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో ప్రస్తుతం ఉన్న ఫీజులే చెల్లించలేమని, తగ్గించాలని తల్లిదండ్రులు ఎంతోకాలంగా విజ్ఞప్తులు, నిరసనలతో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లుతుంటే తాజాగా ఇంజినీరింగ్ ఫీజులు భారీగా పెంచుతూ రాష్ట్రప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారం ఇంజినీరింగ్ కాలేజీల్లో పదిశాతం నుంచి ముప్పైశాతం వరకు ప్రభుత్వం ఫీజులు పెంచింది. ఈ కొత్త ఫీజులు ఈ విద్యాసంవత్సరం నుంచే అమలులోకి వచ్చి మూడేళ్ల పాటు కొనసాగుతాయని అందులో పేర్కొన్నారు. అయితే ఈ ఫీజులు పెంచే విషయంలో ఒక్కొక్క కాలేజీ ఒక్కో రకంగా పెంచారు.తెలంగాణ అడ్మిషన్అండ్ పేరెగ్యులేటరీ కమిటీ సిఫారసుల మేరకు ఈ కొత్త ఫీజులను ప్రభుత్వం నిర్ణయించింది. ఇంజినీరింగ్‌కు సంబంధించి ఇప్పటికే రెండువిడతల కౌన్సిలింగ్ పూర్తికాగా మూడోదశ చివరి కౌన్సిలింగ్ శుక్రవారం ప్రారంభమైంది. మొదటి రెండు విడతల కౌన్సిలింగ్ ద్వారా గతంలో ఉన్న ఫీజు చెల్లించి ఇప్పటికే కాలేజీల్లో చేరిన విద్యార్థులు పెరిగిన మేరకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇటు తల్లిదండ్రుల మీదనే కాదు ఈ భారం అటు ప్రభుత్వంపై కూడా పడు తున్నది. ఫీజురీయింబర్స్‌మెంట్ ద్వారా ఎస్సీ,ఎస్టీ వర్గాలతోపాటు మెరుగైన ర్యాంకులు తెచ్చుకున్న వెనుకబడిన వర్గాలకు కూడా ప్రభుత్వమే భరిస్తున్నది. ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు మొత్తం ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుండగా వెనుక బడిన వర్గాలకు పదివేలలోపు ర్యాంకులు ఉన్న విద్యార్థులకు మొత్తం ఫీజును మిగిలిన వారికి కనీస ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తున్నారు.అలాగే ఎంటెక్,ఎంబిఎ, ఎంసిఎ తదితర కోర్సుల ఫీజులను కూడా రాష్ట్ర ప్రభుత్వం పెంచింది.ఇకపోతే మెడికల్ విద్య సామాన్యులకు అందని ద్రాక్షపండుగా తయారవుతున్నది. ముఖ్యంగా డిమాండ్ ఉన్న కొన్ని పిజి సీట్లకు రెండు కోట్లనుంచి మూడు కోట్లవరకు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం సకాలంలో ఫీజురీయింబర్స్‌మెంటు కింద సంబంధిత కాలేజీలకు చెల్లించకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇప్పటికే ఫీజు రీయింబర్స్‌మెంటు కింది బకాయిలు దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలకు చేరుకొంది. ప్రభుత్వం తాజాగ పెంచిన ఫీజులతో అదనంగా మరో వందకోట్ల భారం పడనుంది. ఉన్నతవిద్యే కాదు ప్రాథమిక విద్యనుంచి కూడా ఫీజుల వసూళ్లు ఇష్టానుసారంగా కొన్ని యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి. ఎల్‌కెజికే లక్షలాది రూపాయలకుపైగా వసూలు చేసే పాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను ఇంటర్వ్యూచేసి ఆర్థికస్తోమత అంచనా వేసి సీట్లు కేటాయిస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము ఈ సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రశీదులు ఇస్తున్నారు.ఈ దోపిడీని భరించలేక వారు అడిగిన ఫీజు కట్టలేక తల్లిదండ్రులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేశారు. నిర్దిష్టమైన ఆరోపణలతో ఫిర్యాదులు కూడా చేశారు.శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈఫీజులు రకరకాల పేర్లతో వసూలు చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం రూపొందించిన చట్టాలుకానీ, నిబంధనలను కానీ అలాంటి వారినిఏమీ చేయలేకపోతున్నాయి. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యావ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాకపోయినా ఏనాటి నుంచో ఉన్నా అవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం.ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్‌బడులు లేవు.ఎక్కడో పట్టణాల్లో అక్కడక్కడప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో వ్యాపారధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవా దృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు.అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండా పోయింది. అందుకే అప్పట్లో చట్టాల అవసరం అంతగా తలెత్తలేదు. కానీ పరిస్థితులు మారిపోయాయి. ఎయిర్‌కండిషన్ బస్సులు, రూమ్‌లు,డ్రస్సులు అంటూ ప్రతిదాంట్లో వ్యాపారధోరణులు కన్పిస్తున్నాయి. కొన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకుంటున్నాయంటే అదికూడా లేదు.తనిఖీలు కరవైపోయాయి. సైన్స్‌ల్యాబ్, ఆటస్థలం, గ్రంథాలయం వంటి కనీస వసతులుకూడా లేకపోయినా పట్టించుకునే పరిస్థితులు లేవు. ఇదంతా ఒక్క ఎత్తుఅయితే అసలు ఏ అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలల సంఖ్య తక్కువేమీ లేదు. వాటిల్లో చదివే విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా ఉంటుంది. పోనీఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవికాదు. ఇక ఇంటర్మీడియేట్ విద్యకూడా రానురాను సామాన్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్ని ప్రైవేట్ కాలేజీలు రెండేళ్లకు కలిపి పదిలక్షల రూపాయలకుపైగా వసూలు చేస్తున్నాయి. ఒకపక్క ఇంజినీరింగ్ విద్య పరిస్థితిఅగమ్యగోచరంగా ఉన్నా గతంలో ఉన్న అవకాశాలు తగ్గినా ఇలా ప్రభుత్వం ఫీజులు పెంచడంపట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంమీద లక్ష్మీప్రసన్నులకు మాత్రమే నాణ్యమైన విద్య లభ్యమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా పటిష్టమైన చట్టాలు రూపొందించాలి. విద్యను వ్యాపారంగా చూసేవారిపై ఉక్కుపాదం మోపాలి.

ప్రకృతిని అనుసరించడం వల్లకాక, ప్రకృతితో పోరాడటం వల్లనే మానవుడు ఈనాటి స్థితికి రాగలిగాడు.



స్వామి వివేకానంద

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే కోరిక ఈ రెండూ మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.



బెర్ట్రాండ్ రస్సెల్

## ప్రజావాక్కు

### పారదర్శకత లేని తపాలా శాఖ

కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఉన్న తపాలా శాఖవారు గతంలో కేవలం ఉత్తరాలు, మనీఆర్డర్లు, పార్సల్స్ బట్వాడా చేసేవారు. ప్రస్తుతం పై సేవలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అభివృద్ధిపరిచే దిశలోభాగంగా 'ఇండియా పోస్ట్‌పేమెంట్ బ్యాంక్' స్థాపించారు. ఈ బ్యాంక్‌లో ఖాతా తెరిస్తే బ్యాంక్ పాస్‌బుక్ ఇవ్వకపోవడం విచిత్రం. కేవలం ఒక వర్చువల్ కార్డు చేతిలో పెట్టిచేతులు దులుపుకోవడం జరుగుతుంది.ఈబ్యాంక్ ద్వారానే పొదుపు ఖాతాలు,ఫిక్స్‌డ్ డిపాజిట్లు సేకరించడం జరుగుతుంది. నూతనంగా ఇట్టి పేమెంట్ బ్యాంక్ టాటా ఎఐజి బీమా సంస్థతో ఒప్పందంచేసుకొని బ్యాంక్‌ఖాతాదారులు399 రూపాయలు కడితే 10లక్షల రూపాయల ప్రమాద బీమా లభిస్తుంది.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### ఇదేం ప్రజాస్వామ్యం?

పాలకుల దుర్నీతితో రాష్ట్రంలోపాదయాత్రలకు కూడా న్యాయస్థానాన్నిఆశ్రయించాల్సిన దుస్థితిదాపురించింది. న్యాయస్థానం అనుమతి ఇచ్చినా మంత్రుల బెదిరింపులు, యాత్ర చేస్తున్న వారిపై దాడులు, వెకిలి, వ్యంగ్య వ్యాఖ్యలతో పాలకులు ఒక జుగప్సాకర వాతావరణం సృష్టించారు. అధికారం ఎవ్వరికీ శాశ్వతంకాదు. రేపు అధికారంలోకి వచ్చిన వారు ఇదే ఒరవడి కొనసాగిస్తే ప్రజాస్వామ్యం మనుగడ అసాధ్యం. గతంలో ప్రతి చిన్న విషయానికి మేధావి ముసుగుతో మీడియా ముందుకు వచ్చే మేధావులు సైతం ఇటువంటి నిరంకుశ విధానాలపై పెదవి విప్పడం లేదు. ఇది చాలా దురదృష్టకరం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రజలకు చేరువగా ఉచిత వైద్యం

ఎపిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో ప్రభుత్వ ఉచిత వైద్యసేవలు ప్రజలకు మరింత చేరువయ్యాయి. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇద్దరు వైద్యులలో ఒకరు హాస్పిటల్లో ఉంటూ సేవలందిస్తే మరొకరు 104 వాహనాల్లో గ్రామాల్లోకి వెళ్లిక్షేత్రస్థాయిలో సేవలు అందిస్తారు. వైద్యులతో పాటుఎఎన్ఎం, ఆశ, ఆరోగ్య సంచార సిబ్బంది ఉదయం 9నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలకు అందుబాటులోఉంటారు. ఓపి సేవలు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేస్తారు. 14 రకాల పరీక్షలు ఉచితంగా చేసి మందులిస్తారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పాత డి.ఏలు చెల్లించాలి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరవుభత్యం ప్రకటించాలి. రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు కరవు భత్యం మంజూరు చేయాలి. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయి.పెరిగిన ధరలతో ఏది కొన్నాలన్నా ఇబ్బందిగా మారింది. కేంద్రప్రభుత్వం ఇప్పటికే డి.ఏ.లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మంజూరు చేసినది.జూన్ 2021 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకి మూడు డియేలు రావాలి. తక్షణమే పెండింగులో ఉన్న డి.ఏను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకి, ఉపాధ్యాయులకు మంజూరు చేస్తారని లక్షలాది మంది వేయి కళ్లతో ఎదురుచూస్తూ ఉన్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### కాడెత్తుకున్న ఖర్గే

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మల్లిఖార్జున్ ఖర్గే ఎన్నికయ్యారు. అధిష్టానం ఆశీస్సులతో బరిలోకి దిగినఆయన ఎన్నిక లాంఛన ప్రాయమే అయింది. 23ఏళ్ల తర్వాత ఆపార్టీ పగ్గాలు చేపడుతున్న గాంధీయేతర నేత ఆయనే. గాంధీ కుటుంబం తరపున కాంగ్రెస్ పార్టీకాడి భుజానకెత్తుకుంటున్న నేత ఆయన. బాధ్యతలు ఆయనవి. భుజకీర్తులు, ఏమైనా దక్కితే అవి గాంధీలవి. పార్టీ అంతర్గత ఎన్నికలు ఏదో రూపంలో జరగడం అభినందనీయమే. దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన పరిణత నేత ఖర్గే కాంగ్రెస్ పార్టీని గెలుపు మార్గం పట్టించడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆ పార్టీ కేవలం రెండు రాష్ట్రాల్లో అధికారంలోఉంది.అందులో రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి గెహ్లోట్‌కి, సచిన్ పైలట్‌కి నడుమ ఎడం పెరిగింది. అయితే జీ23గా పేరొందిన అసంతృప్తి నేతలు అధిష్టానం అభ్యర్థిగా ముద్రపడ్డ ఖర్గేకు వ్యతిరేకంగా ఓటేయ్యకపోవడం పరోక్షంగా మద్దతు తెలిపినట్లయింది.ఆయనకిది సానుకూలాంశం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### దీపాలు వెలిగించండి

బాణాసంచా ఉపయోగించడంవలన డబ్బు ఖర్చు అవడమే కాకుండా ప్రమాదాలు జరుగుతాయి. పర్యావరణం కాలుష్యం అవుతుంది. వాయు కాలుష్యం, శబ్దకాలుష్యం వలన ప్రజలు ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు వ్యాధులబారిన పడే అవకాశం ఉంది. కావున ప్రభుత్వం టపాసుల విక్రయాలు, వినియోగంపై నిషేధం విధించాలి. ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా బాణాసంచా కాల్చడం వల్ల కలిగే అనర్థాలను తెలియచేయాలి. ప్రతి ఒక్కరూ చక్కగా మట్టి ప్రమిదల్లో నూనెదీపాలు వెలిగించి పండగను జరుపుకోవాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇంటిపోరుతో కాంగ్రెస్‌కు బీటలు!

**క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని హెచ్చరించడమే కాదు అవసరమైన చర్యలు తీసుకోవాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకొని తమ వైఖరిలో మార్పుతెచ్చుకోవాలి. ప్రధానంగా తాము ఎదగకపోతే మరొకరిని పైకిరానివ్వకూడదనే ధోరణికి ఇకనైనా కాంగ్రెస్ నేతలు స్వస్తి చెప్పాలి. ఇందులో ఏమాత్రం జాప్యం, నిర్లక్ష్యం చేసినా పొరుగునున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ కనుమరుగుకాక తప్పదు. మొన్నటి హుజురాబాద్ ఉప ఎన్నికల్లో లాగా మునుగోడులో అవమానకర పరాజయం పాలైతే రాబోయే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను కాపాడడం ఎవరితరం కాకపోవచ్చు.**

దామెర్ల సాయిబాబా

ఒక్క మాట

తివిరి ఇసుమున తైలంబు తీయవచ్చునేమోకానీ...కాంగ్రెస్ వాదులు ఐక్యంగా, క్రమశిక్షణతో ఉండడం సాధ్యం కాదేమోననిపిస్తున్నది. త్రికరణశుద్ధిగా కాంగ్రెస్ వాదులు అందరూ ఒక్కతాటిపై ఐక్యంగా ఉంటారని, ఉండాలని కోరుకోవడం హాస్యాస్పదమే అవుతుంది కావచ్చు. కలిసికట్టుగా కన్పిస్తే చాలునని చాలా మంది కాంగ్రెస్ అభిమానుల కోరిక తీరే అవకాశాలు కనుచూపుమేరలో కన్పించడం లేదు. అన్నింటికంటే మించి అపార అనుభవం కలిగి, యువతరానికి ఆదర్శనీయంగా, అనుకరణీయంగా, అనుసరించాల్సిన రీతిలో వ్యవహరించాల్సిన కొందరు సీనియర్ నేతలు ఒకరిపై ఒకరు చేసుకుంటున్న విమర్శలు, ప్రవర్తిస్తున్న తీరు, చేస్తున్న విన్యాసాలు కాంగ్రెస్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసమో, కాంట్రాక్టర్ల కోసమో, వ్యాపారాల కోసమో, వాదులాడుకున్నారంటే కొంత అర్థం చేసుకోవచ్చు. కానీ ప్రస్తుతం అటు కేంద్రంలో కానీ, ఇటు రెండు తెలుగు రాష్ట్రాల్లో కానీ కాంగ్రెస్ అధికారంలో లేదు. దేశవ్యాప్తంగా కూడా యేడాదియేడాదికి ప్రజాభిమానానికి దూరమైపోతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల ప్రకారం ఇప్పట్లో అధికారపీఠం అధిష్టించే అవకాశం కన్పించడం లేదు. ఆ రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్‌పార్టీకి ఒక్కస్థానం కూడా లేదంటే పార్టీ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కొమ్ములు తిరిగిన నాయకులు అనుకునేవారిని సైతం మూలన కూర్చోబెట్టారు. ఎనిమిదేళ్లు దాటిపోయినా ఏదోఒక సాకుతోనో, సమస్యతోనో ప్రజల్లోకి వెళ్లేందుకు చేసే ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. ప్రత్యేకహోదా విషయంలో అటు బిజెపిని, ఇటు తెలుగుదేశాన్ని, వైఎస్సార్‌సిపిని ప్రజల ముందు దోషిగా నిలబెట్టేందుకు కాంగ్రెసు చేసిన ప్రయత్నాలు ఫలించడంలేదని చెప్పొచ్చు. ప్రజాభిమానం అనేది చెంచలమైంది. అపారవిశ్వాసం, నమ్మకం ఉంటేనే అది ఏర్పడుతుంది. ఒకసారి నాయకులు తమ కోసం పనిచేయడం లేదనే భావన,దగా చేస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడితే ఆ విశ్వాసాన్ని కాపాడుకోవడం అంత సులభం కాదు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రజల నమ్మకం కోల్పోయి అలాంటి పరిస్థితి ఎదుర్కొంటున్నదేమోననిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శైలజనాథ్ ఒంటరిపోరే చేస్తున్నారు. గతంలో విష్ణాలయాలుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు నేడు శివాలయాలుగా మారిపోయాయి. అక్కడికి వెళ్లితే ఏం చుట్టుకుంటుందోననే భావనతో చివరకు ఇంతకాలం కాంగ్రెసుపార్టీ ద్వారా పదవులు అనుభవించి,కోట్లకు పడగెత్తినవారు సైతం అటువైపుముఖం చూపించడానికి కూడా ఇష్టపడడం లేదు. తప్పదనుకున్న వారు ముఖం చూపెట్టి హాజరువేయించుకొని వెళుతున్నారు. అందుకే సమావేశాలన్నా, సమీక్షలన్నా, ధర్నాలు వంటి కార్యక్రమాల నిర్వహణకు ఖర్చు ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఇక తెలంగాణలో మరో విచిత్రమైన పరిస్థితి కాంగ్రెస్ ఎదుర్కొంటున్నది. ముఖ్యంగా కొందరు సీనియర్ నేతలు వ్యవహరిస్తున్న తీరు,ప్రవర్తన పార్టీ ప్రతిష్టను మంటగలుపుతున్నది. పార్టీ సమావేశాలు రసాభాసగా మారుతున్నాయి. ఆరోపణలు, ప్రత్యారోపణలతోపాటు ఘర్షణలకు కూడా వెనుకాడడం లేదు. మొన్న అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలకు జరిగిన పోలింగ్ సమయంలో సీనియర్ నేతలు నేరుగా గాంధీభవన్ మెట్లపై కూర్చొని నిరసన తెలిపారు. అభిప్రాయభేదాలు, ఆవేదనలు ఉండవచ్చు. ఒకరిపై ఒకరికి ఉక్రోషాలు ఉండవచ్చు. అవి అంతర్గతంగానే వ్యక్తం చేయవచ్చు. అందులో ఎలాంటి వివాదం లేదు. కానీ ప్రస్తుతం జరుగుతున్న వాదోపవాదాలు,తోపులాటలు కొన్ని ప్రాంతాల్లో ముష్టియుద్ధాలు ఒకరినొకరు విమర్శించుకుంటూ బహిరంగ పత్రికా ప్రకటనల వరకుపోయి నానా రభస చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చాలా పెద్దది కనుక, సుదీర్ఘ చరిత్ర ఉంది కనుక పార్టీలో పూర్తి ప్రజాస్వామ్యం ఉందని, అందువల్లనే ఇలా జరగడం సహజమని కొందరు పెద్దలు సెలవిస్తున్నారు. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా, ప్రజలముందు ముష్టియుద్ధాలు చేస్తున్నా, ఇదంతా పత్రికాముఖంగా ప్రచారం అవుతున్నా ప్రజాస్వామ్యం అంటూ పెద్దలు సమర్థించుకోవడం ఎంతవరకు సమంజసమో పెద్దలు మనస్సు పెట్టి ఆలోచించాలి. వరుస అవమానకర పరాజయాలతో రోజురోజుకు ప్రజాభిమానానికి దూరం అవుతున్న కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నిక విషయంలో కూడా నాయకులందరూ కలిసికట్టుగా పోరాటం చేస్తున్నట్టు కన్పించడం లేదు. కొందరునేతలు లోపాయికారీగా ప్రత్యర్థి పార్టీలతో చేతులు కలిపారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టుబట్టి టిక్కెట్టు ఇప్పించిన పెద్దల్లో కొందరు ముఖం చాటేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కాంగ్రెస్‌ను పట్టిపీడిస్తున్న క్రమశిక్షణారాహిత్యం, ఐక్యతాలోపం, మరికొందరు నేతలు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీనిపణంగా పెడుతున్నారనే వాదనను కూడా తోసిపుచ్చలేం. దీనికి హస్తిన పెద్దలు కూడా తమవంతు పాత్ర పోషిస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు కూడా స్పందించక పార్టీ ఉనికినే ప్రశ్నార్థకంగా మారుస్తున్నారు. మరో పదిరోజుల్లో జరగబోతున్న ఉప ఎన్నికల ప్రాంతంలో అంతోఇంతో బలం ఉన్న భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసలు ప్రచారానికే వెళ్లనని బహి రంగంగానే ప్రకటించారు. పైగా ఆయన కాంగ్రెస్ పార్టీకి స్టార్ క్యాంపెయిన్ లాంటి ముఖ్యమైన హోదాలో ఉన్నారు. ఆయనను పిలిపించి ఎందుకు వెళ్లలేకపోతున్నారో తెలుసుకొని సమస్య ఏదైనా ఉంటే పరిష్కరించి ఎన్నికల యుద్ధంలోకి దించాల్సిన అధిష్టానవర్గం పట్టించు కోకపోవడం పట్ల కాంగ్రెస్‌వాదుల్లో ఆవేదన వ్యక్తం అవుతున్నది. ఇక టక్కుటమార గజకర్ణగోకర్ణ లాంటివిద్యల్లో ఆరితేరిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అలిగి అటకెక్కిన వారిని బతిమాలి, భంగపడి దారికి తెచ్చుకోవడంలోనే చిక్కిశల్యం అయిపోతున్నారు. ఇంటిపోరుతోనే పుణ్యకాలం గడిచి పోతున్నది. రేవంత్‌రెడ్డి కూడా తన ఉపన్యా సాలతో ప్రధానంగా యువతను ఆకట్టుకోగలుతున్నారే కాని పార్టీలోని నాయకులను కలుపుకొని ముందుకు నడిపించలేకపోతున్నారు. ఇంత జరుగుతున్నా అధిష్టానవర్గ పెద్దలు ఏమాత్రం స్పందించరు, ఎవరిది తప్పు అనిచెప్పరు. అలాగని ఎవరిని మందలించరు. రాష్ట్రంలో ఉన్నవారిని మనశ్శాంతిగా బతకనివ్వరు. అందరిని టెన్షన్‌లో పెట్టి ఎవరి ఊహలకు వారిని వదిలిపెట్టి చిద్విలాసంతో వినోదం చూడడం అధిష్టానవర్గానికి అలవాటుగా మారిపోయింది. దీనికితోడు ప్రజాబలం లేకపోయినా ఢిల్లీపెద్దల అండతో పెరుగుతున్న నాయకుల సంఖ్యకు కొదవ లేదు. అందుకే పార్టీనికానీ, రాష్ట్రాల్లోని నేతలనుకానీ ఎంత విమర్శించినా,వ్యక్తిగత ఆరోపణలకు దిగినా ఏమీకాదనే అభిప్రాయం పెరిగిపోతున్నది. ఇష్టం వచ్చినప్పుడు పార్టీలోకి రావచ్చు, కష్టం కలిగినప్పుడు బయటకు పోవచ్చుననే ధోరణి పెరిగిపోతున్నది. దీనికితోడు ఓట్లేసి గెలిపించిన ఈ నాయకులు గెలిచిన తర్వాత పార్టీకి గుడ్‌బై చెప్పి కప్పదాట్లకు పాల్పడతారనే నమ్మకం ప్రజల్లో రానురాను బలపడిపోతున్నది. ఇతర పార్టీల్లో కూడా ఈ సంప్రదాయం ఉన్నా కాంగ్రెస్‌లో బాగా ఎక్కువగా ఉంది. ఒక్క విషయం కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే ఆనాడు స్వాతంత్య్రసమరంలో పెద్దలు చేసిన త్యాగం, ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతి కోసం చేపట్టిన సంస్కరణలు నేటికీ కాంగ్రెస్‌కు కొన్ని వర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించి పెట్టాయి.ఆవర్గాలు కూడా నేటి కాంగ్రెస్‌నేతల ప్రవర్తనతో పునరాలోచనలో పడ్డాయి, పడుతున్నాయి. ఇప్పుడవి క్రమేపీ దూరమైపోతున్నాయి. కార్యకర్తలు ఆలోచనలోపడి పార్టీని వీడుతున్నారు. పునాదిలేని ఇండ్లు ఎంతోకాలం నిలవవు. కార్యకర్తలు లేని పార్టీకి మనుగడ ఉండదన్నది వాస్తవం. అపార అనుభవం ఉన్ననేతలకు ఈవిషయం తెలియందికాదు.కేవలం కొందరు నాయకుల ప్రవర్తనవల్ల ప్రజల దృష్టిలో పార్టీచులకన అయిపోతున్నది. ఈ పరిస్థితిని మార్చడానికి అధిష్టాన వర్గం చొరవచూపాలి. క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని హెచ్చరించడమే కాదు అవసరమైన చర్యలు తీసుకోవాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకొని తమ వైఖరిలో మార్పు తెచ్చుకోవాలి. ప్రధానంగా తాము ఎదగకపోతే మరొకరిని పైకి రానివ్వ కూడదనే ధోరణికి ఇకనైనా కాంగ్రెస్‌నేతలు స్వస్తిచెప్పాలి. ఇందులో ఏ మాత్రం జాప్యం, నిర్లక్ష్యం చేసినా పొరుగునున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ కనుమరుగుకాక తప్పదు.మొన్నటి హుజురాబాద్ ఉపఎన్నికల్లో లాగా మునుగోడులో అవమానకర పరాజయం పాలైతే రాబోయే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెసును కాపాడడం ఎవరితరం కాకపోవచ్చు. ●

# శక్తిని పెంచే యుక్తి కావాలి


ఐ.ప్రసాదరావు

ప్రపంచ ప్రజల్లో ఎనర్జీ ఉపయోగించుటలో అవగాహన కల్పించాలి అనే ఉద్దేశ్యంతో 2012 నుంచి వరల్డ్ ఎనర్జీ ఫోరం ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం అక్టోబరు 22వ తేదీన 'ప్రపంచ శక్తి దినోత్సవం' జరుపుతున్నారు.ఈ భూమి మీద సర్వ జీవరాశులకు వెలుగు, వెలుతురు, వేడిని ఇచ్చేది సూర్యుడు మాత్రమే. దీన్ని ఆధారంగానే సకల మానవులు, జీవులు తమ జీవితాలను గడిపే పరిస్థితి. అయితే ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి కనిపెట్టి, సరఫరా చేయుట ద్వారా మానవ జీవితంలో అతిపెద్ద పరిణామాలు చోటు చేసుకున్నాయి.అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ నేడురాత్రి,పగలు తేడా లేని స్థితిలో మానవుడు తన జీవితాన్ని గడుపుతున్నాడు. ముఖ్యంగా శిలాజ ఇంధనాలు బొగ్గు, పెట్రోల్, గ్యాస్, వంట చెరకు ద్వారా థర్మల్ విద్యుత్, నీటి ద్వారా హైడ్రో ఎలక్ట్రిసిటీ తయారు చేస్తూ అనేకరంగాల్లో విరివిగా వాడుతూ అనేక వస్తువులను తయారు చేసి సుఖసంతోషాలతో జీవితాన్ని గడుపుతున్నారు. అయితే జనాభా పెరుగుదల, అవసరతలు ఎక్కువై సాంప్రదాయ పద్ధతిలో ఉత్పత్తి చేసే విద్యుత్ సరిపడని స్థితిలో ఉండగా, మానవుడు తన మేథస్సుతో సోలార్ ఎనర్జీ, పవన విద్యుత్' కనుగొని తన జీవితాన్ని సుఖమయం చేసుకోవాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నాడు.అయితే నేటికీ ప్రపంచ వ్యాప్తంగా 13శాతం జనాభాకు విద్యుత్ సరఫరా అందుబాటులో లేదు. ముఖ్యంగా సబ్ సహారా ప్రాంతంలో ఎక్కువగా విద్యుత్ సౌకర్యం లేదు. మనదేశంలో కూడా నేటికీ వందశాతం అన్ని గ్రామాల్లో విద్యుత్ అందుబాటులో లేదు. సాక్షాత్తు మన ప్రస్తుత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గ్రామానికి కూడా ఇటీవలే విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు వార్తాపత్రికల ద్వారా చూశాం. దేశంలో ప్రతీ గృహానికి విద్యుత్‌సరఫరా చేయాలని, సౌభాగ్య యోజన పథకం ప్రవేశపెట్టారు. పరిశ్రమలు నడవడానికి, ఆఫీసులు, సంస్థలు పనిచేయడానికి చివరకు సెల్‌ఫోన్ ఛార్జింగ్, టివి చూడటానికి కూడా శక్తి అవసరం అనే అంశం మరువరాదు. ఇటువంటి పరిస్థితుల్లో 'శక్తిని వృధా చేయకుండా' అందరూ శ్రద్ధ వహించాలి. శక్తిని ఉత్పత్తి చేయడం ఎంత కష్టమో, దానిని సద్వినియోగం చేసుకోవడం కూడా అంతే ముఖ్యం అని అందరూ గుర్తెరగాలి. లేకపోతే భవిష్యత్తులో చీకటిలో బతుకులు బిక్కుబిక్కుమంటూ గడిపే పరిస్థితి దాపురిస్తుంది. ఇప్పటికే వేసవి కాలంలో 'పవర్‌కట్' చూస్తేనే ఉన్నాం. వినియోగానికి సరిపడా ఉత్పత్తి లేక, పవర్ హాలిడే, క్రాప్ హాలిడే ప్రకటిస్తూ పరిశ్రమలు, వ్యవసాయం మూతపడే పరిస్థితి ఏర్పడింది. కావున శక్తి (విద్యుత్) వృధాను అరికట్టాలి. అవసరం మేరకు ఫ్యాన్లు, లైట్లు వాడాలి. యల్‌ఈడి బల్బులు వాడాలి.ఇప్పటికే ఎలక్ట్రిక్ కార్లు,బైక్‌లు వాడకం ముమ్మరం అవుతుంది. భవిష్యత్తులో ఛార్జింగ్ నిమిత్తం ఎక్కువ విద్యుత్ అవసరం కనబడుతుంది.చాలా జాగ్రత్తగా విద్యుత్ వినియోగం చేయాలి. ఇండ్లలోనూ, ఆఫీస్, సంస్థల్లో విద్యుత్ వృధాను అరికట్టాలి.వైరింగ్ నాణ్యత ఉండేవిధంగా చూసుకోవాలి. ప్రత్యామ్నాయ వనరులు వినియోగం ద్వారా శక్తిని ఉత్పత్తి చేయడం అత్యావశ్యకం. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాల్లో ఒడిదుడుకులు చూస్తూనే ఉన్నాం.ముఖ్యంగా ముడిచమురు ధరలు, గ్యాస్ సరఫరా,ఆయిల్,గోధుమలు,ఆహార ధాన్యాల లభ్యత వంటి విషయాలు తీవ్రంగానే ప్రభావితం అవుతున్నాయి. శిలాజ ఇంధనాలు బొగ్గు ద్వారా థర్మల్ విద్యుత్ చేసే పరిస్థితి తిరిగికనపడుతుంది.దీంతో కార్బన్ డైఆక్సైడ్, కార్బన్‌ఉద్గారాలు పెరిగి పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది.అడవులు నరికివేతతో విపరీతమైన వాతావరణం మార్పులు చోటు చేసుకుంటాయి. ఇప్పటికే క్లయిమేట్ ఛేంజ్‌లు విపరీతంగా ఉంటున్నాయి. ప్రజలు తల్లడిల్లుతున్న పరిస్థితి నెలకొంది. కావున రెవెబుల్ ఎనర్జీ (పునరుత్పాదక ఇంధన వనరులు)పై దృష్టి కేంద్రీకరించాలి. క్లీన్‌ఎనర్జీ అందించుటకు ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ప్రపంచ దేశాలు అన్ని శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఆవిష్కరణలుచేయాలి. ప్రజలందరికీ 'క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ' అందుబాటులోకి తేవాలి. సరైన గ్రిడ్లు, కార్పొరేషన్లు, సంస్థలు ఏర్పాటు చేయాలి. ఇప్పటికే కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు స్మార్ట్‌మీటర్లు బిగించి, ప్రజల నడ్డి విరిచే కార్యక్రమం చేపట్టారు. తక్కువ శక్తిని వాడే గృహోపకరణాలు కొనాలి. గీజర్ వినియోగం తగ్గించాలి. ప్రభుత్వాలు ఎనర్జీ శాఖకు కావలసిన నిధులు మంజూరు చేయాలి. భారీ ప్రాజెక్టులు నిర్మించాలి. ●

# పామ్ ఆయిల్ రైతుల గోడు పట్టించుకోరా?

కె.శ్రీనివాస్

ఆయిల్‌పామ్ గెలల ధర ప్రతినెలా తగ్గించి వేస్తున్నారు. ఈ సంవత్సరం మే నెలలో టన్ను గెలలు ధర రూ. 23,365లుగా ఉంటే సెప్టెంబర్‌లో రూ.13,058కి పడిపోయింది. రూ.10207లు తగ్గించి వేశారు. మే నెలలో ఆయిల్ పామ్ గెలల ధర పెరిగిపోవడంతో ఆనందంగా ఉన్న రైతులకు నేడు కంట కన్నీరు వస్తోంది. గెలలు సేకరణ ధర పెరగడంతో కౌలు రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి. గతంలో ఎకరాకు రూ. 50వేలు నుండి రూ.60వేలు కౌలు రేట్లు ఉంటే ప్రస్తుతం రూ. లక్ష నుండి రూ.లక్షా20వేలకు పెరిగాయి. గెలలు సేకరణ ధర మరింత తగ్గుతున్నట్లు అధికారులు, ఫ్యాక్టరీ యాజమాన్యాలు చెబుతున్నాయి. అమ్మబోతే అడవి, కొనబోతే కొరవి అన్న చందంగానే ఆయిల్ పామ్ రైతుల పరిస్థితిఉంది. వంట నూనె ధరలు పెరిగిపోతున్నాయి. రైతుల నుండి ఆయిల్‌పామ్ గెలల సేకరణ తగ్గించి వేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో ఉన్న లక్షా50వేల మంది ఆయిల్ పామ్ రైతులు తీవ్రఆందోళనతో ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ రైతుల గోడు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారునాలుగు లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలో దిగుబడి 17.22 లక్షల టన్నులు కాగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 21 లక్షల టన్నుల దిగుబడి అంచనా వేశారు. రాష్ట్రంలో గంటకు 450 టన్నులు ఆయిల్ తీసే సామర్థ్యం కలిగిన కంపెనీలు 13 ఉన్నాయి. పెరుగుతున్న విస్తీర్ణాలకు అనుగుణంగా ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కంపెనీల సామర్థ్యం పెరగడం లేదు. కొత్తగా ఫ్యాక్టరీల నిర్మాణం జరగడం లేదు. ఏలూరుజిల్లా పెదవేగిలో ఉన్న ఏకైక ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ కర్మాగారాన్ని ఆధునీకరించడం లేదు. ఆయిల్ పామ్ విస్తీర్ణం రోజురోజుకీ పెరుగుతోంది. మిషన్ ఆయిల్ పామ్ పథకానికి కేంద్రప్రభుత్వం రూ. 11,040 కోట్లు కేటాయించినట్లు ప్రకటించింది. అయినా ఆయిల్ పామ్‌రైతులకు ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేదు. గతంలో ఆయిల్ పామ్ గెలలకు సరైన ధర లేకపోవడం వలన పెంచిన చేతులతోనే రైతులు తోటలు తొలగించేవారు. ప్రస్తుతం ఇతర పంటలలో తగిన ఆదాయం లేక నష్టాలు వస్తున్న క్రమంలో స్థిరమైన ఆదాయం ఉంటుందని మరలా ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. రైతుల అవసరాల మేరకు మొక్కలను అందించేందుకు తగిన ప్రణాళికలు,చర్యలు లేవు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ నిర్ణయించిన ఆయిల్ రికవరీ శాతానికితెలంగాణ ఆయిల్ ఫెడ్ నిర్ణయించిన ఆయిల్ రికవరీ శాతానికి రెండు శాతం వ్యత్యాసం ఉండడంతో ఐదు సంవత్సరాల పాటు మన రాష్ట్ర రైతులు నష్టపోయారు. ఆ



నేపథ్యంలో ఆయిల్ పామ్ రైతుల ఆందోళనల మేరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో సమానంగా ధర ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 19.22 ఆయిల్ రికవరీని నిర్ణయిస్తూ జీవో జారీ చేసింది. అయినా ప్రతినెల తెలంగాణకు, ఆంధ్రప్రదేశ్‌కు ధరల వ్యత్యాసం ఉంటున్నది. తెలంగాణలో ఆయిల్‌ఫెడ్ ప్రతినెలా మొదటి వారంలోనే ఆనెల ధర ప్రకటిస్తూ అమలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ మాత్రం నెల ఆఖరున ధర ప్రకటిస్తున్నారు. ధర ముందుగా నిర్ణయించకపోవడం వలన ఏ ధర ఉంటుందో రైతులకు అర్థంకావడం లేదు. తెలంగాణ మాదిరిగా నెల మొదటిలోనే ధర నిర్ణయించాలని రైతులు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ పెదవేగి కర్మాగారాన్ని ఆధునీకరిస్తామని రైతులకు మేలు చేస్తామని ఇచ్చిన హామీలు అమలుకాలేదు. గెలల సేకరణలో ప్రైవేట్ ఆయిల్ పామ్‌కంపెనీల మోసాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. ఫ్యాక్టరీల పరిధిలో ఉన్న రైతుల నుండి గెలలు సేకరించకుండా ఇతర ప్రాంతాలు, జిల్లాల నుండి తమ జోన్ పరిధి దాటి గెలలు సేకరిస్తున్నారు. తమ ఫ్యాక్టరీ పరిధిలో ఉన్న కాటాలను మూసివేస్తున్నారు. రైతుల తోటల్లో పక్వానికి వచ్చిన గెలలు నరికివేత ఆగిపోవడంతో ఫ్రూట్ రాలిపోయి రైతులు నష్టపోతున్నారు. రాలిపోయిన ఫ్రూట్ సేకరణకు అదనంగా కూలీ ఖర్చులు కూడా పెరిగిపోతున్నాయి. పక్వానికి వచ్చిన ఫ్రూట్ మాత్రమే సేకరణ పేరుతో కాటాలు వద్ద గెలల ఏరివేత పేరుతో రైతులను ఫ్యాక్టరీ యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గతంలో లేని కొత్త నిబంధనలు తీసుకువచ్చి రైతులకు నష్టాలను కలిగిస్తున్నాయి. ప్రైవేట్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల ఇష్టారాజ్యంగా తయారైంది. రైతులు మాత్రం ఫ్యాక్టరీ జోన్‌పరిధి దాటి గెలలు అమ్ముకోవడానికి ఫ్యాక్టరీ యాజమాన్యాలు అభ్యంతరం చెబుతున్నాయి. గతంలో కొన్ని ఫ్యాక్టరీ యాజమాన్యాలు రైతులపై పోలీసుకేసులు కూడా బనాయించాయి. తమ సమస్యలను పట్టించుకోకపోవడంతో ఇటీవల ఏలూరు జిల్లా పరిధిలోని చింతలపూడి మండలం చింతంపల్లి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వద్ద, జంగారెడ్డిగూడెంలోని నవభారత్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీవద్ద రైతులు ఆందోళనకు దిగారు. అయినా ఫ్యాక్టరీ యాజమాన్యాలు రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదు. ఇందుకు ప్రైవేట్ కంపెనీల మోసాలపై ప్రభుత్వాల జోక్యం లేకపోవడమే కారణంగా ఉంది. ఎప్పుడైనా రైతులు రోడ్డెక్కి, ఆందోళనలు చేస్తే అప్పుడు మాత్రమే ఫ్యాక్టరీ యాజమాన్యాలు, రైతులతో జాయింట్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆ తర్వాత సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు ఉండడం లేదు. మరోవైపు ప్రభుత్వాలు వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని లక్ష్యాలు నిర్దేశిస్తుంటాయి. ఆ లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ ఉండడం లేదు. తెలంగాణలో వలె ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రోత్సాహాలు అందించాలి. పెరుగుతున్న ఆయిల్ పామ్ విస్తీర్ణానికి అనుగుణంగా కొత్తగా కర్మాగారాల నిర్మాణం చేయాలి. ●

గుంటూరు వార్త



# పోలీసు అమరుల త్యాగాలను మరువలేం

## - జిల్లా జడ్జి పార్థసారథి
## - అమరవీరులకు ఘన నివాళి

గుంటూరు క్రైం, అక్టోబరు 21, ప్రభాతవార్త: పోలీసుల అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారి కుటుంబాలకు అండగా ఉండాలని జిల్లా జడ్జి వైవీఎస్‌బీజీ పార్థసారథి అన్నారు. గుంటూరు నగరంపాలెం పోలీసు స్టేషన్ సమీపంలోని అమరవీరుల సంస్మరణ స్థూపం వద్ద శుక్రవారం పోలీసు అరమవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జిల్లా జడ్జితో పాటుగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్‌లు, మంగళగిరి, పొనూ ్నరు ఎమ్మెల్యేలు ఆళ్ల రామకృష్ణారెడ్డి, కిలారి రోశయ్య, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పార్థసారథి మాట్లాడుతూ ప్రజల, ధన, మాన, ప్రాణ, ఆస్తులను పరిరక్షణకు, శాంతి భద్రతలను కాపాడంలో పోలీసులు ఎన్నో సవాళ్లను ఎదురొ ్కంటూ కీలక పాత్ర పోషిస్తున్నారని సూచించారు. తన వ్యక్తిగత అభిప్రాయం మేరకు పోలీసు అంటే సమాజంలో తల్లితండ్రి వంటి ద్విపాత్రలు పోషిస్తున్నారని వెల్లడించారు. విధి నిర్వహణలో పోలీసులు అనేక రకాల వత్తిడికి గురై అనారోగ్యాలబారిన పడుతున్నారని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమన్నారు. శాంతి భద్రతల కట్టడి విషయంలో పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తోందని కొనియాడారు. జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్ మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబరు నుంచి ఈ ఏడాది ఆగస్టు వరకు దేశవ్యాప్తంగా 261 మంది పోలీసులు వీరమరణం పొందారని చెప్పారు. అనంతరం అమరవీరుల కుటుంబాలకు బహుమతులను అందించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ 2 నిమిషాలు మౌనం పాటించారు. చివరగా అమరవీరుల స్థూపం నుంచి బయలుదేరిన ర్యాలీని జిల్లా జడ్జి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎస్పీ శ్రీనివాస్‌రావు, ఏఆర్ ఏఎస్పీ కోటేశ్వరరావు, సెబ్ ఏఎస్పీ మహేష్, డీఎస్పీలు సీతారామయ్య, వివి రమణకుమార్, ప్రకాష్‌బాబు, మోజెస్‌పాల్, చంద్రశేఖరరావు, పోలీసు వెల్ఫేర్ ఆర్ఐ థామస్‌రెడ్డి, రాఘవయ్య, రాజారావు, ప్రేమ్‌కుమార్, ఎస్పీ సీసీ శ్రీనివాసరావు, సీఐలు, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.




శుక్రవారం గుంటూరులో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకుని ఏర్పాటుచేసిన కార్యక్రమలో ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్‌జిల్లా జడ్జి వైవిఎస్‌బిజి పార్థసారథి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి







గుంటూరులోపోలీసు అమరవీరుల సంస్మరణ దినం ప్రత్యేక చిత్రాలు

## డిసెంబర్ నాటికి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి: కలెక్టర్

**గుంటూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతోపాటు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న పేదలందరికీ ఇళ్ల పథకం కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణం పనులను డిసెంబర్ నాటికి పూర్తిచేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం తాడికొండ నియోజకవర్గం మేడికొండూరు మండలంలోని పేరేచర్ల 3 జగనన్న పేదలందరికీ ఇళ్ల పథకం లేఅవుట్‌తో ఇళ్ల నిర్మాణాల పురోగతిని జిల్లా కలెక్టర్ గృహనిర్మాణ శాఖాధికారులతోకలిసి పరిశీలించారు.. లేవుట్‌లో 188 ఇళ్లకు అనుమతి మంజూరు చేయగా, వీటిలో 165 ఇళ్లు వివిధ దశలో ఉన్నాయని హౌసింఘ్ ఇఇ శంకరరావు కలెక్టర్‌కు తెలిపారు. బిలో బేస్మెంట్ లెవల్ 23, బేస్మెంట్ లెవల్ 92, రూఫ్ లెవల్ 15, ఆర్‌సి32 పూర్తి అయినవి 26 ఉన్నాయని తెలిపారు. పూర్తి అయిన 26 గృహాల్లో లబ్ధిదారులు నివాసం ఉంటున్నారని తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ, ఇంటి నిర్మాణానికి నీటి వసతి, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించటం జరిగిందని, లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసి, డిసెంబర్ నాటికి గృహప్రదేశాలు చేసేలాచూడాలన్నారు. మేడికొండూరు తహశీల్దార్ కరుణాకర్, ఎంపిపి పిదివ్య, హౌసింగ్ ఎఇలు, సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.




మేడికొండూరు మండలం పేరేచర్లలో పేదలందరికీ ఇళ్ల పథకం లేఅవుట్లలోఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి: 'సజ్జల'

గుంటూరు, అక్టోబరు 21, ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషిచేస్తోందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ యజ ్ఞంలో అందరూ భాగస్వామ్యులు కావాలని హితవుపలికారు. వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన పానుగంటి చైతన్యకు శుక్రవారం నగరంలోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆత్మీయ అభినందన సభ జరిగింది. తొలుత ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయం బృందావన్ గార్డెన్స్ నుంచి విజ్ఞాన మందిరం వరకు భారీ ర్యాలీ జరిగింది. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి అనేవి సీఎం జగన్ నినాదమని చెప్పారు. 2019లో ప్రజలు కోట్ల ఆశలతో 151 సీట్లు ఇచ్చి జగన్‌ను సీఎం సీట్‌లో కూర్చోపెట్టారని అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే మెనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి అమలుకు శ్రీకారం చుట్టారని సూచించారు. రాష్ట్రంలోని 87 శాతం మంది ప్రజలు మెనిఫెస్టో ద్వారా లబ్దిపొందుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ ప్రజలకు చేరవేయాలని అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న అరాచకాలను, దౌర్జన్యాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని వివరించారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వేల కోట్ల రూపాలయలు దోచుకున్నారని వెల్లడించారు. అధికార వికేంద్రీకరణలో భాగంగా రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు లక్షా ఇరవైవేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. మంత్రి మేరుగు నాగార్జున, ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్యేలు ముస్తాఫా, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ లాలుపురం రాము, మాజీ మంత్రి సిద్దా రాఘవరావు, ఏపీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాధ్, వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, వాసవీ క్లబ్ ప్రతినిధులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. మరొక కార్యక్రమానికి సంబంధించి రాష్ట్ర సమాచార కమీషన్‌గా నియమితులైన పి.శ్యామ్యూల్ జోనాధన్‌ను ఎమ్మెల్సీ అప్పిరెడ్డి శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా సేవలుఅందించాలని కోరారు.



## పత్తి కొనుగోళ్ల సీజన్‌పై జెసి సమీక్ష

**గుంటూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** పత్తి కొనుగోళ్ల2022-23 సీజన్‌కు సంబంధించిన వివిధ శాఖల అధికారులతో జెసి జి.రాజకుమారిసమీక్షా సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి మార్కెటింగ్, వ్యవసాయ, పోలీసు, అగ్నిప్రమాద శాఖ, ట్రాన్స్‌పోర్ట్ , సిసిఐ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జెసి జి.రాజకుమారి మాట్లాడుతూ, పత్తి కొనుగోళుల్ల సీజన్‌కు సంబంధించి, స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. జిల్లాలో కాటన్ కార్పొరేష్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 9 జిన్నింగ్ మిల్లులు, 4 మార్కెట్ యార్డులను పత్తి కొనుగోలు కేంరదాలుగా నోటిఫై చేసి యున్నారన్నారు.. గుంటూరు మార్కెట్ యార్డు పరిధిలో 2, తాడికొండ పరిధిలో 2, ఫిరంగిపురం పరిధిలో2, పత్తిపాడు పరిధిలో 3 జిన్నింగ్ మిల్లులను గుర్తించి పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసి యున్నారన్నారు.. పత్తి రైతులు అందరూ తమ పర్లను దగ్గరలని రైతు భరోసా కేంద్రాల్లో నవంబర్ 1 నుంచినమోదు చేయించుకుని తమ దగ్గరలో గల ఏదైనా జిన్నింగ్ మిల్లులకు తీసుకెళ్లి పత్తిని ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ,6,380 క్వింటాకు అమ్ముకోవచ్చున్నారు.పత్తి రైతులు ఎవరూకూడ మధ్యవర్తులు, దళారుల వద్దకు వెళ్లకుండా తమనాణ్యమైన పత్తిని నోటిఫై చేసిన జిన్నింగ్ మిల్లులలో కనీస మద్దతు ధరుకు అమ్ముకోవలిసినదిగా కోరుతున్నామన్నారు. నోటిఫై చేసిన జిన్నింగ్‌మిల్లులు మార్కెట్‌యార్డుల వద్దకు ఎవరైనా మధ్యవర్తులుగానీ, దళారులు ఆనీ వస్తే వారిపై చట్టపరమైన క్రిమనల్ కేసులు నమోదు చేయబడతాయన్నారు. సమావేశంలో సహాయ మార్కెటింగ్ సంచలకులు బి.రాజబాబు, సహాయ మార్కెటింగ్ సంచాలకులు, ఎఒ శ్రీనివాసరావు, సిసిఐ బయ్యర్లు జె.శర్మ, శ్రీనివాసరావు, మార్కెటింగ్ శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.




## గ్రామాల్లో వైద్యసేవలు విస్తృతం

**గుంటూరు రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడం కోసం ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ఎం.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెంలో శుక్రవారం నూతనంగా ఏర్పాటుచేసిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడం కోసం, క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడం కోసం ఈ రోజు నుంచి ట్రైల్ రన్ చేపట్టడం జరుగుతుందన్నారు. సమస్యలు ఉంటే వారిని పరిష్కరించి అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ చే ప్రారంభిస్తామన్నారు. ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానంలో వైద్యాధికారితో పాటుగా ఎంఎల్ హెచ్ పీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్, ఆరోగ్య సంచార సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఓపీ సేవలు ఉంటాయని, అనంతరం పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడి పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు, దీర్ఘకాలంగా వ్యాధిలు ఉండి కదల్లేని వారికి ఇంటి వద్దకే వెళ్లి సిబ్బంది సేవలు అందిస్తారని వివరించారు. ఇక్కడ మొత్తం 14 రకాల పరీక్షలు, 67 రకాల మందులు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. టెలి మెడిసిన్ ద్వారా గైనిక్, పీడియాట్రిక్, జనరల్ సేవలు అందించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో గుంటూరు రూరల్ మండల జడ్పీటీసీ తుమ్మల సుబ్బారావు, గ్రామ సర్పంచ్ నల్లపాటి లలితకుమారి, ఉపసర్పంచ్ మాధవి, తహసీల్దార్ కె.సాంబశివరావు, డాక్టర్ ఝాన్సీ బాయ్, సీవో ఎ.శ్రీదేవి, సూపర్‌వైజర్ భానుమతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచస్థాయి నైపుణ్య పోటీల్లో వివిఐటి విద్యార్థి ప్రాతినిధ్యం

**పెదకాకాని, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** దక్షిణ కొరియా నందు నిర్వహించిన వరల్డ్ స్కిల్స్ కాంపిటీషన్స్‌కు వివిఐటి కళాశాలకు చెందిన విద్యార్థి శీలం వోంకటరెడ్డి ,పోటీలలో ప్రాతినిధ్యం వహించి తనప్రతిభను చాటడం ద్వారా వరల్ట్ బ్యాడ్జ్ పోందాడని వివిఐటి కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. భారతదేశం నుండి వరల్డ్ స్కిల్క్ కాంపిటీషన్స్‌కు కేవలం 9మంది విద్యార్థులు ఎంపికకాగా వివిఐటి విద్యార్థి వెంకటరెడ్డి ఒకరు కావట విషేశం అన్నారు. అంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ నిర్వహించిన అన్ని పోటీలలో విజేతగా నిలవడంతో పాటు న్యూఢిల్లీలో నిర్వహించిన నేషనల్ స్కిల్స్ పోటీలలో వెండి పతకం సాధించడం ద్వారా ఈ అవకాశం లభించినదని తెలిపారు.



## అర్చకుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

### --ఏపి అర్చక సేవా సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గం ఏర్పాటు



**గుంటూరు అర్బన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకుల దీర్ఘకాలిక సమస్యలను దేవాదాయ శాఖ అధికారులు పరిష్కారం చేయాలని ఆంధ్రప్రదేశ్ అర్చక సేవా సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రొంపిచర్ల శేషాచార్యులు, జంద్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి సంయుక్తంగా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అరండల్‌పేటలోని విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఏపి అర్చక సేవా సంఘం కార్యవర్గ సమావేశాల్లో నూతన కార్యవర్గం ఏర్పాటైంది. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన శేషాచార్యులు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉన్న అర్చకుల సంక్షేమ పథకాల దరఖాస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషిచేస్తామని స్పష్టం చేశారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంద్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి మాట్లాడుతూ వంశపారంపర్య అర్చకుల హక్కుల పునరుద్ధరణలో భాగంగా జీవో 439 అమల్లో భాగంగా అర్చకులు తమ పేర్లను 43బై 10 రిజిస్టర్‌లో నమోదుచేసే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అనంతరం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన రాష్ట్ర కార్యవర్గంలో గౌరవాధ్యక్షులుగా నారాయణం వేణుగోపాల్, అధ్యక్షులుగా రొంపిచర్ల శేషాచార్యులు ,ప్రధాన కార్యదర్శిగా జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి, ఉపాధ్యక్షులుగా ఆమంచి రవికుమార్, యనమదల ఆంజనేయులు, పోగుల శివప్రసాద్, మారేపల్లి వెంకట రమణాచార్యులు, బృందావనం శ్రీనివాసాచార్యులు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బృందావనం రాధాకృష్ణమూర్తి, దీవి వెంకట శేషబాబు, కోశాధికారిగా గొట్టిపాళ్ళ కృష్ణమాచార్యులు తదితర కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘ నేతలు స్వర్ణ రాఘవేంద్రబాబు, చిట్టెల మల్లికార్జునశర్మ, రొంపిచర్ల శోభనాచల లక్ష్మీ నృసింహాచార్యులు, బృందావనం గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

## మండల్ కమీషన్ సిఫార్సులను అమలుచేయాలి



**గుంటూరు విద్య, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** మండల్ కమీషన్ 38సిఫారు ్సలను యధాతథంగా అమలుచేయాలని, కోరుతూ రాజ్యసభ సభ్యులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలోని ఓబిసి బృందం ఉపరాష్ట్రపతి జగదీఫ్ దినకర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. కేంద్రంలో ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జాతీయ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకాన్ని దేశవ్యాప్తంగా ఓబిసి విద్యార్థులకు వర్తింపచేయాలని కోరారు. చట్టసభలో ఓబిసిలకు రిజర్వేషన్ కల్పించేందుకు రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో బిసి బిల్లును ప్రవేశపెట్టాలని 18డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని భారత ఉపరాష్ట్రపతి జగదీప్ దినకర్‌కి అంజేసి వారిలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జబ్బల శ్రీనివాస్, జాతీయ ఉపాధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, జాతీయ నేతలు మెట్ట చంద్రశేఖర్, కే.మోక్షిత్, సున్నం మల్లికార్జున్, ఓం ప్రకాష్ భద్ర ఉన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

(Rule 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క నెం.3) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): శ్రీమతి కిలారు మల్లికాంబ చౌదరీ,** భర్త: జొన్నలగడ్డ శ్రీకాంత్, ఫ్లాట్ నెం.508, సూర్య ఎన్‌క్లేవ్, ఆక్స్‌ఫర్డ్ స్కూల్ దగ్గర, జనపాడు గ్రామం, పిడుగురాళ్ళ మండలం, గుంటూరు జిల్లా. **సహ-ఋణగ్రహీత: శ్రీ జొన్నలగడ్డ శ్రీకాంత్,** తండ్రి:కృష్ణమూర్తి, ఫ్లాట్ నెం.508, సూర్య ఎన్‌క్లేవ్, ఆక్స్‌ఫర్డ్ స్కూల్ దగ్గర, జనపాడు గ్రామం, పిడుగురాళ్ళ మండలం, గుంటూరు జిల్లా వారు **తేది.03-08-2022** నాటికి **రూ.26,53,370.70 పై.** (అక్షరాల ఇరవై ఆరు లక్షల యాభై మూడు వేల మూడు వందల డబ్బై రూపాయల డబ్బై పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.04-08-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది మరియు సదరు డిమాండ్ నోటీసు చిరునామాదారు లేనందున బట్వాడా కాకుండా తిరిగి వచ్చినందున సెక్షన్ 13(2) ప్రకారం **తేది:18-08-2022న** స్థానిక దినపత్రికలలో ప్రచురించడమైనది.

ఋణగ్రహీతలు/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8&9 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.15-07-2022న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు/హామీదారులు/చట్టపరమైన వారసులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.03-08-2022** నాటికి **రూ.26,53,370.70 పై.** (అక్షరాల ఇరవై ఆరు లక్షల యాభై మూడు వేల మూడు వందల డబ్బై రూపాయల డబ్బై పైసలు మాత్రమే) + **తేది.04-08-2022** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

షెడ్యూల్ వివరములు

**సేల్ డీడ్ నెం.1410/2016, తేది:21-03-2016 ప్రకారం: షెడ్యూల్-ఎ:** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రర్ డిస్ట్రిక్ట్, పిడుగురాళ్ళ సబ్ డిస్ట్రిక్ట్, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, పిడుగురాళ్ళ రెవెన్యూ గ్రామం, అసెస్‌మెంట్ నెం.1132012314, డి.నెం.520/బి1లోని 600 చ॥గ॥ల స్థలం అందు డోర్ నెం.7-209/17తో గల స్టిల్ట్, జి+3 అంతస్తులతో కూడిన "మధు అపార్ట్‌మెంట్స్" **అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు:** నగర పంచాయితీ మేజర్ డ్రైనేజీ కాలువ, **దక్షిణం:** ఉమ్మడి పార్కింగ్ మరియు బజార్ **పడమర:** కొనకండ్ల శంకరరావు గారి స్థలం, **ఉత్తరం:** డొంక మరియు పోరంబోకు.

**షెడ్యూల్-బి:** పైన తెలిపిన షెడ్యూల్-ఎలోని అనగా మొత్తం 600 చ॥గ॥లలో 50 చ॥గ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశిత వాటాతో గల స్థలం నందు డి.నెం.520/బి1, డోర్ నెం.7-209/17తో గల "మధు అపార్ట్‌మెంట్స్" పేరున గల అపార్ట్‌మెంట్‌లో మూడవ అంతస్తులో 1770 చ॥అ॥ల పరిధిలో గల ఫ్లాట్ నెం.టి.ఎఫ్-2 మరియు 4.16 చ॥గ॥ల కార్‌పార్కింగ్, అన్ని కామన్ ఏరియాలతో మరియు అన్ని ఈజ్‌మెంట్రీ హక్కులతో గల ఆస్తి. **హద్దులు: తూర్పు:** మెట్లు మరియు లిఫ్ట్, **దక్షిణం:** కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

తేది : 21-10-2022
ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం

# ఇంటి ముంగిటకే వైద్యసేవలు

## - హెల్త్ క్లినిక్ మినీ వ్యాన్ ఆవిష్కరణ - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త:** ప్రతి పేదవానికి మెరుగైన వైద్యసేవలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం(కుటుంబ డాక్టర్ విధానం) కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ పేద



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తదితరులు

ప్రజలకు వైద్యసేవలు చేరువ కావాలనే ఉద్దేశంతోనే నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 108,104వాహనాలు ప్రవేశపెట్టడం, ఆరోగ్యశ్రీ సేవలను తెచ్చారన్నారు. నేడు వైఎస్సార్ తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అనేక వ్యాధులు ఆరోగ్యశ్రీలో కవర్ అయ్యే విధంగా చూశారన్నారు. అదే విధంగా ప్రతి రెండువేల జనాభా వున్న గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు రూపకల్పన చేశారన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో వెల్లలూరులో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా మొదటి కుటుంబ డాక్టర్ విధానం ద్వారా సేవలను ప్రారంభించడం జరిగిందన్నారు. పేద ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను పూర్తిస్థాయిలో అందించేందుకు జగన్ కృషి చేస్తున్నారన్నారు. వైద్యఆరోగ్యశాఖ రాష్ట్ర నోడల్ ఆఫీసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ విలేజ్ క్లినిక్‌ల వల్ల పేద ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. పట్టణాలకు వెళ్ళి వైద్యం చేయించుకోలేని వారికి ఈ క్లినిక్‌లు సంజీవనిలా ఉపయోగపడతాయన్నారు. ప్రతి గ్రామంలో వారానికి రెండుసార్లు వైద్యులు వెళ్ళి రోగులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఎవరైనా క్లినిక్‌కు రాలేనివారుంటే డాక్టరే వారి వద్దకు వెళ్ళి వైద్య సేవలను అందిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంతవాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం హెల్త్ క్లినిక్ మినీ వ్యాన్‌ను కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాథ్, డిఎంఅండ్‌హెచ్‌ఓ సుమయాఖాన్, మన్నవ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు డాక్టర్ కనపర్తి ఝాన్సీరాణి, సూపర్‌వైజర్ వేణు, ఎంపిడిఓ బిఎం శేషమాంబ, సర్పంచి ఇక్కుర్తి మల్లిఖార్జునరావు, ఎంపిపి భవనం పద్మలీల, ఎంపిటిసి అంబటి రాఘవయ్య, నాయకులు లంకపోతు పిచ్చిరెడ్డి, కోట శ్రీనివాసరావు, అంబటి వెంకటేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వరరావు, జాలాది యానాదిరావు, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసభ్యులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతి కోసం అలుపెరగని పోరాటం

## - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త:** ఆంధ్రుల రాజధాని అమరావతి కోసం అలుపెరగని పోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. రాజధానిగా అమరావతిని కొనసాగించాలని నాడు ఐలాండ్ సెంటర్లో నిరసన తెలియజేశారు. అప్పట్లో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌పై, నాయకులపై ప్రభుత్వం కేసులు బనాయించింది. ఈ కేసుకు సంబంధించి స్థానిక అదనపు కోర్టుకు శుక్రవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ కేసులు పెట్టడం ద్వారా అమరావతి ఉద్యమాన్ని ఆపలేరని చెప్పారు. అమరావతి రాజధానిగా కొనసాగే వరకు పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. ప్రభుత్వం మూడు రాజధానులను వెనక్కు తీసుకొని అమరావతే రాజధానిగా ప్రకటించే వరకు ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదేలేదన్నారు. ప్రజల అభీష్టానికి అనుగుణంగా తాము పోరాటం చేస్తామన్నారు. నరేంద్రకుమార్ వెంట మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, నాయకులు బొర్రు రామారావు, ఎద్దు సోంబాబు, మొవ్వా వెంకటకృష్ణ, లాడెన్ తదితరులున్నారు.



కోర్టుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, నాయకులు

# మృతుని కుటుంబానికి రూ.15లక్షలు అందజేత

**పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త:** సంగం డెయిరీలో విధులు నిర్వహిస్తూ ఇటీవల అకాల మరణం చెందిన కొమెర రాందాసు కుటుంటానికి సంగం డెయిరీ తరపున ఆర్థిక సహాయం అందజేశారు. ఉద్యోగుల సంక్షేమానికి సంగం డెయిరీ కట్టుపడి పనిచేస్తుందని సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు చెప్పారు. సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆదేశాల మేరకు రాందాసు కుటుంబానికి రూ.15,68,941 చెక్కుని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ బోర్డు డైరెక్టర్లు జి.శ్రీనివాసరావు, బి.రామారావు, వెంకట సుబ్బయ్య, డెయిరీ అధికారులు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు శ్రేయస్సు

## -కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాసరావు


**పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని సామాజిక వర్గాలకు శ్రేయస్సు కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. చేబ్రోలు



మండల పరిధిలోని పాతరెడ్డి పాలెంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా మల్లిఖార్జున ఖర్గే ఎన్నిక అవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేక ం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్దంగా వ్యవహరిస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశంలో ప్రజాస్వామ్యం పునరుద్దరణకు కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సామాన్యులకు ముఖ్యంగా దళిత, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలకు కాంగ్రెస్ ఎంతో గౌరవం ఇస్తుందన్నారు. అందుకు నిదర్శనమే జాతీయ అధ్యక్షులుగా మల్లిఖార్జున ఖర్గే ఎన్నిక అని చెప్పారు. రానున్న ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు, మేధావులు, విద్యావంతులు ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు అధ్యక్షుడు మండలినేని కోటయ్య, నాయకులు దాసరి థామస్, మేడిద నాని, కేళం పవన్‌కళ్యాణ్, దుయ్, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మిలాదున్నబీ వేడుకలు

**పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త:** పట్టణంలో మిలాదున్నబీ పర్వదినం వేడుకలను ముస్లీం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని మహమ్మదీయా మసీద్ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దివంగత షేక్ కార్పోరేషన్ ఛైర్మన్ షేక్ యాసిన్ తనయుడు షేక్ సైఫుల్లా ముఖ్య అతిథిగా పాల్గొని అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సైఫుల్లా మాట్లాడుతూ ఇలాంటి సహపంక్తి భోజనాల వల్ల మతసామరస్యం, సోదరభావం వెల్లివిరుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సంపాదించిన సొమ్ములో కొంత భాగాన్ని దాన ధర్మాలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మామ), షేక్ వలిబాషా, ఎంఎంయూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# 2023 దిపావళి నాటికి అన్ని రంగాల్లో అభివృద్ధి

**రేపల్లె, అక్టోబర్21,ప్రభాతవార్త:** పట్టణాన్ని 2023 దీపావళి నాటికి తలపెట్టిన అభివృద్ధి పనులు అన్నింటిని పూర్తి చేయడం జరుగుతుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ తెలిపారు. పట్టణంలోని పాతపట్నంలోని పెద్ద మసీదు వద్ద నుంచి అంకమ్మ చెట్టువరకు నిర్మించినసీసి రహదారిని శుక్రవారం ఆయనప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకమ్మ చెట్టు వద్దనుంచి పెటేరు రోడ్డు అరవపల్లి రహదారులను అభివృద్ధి చేసేందుకు దీపావళి పండుగ తరువాత ప్రారంబించటంజరుగుతుందన్నారు. ఈ మూడు రహదారులకు రూ.5 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. పట్టణంలోని అంబేద్కర్ భవన నిర్మాణానికి టెంటర్లు పిలవడం జరిగిందన్నారు. ఇండోర్ స్టేడియంకు రూ.కోటిమంజూరు అయ్యాయన్నారు. పెనుమూడి రోడ్డులోని రాణి గారిసత్రం భవనం పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. త్వరలో రైతు బజారు పనులు ప్రారంబమవుతాయన్నారు. సాయిబాబా దేవాలయం పక్కన ఉన్న కూరగాయల మార్కెట్ వద్ద షాపింగ్ కాంప్లెక ఏర్పాటు చేయనున్నామన్నారు. ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాల పనులుజరుగుతున్నాయన్నారు. బాపట్ల జిల్లాగా ఏర్పడినతరువాత రేపల్లె రెవిన్యూ డివిజన్ రావడంతో వచ్చే దీపావళి నాటికి అబివద్ధి పనులన్ని పూర్తి చేసి రేపల్లెను మోడల్ పట్టనంగా తీర్చిదిద్దుతానన్నారు. ఎంతో కాలంగా పెడ్డింగ్‌లో ఉన్న ఓల్డ్ టౌన్ రహదాని అభివృద్ధి పనులు పూఇర్త చేసి ప్రారంబించడం జరిగిందని అప్రాంతమంతా కొత్తరేపల్లే గా మారిందన్నారు. ఈ కార యరకమంలో మాజిశాసనసభ్యులు దేవినేని మల్లికార్జునరావు ,మున్సిపల్ ఛైర్మన్ కట్టమంగా సుబ్బారావు, ఆర్‌డివో పార్ధసారది, మున్సిపల్‌కమీషన్ డి.విజయసారది, వైస్ ఛైర్మన్ జి.ప్రశాంత్‌కుమార్, గుప్తా, వైసిపి కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, నాయకులు అల్లంశెట్టి శ్రీనివాసరావు, నాగరాజు, లక్ష్మివాసు, కౌన్సిలర్‌లు, వైసిపినాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



# నాటుసారా తయారి దారులకు నగదు చెక్కులు పంపిణీ

**బాపట్ల, ఆక్టోబర్21, ప్రభాతవార్త:** నాటుసారా తయారి జీవనాధారంగా జీవిస్తున్న తయారి దారులకు ప్రత్యామ్నాయంగా జీవనాధారం కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. స్థానికస్పందన సమావేశపు మందిరంలో నాటుసారా తయారి జీవనాదారంగా బ్రతుకున్నకుటుంబాలకు ప్రత్యామ్నాయం జీవనాదారం కోసం రూ.68లక్షల70వేలు నగుదు చెక్కును జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లాఎస్పీ వకుల్ జిందాల్ లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకష్ణన్ మాట్లాడుతూ సమాజంలోజీవించడానికికొందరు నాటుసారా నే జీవనాధారంగా



ఎంచుకునిజీవినంసాగిస్తున్నారన్నారు. పోలీసులు వారిని అరెస్టు చేసి జైలుకు పంపించినా తిరిగి మరళా అదే వృత్తిని కోనసాగిస్తున్నారన్నారు. వారికి ప్రత్యామ్నాయంగా జీవనాధారం చూపిస్తే జిల్లాలో నాటుసారా సమూలంగా నిర్మూలించవచ్చునని జిల్లాఎస్పీ వకుల్ జిందాల్ అలోచనలో బాగంగా ప్రభుత్వం అధికారులతో సమావేశం నిర్వహించి నాటు సారా జీవనాదారంగా జీవిస్తున్న కుటుంబాల్లో పరివర్తన తీసుకువచ్చి వారి నాటు సారా జోలికి వెల్లకుండా వారి కుటుంబాలు జీవించడానికి ప్రత్యామ్నాయ ఉపాధిని కలి ్పస్తున్నామన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడం కోసం జిల్లాలోని డిఆర్‌డిఏ, మెప్మా, ఫిషరీస్, పరిశ్రమలు, కార్మికశాఖ, బ్యాంకుల సహాయంతో నగదును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నగదు ద్వారా వారు ప్రత్మామ్నాయ ఉపాధి అయిన డైరిఫామ్, కిరాణా దుకానాలు, హోటల్లు, అటో, గోర్రోలు మేకలు, పెంచటం వంటి పనులు చేసుకోవచ్చునన్నారు. అదే విధంగా ఆరుగురికి పరిశ్రమల్లో ఉపాధి కల్పించామన్నారు. ఈ ప్రత్యామ్నాయ ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలని అమె కోరారు. అలా కాదని మరళా నాటుసారా జోలికివెలితే కఠినచర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ప్రభుత్వం నిషేదిత నాటుసారా తాగి ఎంతో మంది వారి ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారన్నారు. నాటుసారా ను సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో నాటుసారాతయారిస్థావరాలపై విస్తృతంగా దాడులు నిర్వహించామన్నారు. నాటు సారా తయారిదారులను అరెస్టు చేసి జైలుకు తరలించామన్నారు. వారిపై పిడియాక్టు ఉపయోగించి రాజమండ్రి సెంట్రల జైలుకు కూడా తరలించడంజరిగిందని ఆయన తెలిపారు. నాటుసారానే జీవనాధారంగా జీవిస్తున్న కుటుంబాలకు ప్రత్యామ్నాయం లేకపోవడంతో తిరిగి అదే వృత్తిలో కొనసాగుతున్నారన్నారు. అటువంటి కుంటుంబాల్లో మార్పు రావడం కోసం జిల్లా కలెక్టర్ సహాకారంతో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మరళా నాటు సారా జోలికి వెల్లకుండా ప్రత్యామ్నాయ జివనాదారం కలి ్పంచడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జాయింట కలెక్టర్ కె.శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విచారణ పేరుతో కాలయాపన

**కర్లపాలెం,, ఆక్టోబర్21, ప్రభాతవార్త:** కర్లపాలెం మండలంలోని అవినీతికి పాల ్పడిన ఫీల్డ్ అసిస్టేంట్ పై స్పందనలో అనేక పిర్యాదులు వెల్లాయి, దీనిపై విచారణ చెపట్టిన ఉపాధి హామీ శాఖ అధికారులు కొన్ని నెలలు గడుస్తున్నా అతనిపై చర్యలు తీసుకోవడంలో విఫలమైయ్యారని గురువారం జరగిన మండల సర్వసభ్యసమావేశంలో పలువురు సభ్యులు ఉపాధి హామీ సిబ్బంది నిలదీసారు. వివరాల్లోకి వెలితే కర్లపాలెం మండలం నర్రావారిపాలెం పంచాయితిలో ఫీల్డ్‌అసిస్టేంట్‌గా విదులు నిర్వహిస్తున్న మరకాస్వామిరాజు, గ్రామస్దులకు ఎవ్వరికి పని పెట్టకుండా కేవలం తన కుటుంబీకులకు మాత్రమే పనిపెట్టి అక్రమంగా నిధులు విత్‌డ్రా చేశాడని పంచాయితిలో ఉన్న ఎస్సీ, ఎస్టీలకు పని కల్పించడం లేదని అతనిపై జిల్లా కలెక్టర్‌కు కొన్ని నెలల క్రితమే స్పందనలో పిర్యాదు చేశారు ,దీనిపై విచారణాధికారి గా అసిస్టేంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను నియమించారు. విచారణ చేసిన అధికారులు అరోపణలు అన్ని నిజమని నిరూపిత మయ్యాయని అతనిపై చర్యలకు సిపార్సు చేశారు. అయితే కొన్ని నెలలు గడుస్తున్నా అతని పై చర్యలు తీసుకోక పోగా ఇంకా కాలయాపన చేయడం పై గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి గ్రామంలో నూతన పనులు గుర్తించలేదని రాబోయే రోజుల్లో కూడా అందరికి ఉపాధి హామీ పని దోరకటం కష్టమేనని గ్రామస్తులు వాపోతున్నారు. దీనిపై ఏపివో కిషోర్‌ను వివరణ కోరగా అతనిపై విచారణ జరిపామని చర్యలకు జిల్లా కలెక్టర్‌కు సిఫార్సు చేయడంజరిగిందన్నారు. అతని మీద ఆరోపణలు వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు అతని వేతనాన్ని కూడా నిలిపివేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్‌కు నివేధిక సమర్పించామని తాము కూడా జిల్లా కలెక్టర్ తీసుకునే చర్యల కోసం ఎదురు చూస్తున్నామన్నారు.

# నాటుసారా తయారి దారులకు ప్రత్యామ్నాయ జీవనాధారం కోసం రూ.68,70వేలు నగదు చెక్కులు పంపిణీ

**బాపట్ల, ఆక్టోబర్21, ప్రభాతవార్త:** నాటుసారా తయారి జీవనాధారంగా జీవిస్తున్న తయారి దారుల కు ప్రత్యామ్నాయంగా జీవనాధారం కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. స్థానికస్పందన సమావేశపు మందిరంలో నాటుసారా తయారి జీవనాదారంగా బ్రతుకున్నకుటుంబాలకు ప్రత్యామ్నాయం జీవనాదారం కోసం రూ.68లక్షల70వేలు నగుదు చెక్కును జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లాఎస్పీ వకుల్ జిందాల్ లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకష్ణన్ మాట్లాడుతూ సమాజంలోజీవించడానికికొందరు నాటుసారా నే జీవనాధారంగా ఎంచుకునిజీవినంసాగిస్తున్నారన్నారు. పోలీసులు వారిని అరెస్టు చేసి జైలుకు పంపించినా తిరిగి మరళా అదే వృత్తిని కోనసాగిస్తున్నారన్నారు. వారికి ప్రత్యామ్నాయంగా జీవనాధారం చూపిస్తే జిల్లాలో నాటుసారా సమూలంగా నిర్మూలించవచ్చునని జిల్లాఎస్పీ వకుల్ జిందాల్ అలోచనలో బాగంగా ప్రభుత్వం అధికారులతో సమావేశం నిర్వహించి నాటు సారా జీవనాదారంగా జీవిస్తున్న కుటుంబాల్లో పరివర్తన తీసుకువచ్చి వారి నాటు సారా జోలికి వెల్లకుండా వారి కుటుంబాలు జీవించడానికి ప్రత్యామ్నాయ ఉపాధిని కలి ్పస్తున్నామన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడం కోసం జిల్లాలోని డిఆర్‌డిఏ, మెప్మా, ఫిషరీస్, పరిశ్రమలు, కార్మికశాఖ, బ్యాంకుల సహాయంతో నగదును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నగదు ద్వారా వారు ప్రత్మామ్నాయ ఉపాధి అయిన డైరిఫామ్, కిరాణా దుకానాలు, హోటల్లు, అటో, గోర్రోలు మేకలు, పెంచటం వంటి పనులు చేసుకోవచ్చునన్నారు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ప్రభుత్వం నిషేదిత నాటుసారా తాగి ఎంతో మంది వారి ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారన్నారు. నాటుసారా ను సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో నాటుసారాతయారిస్థావరాలపై విస్తృతంగా దాడులు నిర్వహించామన్నారు. నాటు సారా తయారిదారులను అరెస్టు చేసి జైలుకు తరలించామన్నారు.. నాటుసారానే జీవనాధారంగా జీవిస్తున్న కుటుంబాలకు ప్రత్యామ్నాయం లేకపోవడంతో తిరిగి అదే వృత్తిలో కొనసాగుతున్నారన్నారు. అటువంటి కుంటుంబాల్లో మార్పు రావడం కోసం జిల్లా కలెక్టర్ సహాకారంతో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మరళా నాటు సారా జోలికి వెల్లకుండా ప్రత్యామ్నాయ జివనాదారం కలి ్పంచడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జాయింట కలెక్టర్ కె.శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయశాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త:** రైతులు వ్యవసాయశాఖ ద్వారా అందిస్తున్న సేవలను, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎడిఎ సిహెచ్ తిరుమలాదేవి కోరారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం, మునిపల్లె, పెదపాలెం, దొప్పలపూడి, మన్నవ, సీతారాంపురం గ్రామాల్లో శుక్రవారం ఆమె పర్యటించారు. పంట నమోదు, ఈకెవైసీకి సంబంధించిన రికార్డులను ఆమె పర్యటించారు. రైతులు వ్యవసాయశాఖ సేవలు పొందాలంటే తప్పని సరిగా పంట నమోదు, ఈకెవైసీ చేయించుకోవాల్సిందేనన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను నాణ్యమైతతో అందిస్తున్నామన్నారు. రైతుల ముంగిటకు సేవలు అందించడమే ధ్యేయంగా ఆర్బీకేలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎడిఎ వెంట మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, ఆయా గ్రామాల అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# 25న దేవాలయం మూసివేత

పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త: ఈ నెల 25వ తేదీన సూర్యగ్రహణం సందర్భంగా పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయాన్ని ఉదయం 6.30గంటల నుంచి మూసివేయడం జరుగుతుందని కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ తెలిపారు. తిరిగి 26వ తేదీ బుధవారం శుద్ధి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించడం జరుగుతుందన్నారు.

# 27న చేపల చెరువు వేలం పాట

**పొన్నూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త:** చుండూరు మండల పరిధి మోదుకూరు గ్రామంలో ఉన్న అన్నపరెడ్డి వీరారెడ్డి ధర్మ చెరువుకు సంబంధించిన 2022 నవంబరు 13వ తేదీ నుంచి 2024 నవంబరు 12వ తేదీ వరకు రెండు సంవత్సరాలు చేపలు పెంచుకొని పట్టుకొనేందుకు హక్కుల కోసం 27న వేలం పాటలు నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఈ వేలం పాటలు చెన్నకేశవస్వామి దేవాలయం జరుగుతాయని చెప్పారు. పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించటానికి చర్యలు తీసుకోవాలి

## -రాష్ట్ర వైద్యకుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ జె నివాస్

**చెరుకుపల్లి, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించటానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్యకుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ జె నివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆళ్ళవారిపాలెం గ్రామసచివాలయాన్ని కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. విలేజ్ హెల్త్ సెంటర్లో రోగులకు అందించిన సేవలను యాప్‌లో పొందుపరచాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, గర్భిణీలకు రక్తహీనతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయకృష్ణన్ రక్త పరీక్షను చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, రేపల్లె ఆర్‌డిఓ పార్థసారధి, తహాశీల్దార్ ప్రశాంతి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, కనగాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.



ఆళ్ళవారిపాలెం గ్రామ సచివాలయంలోని విలేజ్ హెల్త్ సెంటర్లో రక్త పరీక్ష

# టీచింగ్ ఎట్ రైట్ లెవల్ శిక్షణ ఉపాధ్యాయులకు ఉపయోగకరం

నిజాంపట్నం, అక్టోబరు 21, ప్రభాతవార్త: టీచింగ్ ఎట్ రైట్ లెవల్ శిక్షణ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కోర్సు డైరెక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక జడ్‌పి ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో భాగంగా టీచింగ్ ఎట్ రైట్ లెవల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ విధంగా బోధిస్తే విద్యార్థులకు అవగాహన కలుగుతుందో ఉపాధ్యాయులు తెలుసుకుని ఆ పద్దతిలో బోధన చేస్తే ఉత్తమ ఫలితాలు పొందవచ్చన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించటం వల్ల భవిష్యత్‌లో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు దోహదపడుతుందన్నారు. ఉపాధ్యాయుల్లో బోధన నైపుణ్యం మరింత మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిలు డి హరిబాబు, సిఆర్‌పి సులోచన తదతరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్ పాలన

**అమృతలూరు, అక్టోబరు 21, ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్ పాలన సాగిస్తున్నారని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. శుక్రవారం



మండలంలోని కూచిపూడిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైనవారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయాలేదా అని తెలుసుకోవటంతోపాటు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేందుకు గడప గడపకు కార్యక్రమంద్వారా కృషి చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో సిఎం జగన్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్, మండల పార్టీ కన్వీనర్ యలవర్తి సురేష్, సర్పంచ్ కొండముది శ్యామల, ఎంపిటిసి కూచిపూడి సుమలత, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, పార్టీ నాయకులు గాజులవర్తి బెన్హర్, సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు పాల్గొన్నారు.

# పోలీస్ అమర వీరుల సేవలు వెలకట్టలేనివి

**అమృతలూరు, అక్టోబరు 21, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో అశువులుబాసిన పోలీస్ అమర వీరుల సేవలు వెలకట్టలేనివని ఎస్‌ఐ అనిల్ కుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అమృతలూరు మెయిన్‌రోడ్‌లో పోలీస్ సిబ్బంది ఘనంగా ర్యాలీ నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించారు.



# వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం పేదలపాలిట వరం

: మంత్రి విడదల రజనీ

**చిలకలూరిపేట, అక్టోబరు21,ప్రభాతవార్త:** వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం రాష్ట్రంలో పేదలపాలిట వరంలా మారిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో మేదరబజార్, శారదా హైస్కూల్ రోడ్, పట్టలబజార్‌లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఇంటింటికి తిరుగుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు తెలియచేసే బుక్‌లెట్స్‌ను గృహ యజమానులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు పేద, బడుగు, బలహీన వర్గాల ఆర్ధిక చేయూతను కల్పించాయన్నారు. అదేవిధంగా అన్ని వర్గాల ప్రజలకు జగనన్న ఆర్ధికంగా చేయూత నిస్తున్నాడని మంత్రి వివరించారు. పేద ప్రజలకు అన్ని విధాల అండదండలుగా ఉంటున్న జగనన్నకు రానున్న కాలంలో అండగా నిలవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, ముస్లిం మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, వార్డు కౌన్సిలర్ సైదాబి, మాజీ కౌన్సిలర్ సాపా సైదావలి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాధం, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, వైసిపి నాయకులు తోట బ్రహ్మస్వాములు, బేరింగ్ మౌలాలి, వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



18వ వార్డులో గడప గడప కార్యక్రమంలో మహిళకు బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి విడదల రజిని

# చిరుమామిళ్లలో ఘనంగా నడికట్టు రామిరెడ్డి జన్మదిన వేడుకలు

**నాదెండ్ల, అక్టోబరు21,ప్రభాతవార్త:** గోల్కొండ గ్రూప్ సంస్థల ఛైర్మన్, చిరుమామిళ్ల గ్రామ అభివృద్ధి ప్రధాత నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రామిరెడ్డి మోడల్ స్కూల్ ఛైర్మన్ నడికట్టు రామిరెడ్డి 83వ జన్నదిన వేడుకలను చిరుమామిళ్ల గ్రామంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నడికట్టు రామిరెడ్డి ఎర్పాటుచేసిన పాఠశాలలకు చెందిన విద్యార్దిని, విద్యార్దుల మద్య ఆయన పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్దులందరూ నడికట్టు రామిరెడ్డికి పుష్పగుచ్చాలు ఇచ్చి రామిరెడ్డి నుంచి ఆశీర్వచనాలు పొందారు. అదేవిధంగా పాఠశాలలలో పనిచేసున్న ఉపాధ్యాయులంతా పుట్టినరోజు శుబాకాంక్షలు తెలియచేశారు. చిరుమామిళ్ల సొసైటి ఛైర్మన్ సింగారెడ్డి కోటిరెడ్డి, చిరుమామిళ్ల గ్రామ సర్పంచ్ సింగారెడ్డి లక్ష్మి, నాదెండ్ల మండలంలో పనిచేస్తున్న వివిధ దినపత్రికల పాత్రికేయుల బృందం నడికట్టు రామిరెడ్డిని కలిసి పుట్టినరోజు శుబాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా జిల్లా, రా ష్ట్ర స్దాయి అధికారులు చిరుమామిళ్ల వచ్చి రామిరెడ్డిని సత క్కరించి పుట్టినరోజు శుబాకాంక్షలు తెలియచేశారు. పాఠశాలలలో రామిరెడ్డి పుట్టినరోజు వేడుకలను విద్యార్దిని, విద్యార్దులు పండుగలా నిర్వహించారు.



గోల్కొండ గ్రూప్స్ ఛైర్మన్ నడికట్టు రామిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా అభినందనలు తెలుపుతున్న ఉపాధ్యాయులు, నాయకులు

# పసుమర్రులో జగనన్న కాలనీ నిర్మాణ పనులను పరిశీలన

**చిలకలూరిపేట, అక్టోబరు21,ప్రభాతవార్త:** పసుమర్రులో జగనన్న కాలనీ నిర్మాణ పనులను శుక్రవారం చిలకలూరిపేట మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, హౌసింగ్ డిఈ వెంకట్రావు, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ అధికారులను కోరారు.




# ఆటోనగర్‌లో జంగిల్ క్లియరెన్స్ పనులను పరిశీలన

**చిలకలూరిపేట, అక్టోబరు21,ప్రభాతవార్త:** మండలంలోని పోతవరం గ్రామం వద్ద ఎర్పాటు చేసిన ఆటోనగర్‌లో జంగిల్ క్లియరెన్స్ పనులను శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని పరిశీలించారు. ఆటోనగర్‌ను పూర్తిస్దాయిలో అభివృద్ధి చేయటానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని కంకణం కట్టుకున్నారని ఛైర్మన్ తెలిపారు. దీనిలో భాగంగా అభివృద్ధి పనులను విస్తృత స్దాయిలో చేపట్టేందుకు కావలసిన అడ్డంకులను తొలగిస్తున్నారు. కార్యక్రమంలో 29వ వార్డు కౌన్సిలర్ యూసఫ్ ఆలి, కో ఆప్షన్ సభ్యుడు భక్షు మేస్త్రి పాల్గొన్నారు.



# గ్రామాల్లో రీసర్వే పనుల పరిశీలన

**నాదెండ్ల, అక్టోబరు21,ప్రభాతవార్త:** మండలంలోని పలు గ్రామాలకు సంబందించిన రీసర్వే పనులకు సంబందించి డేటా ఎంట్రి కార్యక్రమాన్ని గణపరవం సిఆర్ కళాశాలలో నిర్వహిస్తున్నారు. కాగా శుక్రవారం ఆ పనులను పులిచింతల స్పెషల్ డిప్యూటి కలెక్టర్, నరసరావుపేట ఆర్‌టిఒ శేషిరెడ్డి పరిశీలించారు. ముఖ్యంగా చిరుమామిళ్ల, సంకురాత్రిపాడు, చందవరం గ్రామాలకు సంబందించిన రీ సర్వే పనుల రికార్డులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల తహసిల్దార్ ఎవి రమణ, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్‌కె హాస్పిటల్‌లో చైతన్య టెక్నో పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

**చిలకలూరిపేటటౌన్, అక్టోబరు21,ప్రభాతవార్త:** పట్టణంలోని చైతన్య టెక్నో పాఠశాలలో శుక్రవారం స్దానిక ఆర్‌కె హస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఆర్‌కె హస్పటల్ ఆధినేత డాక్టర్ చాపలమడుగు రామకృష్ణ, వారి వైద్యబృందం విద్యార్దిని, విద్యార్దులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడతూ విద్యార్దులందరూ ప్రతిరోజు బలమైన ఆహారాన్ని తీసుకోవాలని తెలియచేశారు. అదేవిధంగా ఆహారపు అలవాట్లపై అవగాహన, సూచనలు చేశారు. ప్రస్దుతం పెరుగుతున్న విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ పట్ల విద్యార్దులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైతన్య విద్యాసంస్దలె ఎజియం అంజయ్య, ఆర్ఐ అప్పాజి, ప్రిన్సిపల్ సంధ్య, డీన్ వీరాంజనేయులు, ఆర్‌కె హస్పటల్ సిబ్బంది, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్దిని, విద్యార్దులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# పోలీస్ అమరవీరుల దినోత్సవం

**నరసరావుపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జిల్లా క్రీడా మైదానంలో అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించారు. సభలో జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, జేసి శ్యామ్‌ప్రసాద్, అడిషనల్ ఎస్పీ బిందుమాధవ్ పాల్గొని మాట్లాడారు. పోలీస్ అమరవీరులను స్మరించుకునే రోజుకు మహోన్నత చరిత్ర ఉందన్నారు. 1959 అక్టోబర్ 21న సరిగ్గా 63 ఏళ్ళ కిందట భారత్ - టిబెట్ సరిహద్దుల్లో భారత్‌కు చెందిన కేంద్ర రిజర్వ్ పోలీసులు విధుల్లో ఉన్నారని తెలిపారు. విపరీతమైన చలిలో పది మంది సిఆర్‌పిఎఫ్ పోలీసులు ఉండగా చైనా సైనికులు భారీ సంఖ్యలో మనదేశ సరిహద్దులోకి వచ్చారన్నారు. వారిని ఈ పది మంది పోలీసులు ధైర్యంగా ఎదిరించి చివరి రక్తపు బొట్టు వరకు పోరాడారని, దేశం కోసం ప్రాణాలు అర్పించారన్నారు. అన్ని రాష్ట్రాల పోలీస్ ఉన్నతాధికారులు ఈ రోజుని గుర్తుంచుకొని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. అమరవీరుల స్థూపం వద్ద ఈ సందర్భంగా పుష్పగుచ్చాలతో నివాళులర్పించారు. కొద్ది నిమిషాలు మౌనం పాటించారు. పోలీస్ కుటుంబాలను గౌరవిస్తూ పల్నాడు జిల్లా పోలీస్‌శాఖ తరపున జ్ఞాపికలను అందజేశారు. స్మృతిపరేడ్ అనంతరం అమరవీరుల త్యాగాలను ప్రజలకు తెలిపేందుకు ర్యాలీని ప్రారంభించారు. స్టేడియం నుండి మల్లమ్మసెంటర్ వరకు ర్యాలీ జరిగింది. అమర్‌రహే పోలీస్ అమరవీరులు అంటూ నినాదాలు చేశారు.



కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ, కలెక్టర్, ఎమ్మెల్యే, జేసి

# మాతాశ్రీ హాస్పటల్స్‌లో వార్షికోత్సవ వేడుకలు

**నరసరావుపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** మాతాశ్రీ హాస్పటల్స్‌లో ప్రథమ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఛైర్మన్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి, డాక్టర్ ప్రియాంక, మాజీ కౌన్సిలర్ వేలూరి సుబ్బారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఛైర్మన్ డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైద్యశాలలో అందుతున్న వివిధ వైద్యసేవల గురించి వివరించారు. గాల్‌బేడర్‌లో రాళ్ళు, 24 గంటల కడుపు నొప్పి, గర్భసంచి ఆపరేషన్‌కు సంబంధించి ల్యాప్రోస్కోపి విధానంలో సర్జరీలు నిర్వహిస్తామన్నారు. కడుపులో మంట, గ్యాస్‌ట్రబుల్, ఆకలి లేకపోవడం వంటి సమస్యలకు గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఎండోస్కోపి వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. రక్తం విరోచనాలకు పలనోస్కోపి, పైల్స్‌కు సంబంధించి థైరాయిడ్, రొమ్ములో గడ్డలు, వరబిజం, శరీరంపై వచ్చే అన్ని రకాల గడ్డలకు జనరల్ సర్జరీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదే విధంగా కిడ్నీలో రాళ్ళ సమస్యలకు ఎండోన్యూరాలజీ వంటి సేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు. జనరల్ మెడిసిన్ విభాగంలోనూ డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో జ్వరాలు, విష జ్వరాలు, బిపి, షుగర్, థైరాయిడ్, కడుపు నొప్పి, దగ్గు, ఆయాసం, పాముకాటు, పాయిజన్ కేసులకు అత్యవసర వైద్యసేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని ఛైర్మన్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి తెలియజేశారు.



# అధికారులతో తహశీల్దార్ సమావేశం

**నకరికల్లు, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం విఆర్ఓలు, సచివాలయ సిబ్బందితో తహశీల్దార్ సురేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఈక్రాఫ్ బుకింగ్, ఫార్మర్ ఇకెవైసిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైస్ కార్డు దరఖాస్తుల పరిష్కారం వేగంగా నిర్వహించాలన్నారు. గ్రామాలలో నీటితీరువా వసూళ్ళను వేగవంతం చేయాలన్నారు. మ్యూటేషన్ దరఖాస్తులు పరిష్కారం చేయాలన్నారు. ఓటర్ గుర్తింపు కార్డులకు ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. సిసిఆర్‌సి కార్డు మంజూరు చేయడం గురించి చర్చించారు. అదే విధంగా గ్రామ రెవిన్యూ అధికారులకు తహశీల్దార్ సురేష్ పలు సూచనలు చేశారు.



# టిడిపి కార్యాలయంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం

**నరసరావుపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారం పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం చట్టాన్ని అమలు చేస్తుంది పోలీసులేనని తెలిపారు. రాజ్యాంగ హక్కులను కాపాడాల్సిన బాధ్యత పోలీస్‌శాఖపై ఉందన్నారు. పోలీస్ వృత్తి అనేక ఒత్తిళ్ళతో కూడుకుందన్నారు. వృత్తి ధర్మం కోసం కుటుంబాలను లెక్క చేయకుండా పోలీసులు పని చేస్తున్నారని తెలిపారు. కర్తవ్య నిర్వహణలో కొందరు ప్రాణాలను సైతం కోల్పోతున్నారన్నారు. అమరుల కుటుంబాలను అందరూ గౌరవించుకోవాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లపాటి రాము, కొల్లి బ్రహ్మయ్య, కోటిసుబ్బారావు, వెంకటేశ్వరరెడ్డి, మీరావలి తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రాజీనామా చేయాలి

**నరసరావుపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాజీనామా చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు శుక్రవారం డిమాండ్ చేశారు. విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బాబాయి వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో రాష్ట్ర ప్రభుత్వ తీరును కోర్టు తప్పు బట్టిందన్నారు. దీనికి ప్రభుత్వం ఏం సమాధానం చెప్తుందన్నారు. ఏపి ప్రభుత్వమే కేసును నీరుగార్చేందుకు ప్రయత్నం చేస్తుందని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ కేసులో ఎన్నికల్లో లబ్ది పొందేందుకు వారు ప్రయత్నించారని తెలిపారు. వారి సొంత పత్రికలలో ఈ కేసు గురించి తప్పుగా ప్రచురించారని తెలిపారు. ఇప్పటికైనా జగన్ బాబాయి కేసును సక్రమంగా విచారణ జరపాలన్నారు. స్వయంగా వారి బాబాయి కూతురు సునీత సుప్రీం కోర్టుకు వెళ్ళి మరో రాష్ట్రానికి కేసును బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. హత్య కేసులో 50 కోర్టులకు పైగా చేతులు మారాయన్నారు. హత్య జరిగిన సమయంలో అక్కడకు వెళ్ళిన పోలీసులకు ప్రమోషన్లు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ హత్యను చిత్తశుద్దితో విచారణ చేయాలని జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు డిమాండ్ చేశారు.

# టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన రాజ్యలక్ష్మికి రూ.10వేలు నగదు పురస్కారం

**నాదెండ్ల, అక్టోబరు21,ప్రభాతవార్త:** విద్య సంస్కారాన్ని నేర్పుతుందని జ్ఞానేశ్వర ఫౌండేషన్ అధినేత జాన్‌సైదా అన్నారు. శుక్రవారం మండలంలోని సంకురాత్రిపాడు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన రాజ్యలక్ష్మికి పై చదువుల కోసం రూ10వేల నగదు పురస్కారాన్ని జాన్‌సైదా అందచేశారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల మాజీ యంపిపి కంజుల వీరారెడ్డి, మండల వైసిపి అధ్యక్షుడు గొంటు శ్రీనివాసరెడ్డి , 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొనా న్నరు.



# సిఆర్ కళాశాలలో చుండి సుబ్బారావు 7వ వర్ధంతి

**నాదెండ్ల, అక్టోబరు21,ప్రభాతవార్త:** చుండి రంగనాయకులు కళాశాల పాలకవర్గం మాజీ అధ్యక్షులు చుండి సుబ్బారావు 7వ వర్దంతి కార్యక్రమాన్ని సిఆర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాలలో ఉన్న చుండి సుబ్బారావు విగ్రహనికి కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు చుండి వేణుగోపాల్, చుండి విజయసారథులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ మానం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ చెన్నుపాటి చైతన్య, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీరాజ్యం, అన్ని కళాశాలల అధ్యాపక బృందం, విద్యార్దిని, విద్యార్దులు పాల్గొని నివాళులు అర్పించారు.

# వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు

**చిలకలూరిపేటటౌన్, అక్టోబరు21,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి, బోయలను ఇతర సామాజిక వర్గీయులను ఎస్‌టి జాబితాలో చేర్చవద్దంటూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్‌టిలను అభివృద్ది చేయాలిసిందిపోయి, రాజ్యాంగబద్దంగా ఉన్నటువంటి 6శాతం రిజర్వేషన్‌లను తీసివేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనుకకి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం నియమించిన కమిటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వినతిపత్రాన్ని డిటి రవికుమార్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు బి శ్రీనునాయక్, సంఘాల నాయకులు పి.శ్రీనివాసరావు, పి శివశ్రీను, డి డేవిడ్, బి రాంబాబునాయక్, యం తిరుపతిరావు, డి గోపికృష్ణ, యం సాంబయ్య, డి శివకోటయ్య, పి నారాయణ, టి ఎడుకొండలు, కె శ్రీను పాల్గొన్నారు.



# మల్లిఖార్జున ఖర్గేకు సాలిడారిటి కమిటీ అభినందన

**చిలకలూరిపేట, అక్టోబరు21,ప్రభాతవార్త:** అఖిలబారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన దళిత వర్గానికి చెందిన సీనియర్‌నేత మల్లిఖార్జున ఖర్గే ఎన్నిక కావటం పట్ల ఇండియన్ సాలిడారిటి కమిటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డంపాల్ విజయకుమార్ శుక్రవారం అభినందనలు తెలియచేశారు. కాంగ్రెస్ పార్టీ 135 సంవత్సరాల చరిత్రలో దళితులు, ముస్లింలు, బలహీనవర్గాలకు చెందిన కొంతమందికి ఎఐసిసి అధ్యక్షులుగా పనిచేసే అదృష్టం దక్కిందని గడ్డంపాల్ తెలిపారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున ఖర్గేకు విజయకుమార్ ఫోన్‌చేసి అభినందనలు తెలియచేశారు.

# జూనియర్ సివిల్ కోర్టును సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయయూర్తి పార్ధసారధి

**చిలకలూరిపేట, అక్టోబరు21,ప్రభాతవార్త:** చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌కోర్టును శుక్రవారం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పార్దసారధి సందర్శించారు. ఈ సందర్భంగా కోర్టు భవనంలో గల సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కోర్టు ప్రాంగణమంతా కలియతిరిగారు. అడిషనల్ జూనియర్ సివిల్ కోర్ట్ కార్యకలాపాలు మున్సిపల్ బిల్డింగ్‌లో నిర్వహిస్తున్నందున అందులో సరిఅయిన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి, నూతన భవనాన్ని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రాంగణంలో నిర్మించటానికి కావలసిన వివరాలను పరిశీలించారు. వీటిపై జూనియర్ సివిల్ జడ్జి సత్యలక్ష్మి ప్రసన్న జిల్లా జడ్జి పార్దసారధికి వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు, కోర్టు సిబ్బంది, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.



# ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రారంభం

**యడ్లపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని సచివాలయం వద్ద శుక్రవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పుల్లగూర ప్రభావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలన్నారు. స్దానిక మండల వైద్యులు అర్ గోపీనాయక్ వివరిస్తూ అర్హులైన కమ్యూనిటీ హెల్త్ అధికారి అధ్వర్యంలో 14రకాల వ్యాధి నిర్దారణ పరీక్షలు, 68రకాల మందులను గ్రామ ప్రజలకు ఉచితంగా అందించుట జరుగుతుందని తెలిపారు. అలాగే మధ్యాహ్నం నుండి కదలలేని పరిస్తితుల్లో ఉన్న రోగులను గుర్తించి వారి ఇంటికి వెళ్లి వారిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేయటం జరుగుతుందని, ఇందులో 72మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందించటం జరిగిందని, అదేవిధంగా కదలలేని నలుగురు రోగులను పరీక్షించి వారికి కావల్సిన మందులు అందజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీ సభ్యులు పి రాజేశ్వరీ, పి రాజేష్, పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వైద్యులు బాలాజీ, అరోగ్య పర్యవేక్షకులు వి రాజశేఖర్, ఎన్ పెర్సి మరియు వైద్యసిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో ర్యాలీ

**నరసరావుపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం.ఆర్.శేషగిరిరావు ఈ సందర్భంగా విద్యార్ధులు, అధ్యాపకుల గురించి మాట్లాడారు. శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు చేసే కృషి మరువలేనిదన్నారు. అమరవీరులను తీసుకురాలేము కాని వారు చేసిన సేవలను మాత్రం స్మరించుకుందామని పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా నిద్రలో ఉంటే పోలీసులు మాత్రం మెళకువతో శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై ఉంటారని తెలిపారు. ఎండ, వాన, రాత్రి, పగలు అన్న తేడా లేకుండా వారు విధులు నిర్వహిస్తారని తెలిపారు. వారి త్యాగానికి అందరూ గౌరవించాలని ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరి రావు తెలిపారు. ర్యాలీలో ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మణరావు, చేగు కార్తీక్, నాగరాజు, ప్రిన్సిపాల్ ప్రసాదరావు పాల్గొన్నారు.


మహారాజశ్రీ నరసరావుపేట శ్రీ111
జిల్లా అదనపు జడ్జి వారి కోర్టులో ఓ.ఎస్.నెం.50/2017
సయ్యద్ ఫయజున్నిసా - వాది
వియస్.
సయ్యద్ మాబూషా (డైడ్) వగైరా - ప్రతివాదులు
నోటీసు
టూ,
డి5 షేక్.బషీరి
భర్త : హబీబ్ (ఆటో మెకానిక్)
కాకాని (గామం), మండలం, గుంటూరు జిల్లా
వాది పై నెంబరున మిమ్ములను చనిపోయిన 1వ ప్రతివాది అయిన మీ తండ్రి గారికి వారసురాలిగా చేర్పించమని ఎన్నిసార్లు కోర్టు ద్వారా రిజిస్టార్ పోస్ట్ ద్వారా పై దావాలో మీకు పంపినను బుద్ధిపూర్వకముగా తీసుకోననందున శ్రీ కోర్టు మీకు నోటీసును పేపర్ ప్రకటన ద్వారా పంపగలందులకు ఉత్తర్వులు ఇచ్చినందున పై కోర్టు వారి ఎదుట ది.27-10-2022న ఉదయం 10.30 నిమిషాలకు మీరు స్వయంగా కాని, అడ్వకేట్ ద్వారా కాని హాజరై అభ్యంతరములు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు పై వాజ్యమును శ్రీ కోర్టు వారు నిర్ణయించునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా 27-10-2022
ఇట్లు
గొట్టిపాటి వెంకటసుబ్రహ్మణ్యం
వాదితరపు అడ్వకేట్
అరండల్‌పేట, నరసరావుపేట,సెల్ : 8309594090

## భువనచంద్రటౌన్‌హాల్లో సంగీత విభావరి

**నరసరావుపేట, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** భువనచంద్రటౌన్‌హాల్లో ఈ నెల 23న ఇళయరాజా సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు సుషీల్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ అధినేత బి.ఆర్.సుశీల్‌కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక టౌన్‌హాల్లో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. నరసరావుపేటకు చెందిన తెలుగు సినిమా రచయిత, ప్రగతిశీల కవి, స్వాతంత్ర్య సమరయోధులు అనిశెట్టి సుబ్బారావు శతజయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పద్మవిభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, సరిగమల బ్రహ్మ ఇళయరాజా గీతాలను ఆలపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎం.పి.లావు, ఎమ్మెల్యే గోపిరెడ్డి, కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, పట్టణ, పరిసర ప్రాంతాల ప్రముఖులు హాజరౌతారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సుషీల్‌కుమార్ కోరారు. సమావేశంలో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధిగా లగడపాటి శ్రీనివాస్

**వినుకొండ, అక్టోబర్21, ప్రభాతవార్త:** తెదేపా రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధిగా టీడీపీ నాయకులు ప్రముఖ సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. శుక్రవారం ఈ సందర్భంగా పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించి అభినందనలు తెలిపారు.



లగడపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులుకు, పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలోని విద్యార్థులకు, యువతకు మేలు జరుగుతుందని అందుకు తెలుగు యువత ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరినీ చైతన్యవంతులను చేసేందుకు ముందుకు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, శ్రీనివాస్ అభిమానులు పాల్గొన్నారు.

## పట్టణ చిత్రిక,చెక్కుడు మిషన్స్ నూతన కమిటీ ఎన్నిక

**వినుకొండ, అక్టోబర్21, ప్రభాతవార్త:** పట్టణ చిత్రిక మిషన్స్, చెక్కుడు మిషన్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక స్థానిక ఏనుగుపాలెం రోడ్డులోని వెంట్రావు మిషన్ వద్ద శుక్రవారం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షునిగా కంచర్ల సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా కొందూరి చంద్రశేఖర్,



సహాయ కార్యదర్శిగా పూలపాడు యలవందచారి, ఉయ్యూరు నాగరాజు, ఉపాధ్యక్షులుగా పావులూరి గిరి,ఎస్.కె రసూల్, కోశాధికారిగా సిద్ధి వెంకట్రావులను ఎన్నుకోవడం జరిగింది. అసోసియేషన్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని నూతన కమిటీ పేర్కొంది.

## తెదేపా నియోజకవర్గ లీగల్ సెల్ కమిటీ నియామకం

**వినుకొండ, అక్టోబర్21, ప్రభాతవార్త:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు వినుకొండ నియోజకవర్గం తెదేపా లీగల్ సెల్ కమిటీని ఆ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు శుక్రవారం ప్రకటించారు. నియోజకవర్గ తెదేపా లీగల్‌సెల్ అధ్యక్షులుగా మీసాల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కాకాని నాగేశ్వర రావు, ఉపాధ్యక్షులుగా కాళంగి చెన్నయ్య,వరగాని శివశంకర్ బాబు, అధికారి ప్రతినిధి యనమదల శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా



మందగాని రవికుమార్, యలవర్తి శ్రీనివాసరావులు నియమితులయ్యారు. ఈ నూతన కమిటీ సభ్యులతోపాటు రాష్ట్ర తెదేపా లీగల్ సెల్ కమిటీలో ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నియమితులైన నల్లబోతుల రామకోటేశ్వరరావులను అభినందించి పూలమాలలు, శాలువాలతో జీ.వీ ఆంజనేయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెదేపా బీసీ సెల్ అధికార ప్రతినిధి, సీనియర్ న్యాయవాది పి. సైదారావు, జిల్లా లీగల్ సెల్ నాయకులు సిద్దయ్య, భీమినేని శ్రీనివాసరావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు పి.వి సురేష్‌బాబు, టీడీపీ సీనియర్ నాయకులు పత్తి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## జోడో యాత్రకు అవమానపరచటం

**పెదకూరపాడు, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** భారత జోడో యాత్రని అవమానపరుస్తూ మాట్లాడిన కొడాలి నాని రాహుల్ గాంధీ పై చేసిన వ్యాఖ్యలు చాలా అభ్యంతరకరమైనవని నాని అజ్ఞానంతో కూడుకొని వ్యాఖ్యానించడం తగదని పెదకూరపాడు యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గంటా గోపి ఖండించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ఈ దేశంలో అన్ని కులాలు, అన్ని మతాలు ఒక్కటిగా కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈ దేశంలో మోడీ కులాలను, మతాలను, ప్రాంతాలను విభజించి పాలించడం తగదన్నారు. దేశమంతా



ఒక్కటే అని చేపట్టిన భారత జోడో యాత్రని అవమానపరుస్తూ మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన హక్కుల్ని ప్రశ్నించలేని మీరా మా గురించి మాట్లాడేది రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఏమైంది, విభజన హామీల అమలు ఏమైంది, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ గురించి మీ పోరాటం ఏమైంది, వెనుకబడిన జిల్లాలకి ప్రత్యేక ప్యాకేజీ దీనిపై ప్రశ్నించే దమ్ము లేక కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ పై మీరు చేసిన వ్యాఖ్యలు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఛీదరించుకుంటున్నారన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రెసిడెంట్ గంటా గోపి ఖండించారు.

## కార్మికుల పక్షపాతి ఏఐటియుసి

**: మునగోటి శ్రీనివాసరావు**

**పెదకూరపాడు, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** కార్మికుల పక్షపాతి ఏఐటియుసి అని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి, ఏఐటియుసి గౌరవాధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు అన్నారు. పెదకూరపాడు మండల పరిధిలోని 75 తాళ్ళూరు సిపిఐ కార్యాలయం వద్ద ఆటో వర్కర్స్ అండ్ కార్మికుల నూతన కమిటీని శుక్రవారం ఎన్నిక నిర్వహించినట్లు శ్రీనివాసరావు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా మునగోటి శ్రీనివాసరావు, అధ్యక్షులు షేక్.సుభాని, కార్యదర్శి తాళ్ళూరి సురేష్, సహాయ కార్యదర్శి బెజ్జం వసంతరావు, ఉపాధ్యక్షులు తాళ్ళూరి రాజేష్, షేక్.సైదా, ట్రెజరీ నందిగం సుధాకర్, కోర్ కమిటీ తాళ్ళూరి రాజేష్‌తో పాటు కమిటీ సభ్యులుగా పాటిబండ్ల వెంకటేశ్వరరావు, కుంగతి వేణు, బంక రవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికుల కోసం ఏఐటియుసి ఆనాటి నుండి ఈనాటి వరకు కార్మికుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించిన ఘనత ఏఐటియుసికే దక్కిందని ఆయన అన్నారు. కార్మికులు కలిసి కట్టుగా ఉండి హక్కులను సాధించుకోవచ్చని ఆయన అన్నారు. పోరాటాల ద్వారా కలిసికట్టుగా ఉండి సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభం

**రాజుపాలెం, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** మండలంలోని అనుపాలెం గ్రామంలో శుక్రవారం విలేజ్ హెల్త్ క్లినిక్ లో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని శుక్రవారం ప్రారంభించారు. ప్రతి సచివాలయంలోని గ్రామాలకు నెలకు రెండు సార్లు వైద్యులు విచ్చేస్తారని డాక్టర్ రవితేజ తెలియజేశారు. ఓపి విభాగంలో 81 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణ, ఎంఎల్‌హెచ్‌పి దేవనాయక్, పర్యవేక్షకులు జీవనరావు,




ఉషారాణి, డిఇఓ చెవుల పూర్ణ, ఏఎన్‌ఎంలు భాను, కమల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ర్యాలీ

**పెదకూరపాడు, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదకూరపాడు విద్యార్థులు, పోలీసులు కలిసి కచేరి సెంటర్ మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా



ఎస్.ఐ.కృష్ణారావు, సత్యనారాయణలు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా కోరుకుంటూ ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో దళితులకు అన్యాయం

**అమృతలూరు, అక్టోబరు 21, ప్రభాతవార్తః** సిఎం జగన్మోహనరెడ్డి పాలనలో దళితులకు తీరని అన్యాయం జరిగిందని మాజీ మం త్రి, తెలుగుదేశంపార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని తురుమెళ్ళలో జరిగిన కార్యక్రమంలో 50 కుటుంబాలకు చెందిన వందలాది మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరినవారికి తెదెపా జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తురుమెళ్ళ వస్తున్న నక్కా ఆనందబాబుకు కూచిపూడి వద్ద నుంచి వందలాది వాహనాలతో స్వాగతం పలికారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగన్ చెప్పిన మాయమాటలు నమ్మి మహానుభావుడు అనుకుని అత్యధిక సీట్లు ఇచ్చారన్నారు. జగన్ అధికారంలోకి వస్తే దళితులను సింహాసనంపై కూర్చోబెడతారని అనుకున్నారని కానీ జగన్ అధికారంలోకి వచ్చాక



ముందుగా దళితులకే ఎక్కువ అన్యాయం చేశాడన్నారు. దళితులకు రాజ్యాంగపరంగా రావాల్సిన హక్కులను కాలరాసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. పథకాలకు అంబేద్కర్ పేరును తీసేసి జగన్ పేరు పెట్టుకున్న ఘనత జగన్‌దేదని ఆయన తెలియజేశారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించి దళితులకు తీరని అన్యాయం చేశాడని, తాను అధికారంలో ఉండగా సబ్‌ప్లాన్ నిధులతో ఎంతో అభివృద్ధి చేశానని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎస్‌సి ఎస్‌టి కార్పోరేషన్లు ఉన్నాయా అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. దళిత ఓట్ల కోసం తల్లితో బైబిల్ ఇచ్చి పంపుతారని, హిందువుల ఓట్ల కోసం జగన్ స్వరూపానందస్వామి వద్దకు వెళ్ళి నెత్తిన నీళ్ళు పోసుకుంటారన్నారు. విశాఖపట్నంలో వైకాపా నాయకుల భూములు అమ్ముకోవటానికి మూడు రాజధానులని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం అమ్ముకున్న ఎకైక సిఎం జగన్ అన్నారు. గంజాయికి కేరాఫ్ అడ్రస్ ఏది అంటే ఆంధ్రప్రదేశ్ అని మాట్లాడుకునే పరిస్థితి జగన్ పాలనలో వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు

**బాపట్ల, ఆక్టోబర్21, ప్రభాతవార్త:** రా ష్ట్రంలో పోలీసుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అద్వర్యంలో వైసిపి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అములు చేస్తుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖామంత్రి మేరుగ నాగార్జున అన్నారు.పట్టణంలోని పోలీసుల స్టేషన వద్ద శుక్రవార ం పోలీసు అమర వీరుల సంస్కరణ వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు.తొలుత పోలీసు అమర వీరుల వారోత్స వాలను మంత్రి మేరుగ నాగార్జున జెండా ఊపి ప్రారంబించారు.అనంతరం పోలీసు అమర వీరుల స్థూపానికి అధికారులు ప్రత్యేక నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సంస్కరణ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి మేరుగ నాగార్జున మట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు పోలీసు వ్యవస్థ బాగా పనిచేస్తుందన్నారు.భారత దేశంలో 1959వ సంవత్స రంలో జరిగిని సంఘటనలో మరణించిన పోలీసులను గురి ంచుకోవడానికి ఆక్టోబర్ 21న పోలీసు అమర వీరుల స్మారణ ధినోత్స వాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు.ప్రజా స్వామ్యంలో పోలీసు వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.పోలీసులు విధి నిర్వహిణలో నిబద్దదతో పనిచేసి ప్రజల,ప్రాణ,ఆస్తిని కాపాడుతున్నారన్నారు.పోలీసుల సాహసానికి నిలువెత్తు నిదర్శనమన్నారు.పోలీసు అమర వీరుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు.సమాజంలో ఉన్న ఒడిదుడుగులను తట్టుకుంటూ అసమాన్య పరిస్థితులను సరిచేసే వ్యవస్థ పోలీసు వ్యవస్థదన్నారు.దేశంలో ఎక్కడా అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రముఖ పాత్ర పోషిస్తున్నారన్నారు. పోలీసు ఉద్యోగ నిర్వహణలో ప్రాణాలు సైతం లేక్కచేయకుండా విధులు నిర్వహించి ప్రాణాలు కోల్పోయిన వారిని జ్ఞాపకం తెచ్చుకుని తద్వార విధుల్లో ఉన్నవారికి ప్రేరణగా ఉంటుందన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమర వీరుల ను మర్చిపోకూడదన్నారు.బాపట్లలో శాంతి భద్రతల రక్షణకు పోలీసులు బాగా పనిచేస్తున్నారన్నారు.యూనిఫాం వేసుకున్న రోజునుంచి పోలీసు సిబ్బ ంది ఎవరో గుర్తు తెలియని వ్యక్తుల కోసం ప్రాణత్యాగం చేయడానికి కూడా వెనకాడకుండా ఉద్యోగాలు చేస్తారన్నారు.ఇంత గొప్ప బాద్యతలను నిర్వహిస్తున్న పోలీసులందరికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.అనంతరం అమర వీరులకు నివాళులు అర్పించారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ 1959 సంవత్స రం అక్టోబర్ 21న భారత్,చైనా సరిహద్దుల్లో ఉన్న లడక్ అచ్చాయిచింగ్ వద్ద విదులు నిర్వహిస్తు పోలీసు సిబ్బంది దేశం కోసం అశువులు బాసారన్నారు.ఈ సంఘటనను పురస్కరించుకుని ప్రతి ఏటా అక్టోబర్ 21వ తేదిన పోలీసు అమర వీరుల సంస్కరణ దినంగా పాటిస్తున్నామన్నారు.రాత్రి పగలు ఎండా వాన తేడా లేకుండా చేసే ఏకైక ఉద్యోగం పోలీసు ఉద్యోగమన్నారు.ఇతర ఉద్యోగాలతో పొలిస్తే పోలీసులు ఎక్కువగా కష్టపడతారన్నారు.ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో పోలీసులది ప్రముఖ పాత్ర అన్నారు.లా అండ్ అర్డర్ అమలు చేయడానికి,శాంతి భద్రతలు కాపాడడానికి భారత దేశంలో గ్రామస్థాయి సుంచి ఇంటర నేషనల్ బోర్డర్ వరకు పోలీసులు తమ ప్రాణాలను సైతం లేక్క చేయకుండా విధులు నిర్వహిస్తూ ఎంతో మంది పోలీసులు ప్రాణత్యాగం చేసారన్నారు. గత ఏడాది మొత్తం 264 మంది పోలీసులు అమరులైయ్యారన్నారు.వారిలో 6గురు మన రాష్ట్రానికిచెందిన వారన్నారు.పోలీసు అమర వీరుల వారోత్స వాల్లో బాగంగా ఈ నెల 21 నుంచి 31వ తేది వరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిదిలో సెమినార్‌లు నిర్వహిస్తామన్నారు.విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులుఅందించటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు పోతుల సునీత,ఎఎస్‌పి పి.మహేష్,బాపట్ల సబ్ డివిజన్ ఎస్టీపిఐ ఏ శ్రీనివాసరావు,చీరాలసబ్ డివిజన్ ఎస్టిపివో పి.శ్రీకాంత్,ఎస్సీ,ఎస్టీ సెల్ డిఎస్‌పి ఏవి,రమణ,బాపట జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి జి.రవీందర్,జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి,జిల్లా ఎస్‌బి ఇన్ స్పెక్టర్ ఏ శ్రీనివాస్,ఏఆర్ ఆర్ఐ బి.శ్రీకాంత్‌నాయక్,ఎల్ మన ్మధరావు,బాపట్ల జిల్లా పోలీసు అధికారులు,సిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాన్‌ను విమర్శించే స్థాయి సిఎం.వైసిపి నాయకులకు లేదు

**బాపట్లరూరల్, ఆక్టోబర్21, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్ కళ్యాన్‌ను విమర్శించేస్థాయి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు,వైసిపి నాయకులకు లేదని జనసేన నాయకులు నామన వెంకట శివన్నారాయణ అన్నారు.పట్టణంలోని చీల్‌రోడ్డు ప్రాంతంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ వారం రోజుల క్రితం విశాఖపట్నం విమనాశ్రయంలో జరిగిన వివాదాన్ని రెచ్చగొట్టింది వైసిపి నాయకులేనన్నారు.వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉందని కావాలనే జనసేన నాయకులపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారన్నారు.రాష్ట్రంలో రాక్షస పాలన చేస్తూ ప్రతి పక్ష నేతల పై దాడులు చేస్తూ పోలీసులను అడ్డు పెట్టుకుని కేసులు పెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు.గత కొన్ని సంవత్స రాలుగా పవన్ కళ్యాన్‌పై వైసిపి నాయకులు వ్యక్తిగతంగా విమర్శిస్తుంటే మాట్లాడని ముఖ్యమంత్రి వైకాపాలో ఉన్న కాపు సమాజిక వర్గ శాసనసభ్యులను,మంత్రులను విమర్శిస్తే సిఎం మాట్లాడటం సిగ్గు చేటన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొక్కిలిగడ్డ వంశీకుమార్,మామిడాల రామాంజనేయులు,చిరంజీవులు నరసింహారావు,ఏ.సుజిత్, ఎం.బాలాజి, అంకమ్మరావు, సుధాకర్,శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

**మాచర్ల, అక్టోబరు 21 ప్రభాతవార్తః** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వైసీపీతోనే సాధ్యమని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని రాయవరం గ్రామ నూతన సర్పంచ్‌గా పినపాటి సుందరలీల శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్ యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాకే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు



సర్పంచ్ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే పీఆర్కే

ప్రభుత్వం కోట్లాధి రూపాయలు వెచ్చిస్తోందన్నారు. సీసీ రోడ్లు, సైడు డ్రెయిన్లు, మంచినీరు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేస్తోందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మనమంతా అండగా ఉండాలన్నారు. అన్ని వరా ్గలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సక్రమంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా సుందరలీలను దుశ్శాలులతో సన్మానించారు. అనంతరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల చర్చి ప్రహరీగోడ నిర్మాణానికి ఎమ్మెల్యే పీఆర్కే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మట్టా శైలజ, జగడాల శ్రీనివాసరావు, వెంకటేశ్వరరెడ్డి, నాగెండ్ల శ్రీనివాసరావు, పెండ్లి వెంకట్రామయ్య, బూసా థామసయ్య, రామసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మోటర్లకు మీటర్లు ఎంతో ఉపయోగం

**దుర్గి, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** వ్యవసాయ మోటర్లకు మీటర్లు ఏర్పాటు చేయటం రైతులకు ఎంతో ఉపయోగకరమని మాచర్ల ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.హరిబాబు అన్నారు. శుక్రవారం దుర్గిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వ్యవసాయ బోర్లకు మీటర్లు ఏర్పాటుచేయటం వలన నాణ్యమైన విద్యుత్‌తో పాటు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ సరఫరా అందుతుందన్నారు. మీటరుతో పాటు మీటరుబాక్స్, ఎర్త్‌పైపు, కెపాసిటర్‌ను కూడా ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించేందుకే మీటర్లను ఏర్పాటు చేయటంం జరుగుతుందని రైతులు ఎటువంటి అపోహలకు చెందవద్దన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు గృహ అవసరాలకు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్‌ను అందించటం జరుగుతుందని అంతకుమించి విద్యుత్ వాడకం జరిగితే అన్ని యూనిట్లకు బిల్లులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకం చేస్తున్న ఎస్సీ, ఎస్టీ వర్గీయులు సబ్సిడీ అందకపోతే సచివాలయంలోనే సమస్యను పరిష్కరించుకోవచ్చన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో ఏడిఈ రాంబాబు, దుర్గి లైన్‌మెన్ గోపాల్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిపికి ఘన సత్కారం

**దుర్గి, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** దుర్గి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్‌కు ఘన సత్కారం జరిగింది. పల్నాడు జిల్లా ఎంపిపిల సంఘం అధ్యక్షులుగా సునీతాశంకర్ ఎన్నిక కావటం పట్ల శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన



కార్యక్రమంలో ఎంపిపి దంపతులను, ప్రజాప్రతినిదులు, అధికారులు, పూలమాలలు, శాలువాలతో ఘనంగా

## ప్రోటోకాల్ పాటించండి...ప్రజాప్రతినిధులను గౌరవించండి

**దుర్గి, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** ప్రోటోకాల్ పాటించి ప్రజాప్రతినిధులను గౌరవించాలని దుర్గి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్ అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సమావేశంలో అడిగొప్పల ఎంపిటిసి సభ్యులు ప్రభుత్వ కార్యక్రమాలలో తమకు ఆహ్వానం అందటం లేదని పాఠశాల ఉపాధా ్యయులు తమను నిర్లక్ష్యం చేస్తున్నారని సభ దృష్టికి తీసుకురావటంతో స్పందించిన ఎంపిపి ప్రభుత్వ కార్యక్రమం ఏమి జరిగినా ప్రజాప్రతినిధులకు తప్పక ఆ వ్హా నిం చా ల న్నా రు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన అడిగొప్పల శ్రీనిదానంపాటి



శ్రీలక్ష్మీఅమ్మవారి దర్శనానికి వచ్చే ప్రజాప్రతినిధులకు విఐపి దర్శనం కల్పించాలని సభలో తీర్మానం చేశారు. మండల అభివృద్ధికి వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను మండలస్థాయి అధికారులు వివరించారు. సమావేశాలకు అధికారులు తప్పక హాజరు కావాలని, ఏదో మొక్కుబడిగా రాకుండా పూర్తి నివేదికలతో రావాలన్నారు. ప్రోటోకాల్ విషయంలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద మాట్లాడుతూ ఉద్యోగులు బాధ్యతలను గుర్తించి తమ విధులను నిర్వహించాలన్నారు. సమావేశంలో ఎంపిడిఓ గుప్తా, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శివ ప్రసాద్, యంఈఓ అల్లిసురేష్, ఎపివో వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూయస్ ఎఈ వెంకటేష్, హౌసింగ్ ఎఈ, పశువైద్యాధికారి, అటవీశాఖ స్పెషల్ ఆఫీసర్ వెంకయ్య, పలుశాఖల అధికారులు, ఎంపిటిసి సభ ్యులు, గ్రామ సర్పంచులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2023 దీపావళి నాటికి అన్ని రంగాల్లో అభివృద్ధి


**రేపల్లె, ఆక్టోబర్21, ప్రభాతవార్త:** పట్టణాన్ని 2023 దీపావళి నాటికి తలపెట్టిన అభివృద్ధి పనులు అన్నింటిని పూర్తి చేయడం జరుగుతుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ తెలిపారు.పట్టణంలోని పాతపట్నంలోని పెద్ద మసీదు వద్ద నుంచి అంకమ్మ చెట్టువరకు నిర్మించినసీసి రహదారిని శుక్రవారం ఆయనప్రారంబించారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ అంకమ్మ చెట్టు వద్దనుంచి పెటేరు రోడ్డు అరవపల్లి రహదారులను అభివృద్ధి చేసేందుకు దీపావళి పండుగ తరువాత ప్రారంబించటంజరుగుతుందన్నారు. ఈ మూడు రహదారులకు రూ.5 కోట్లు ఖర్చు అవుతుందన్నారు.పట్టణంలోని అంబేద్కర్ భవన నిర్మాణానికి టెంటర్లు పిలవడం జరిగిందన్నారు. ఇండోర్ స్టేడియంకు రూ.కోటిమంజూరు అయ్యాయన్నారు.పెనుమూడిరోడ్డులోని రాణి గారిసత్రం భవనం పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.త్వరలో రైతు బజారు పనులు ప్రారంబమవుతాయన్నారు.సాయిబాబా దేవాలయం పక్కన ఉన్న కూరగాయల మార్కెట్ వద్ద షాపింగ్ కాంప్లెక ఏర్పాటు చేయనున్నామన్నారు. ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాల పనులుజరుగుతున్నాయన్నారు.బాపట ్ల జిల్లాగా ఏర్పడినతరువాత రేపల్లె రెవిన్యూ డివిజన్ రావడంతో వచ్చే దీపావళి నాటికి అబివద్ది పనులన్ని పూర్తి చేసి రేపల్లెను మోడల్ పట్టనంగా తీర్చిదిద్దుతానన్నారు.ఎంతో కాలంగా పెడ్డింగ్‌లో ఉన్న ఓల్డ్ టౌన్ రహదాని అభివృద్ది పనులు పూఇర్త చేసి ప్రారంబించడం జరిగిందని అప్రాంతమంతా కొత్తరేపల్లే గా మారిందన్నారు.ఈ కార యరకమంలో మాజిశాసనసభ్యులు దేవినేని మల్లికార్జునరావు ,మున్సి పల్ చైర్మన్ కట్టమంగా సుబ్బారావు,ఆర్‌డివో పార్థసారది,మున్సి పల్‌కమీషన్ డి.విజయసారది,వైస్ చైర్మన్ జి.ప్రశాంత్‌కుమార్,గుప్తా,వైసిపి కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి,నాయకులు అల్లంశెట్టి శ్రీనివాసరావు,నాగరాజు,లక్ష్మివాసు,కౌన్సి లర్‌లు,వైసిపి నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిదేవాలయంలో చోరి

**బాపట్లరూరల్, ఆక్టోబర్21, ప్రభాతవార్త:** మండల పరిదిలోని మర్రిపూడి గ్రామంలో వెంచేసి యున్న బ్రహ్మంగారి దేవాలయంలో గురువారంరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరికిపాల్పడిన సంఘటన మండలంలో కలకలం రేపింది.రూరల్ ఎస్ఐ ప్రసాద్ తెల్పిన వివరాల ప్రకారం మండల పరిదిలోని మర్రిపూడి గ్రామంలో బొడ్డురాయి వద్దగల బ్రహ్మంగారి దేవాలయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు గుడితాళాలు పగుల గోట్టి లోనికి ప్రవేశించారన్నారు. దేవాలయంలోని హుండీని పగుల గొట్టి దానిలో గల రూ.5వేల నగదును అపహరించారన్నారు.ఈ మేరకు దేవాలయంలోని సిసి కేమేరాలను పరిశీలించి నిందితులను గుర్తిస్తున్నామన్నారు.ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఒమిక్రాన్ సబ్ వేరియంట్ మరో వేవ్‌కు దారితీయొచ్చు!

**పుణె, అక్టోబరు 21:** కరోనా వైరస్ పూర్తిగా అదుపులోకి వస్తోన్న సమయంలో ఒమిక్రాన్ సబ్ వేరియంట్ ఎక్స్‌బిబి కలవరం పుట్టిస్తోంది. ఇది మరోవేవ్‌కు దారితీయొచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య స్వామినాథన్ ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందుతున్న దేశాల టీకా తయారీ దారుల నెట్ వర్క్ వార్షిక సాధారణ సమావేశంలో భాగంగా ఆమె మాట్లాడారు. 'ప్రస్తుతం 300కుపైగా ఒమిక్రాన్ సబ్‌వేరియంట్లు ఉన్నాయి. వాటిలో ఇప్పుడు ఎక్స్‌బిబి ఆందోళనకు గురిచేస్తోంది. దీనికి రోగనిరోధక శక్తిని ఏమార్చే గుణం ఉంది. ఈ సబ్‌వేరియంట్ వల్ల కొన్ని దేశాల్లో మూడో వేవ్‌కు ఆస్కారం ఉండొచ్చు. బిఎ 5, బిఎ 1 ఉత్పరివర్తనాలను కూడా పరిశీలిస్తున్నాం. వైరస్ పరిణామం చెందుతున్న కొద్దీ, మరింత ఎక్కువ వ్యాప్తికి అవకాశం ఉంటుంది. అయితే ఇప్పటి వరకు ఈ సబ్ వేరియంట్ల వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉందన్న సమాచారం మాత్రం లేదు' అని అన్నారు. ఆరోగ్యసంస్థ డేటా ప్రకారం, ఇప్పటికీ ప్రతివారం 8వేల నుంచి 9వేల వరకు మరణాలు సంభవిస్తున్నాయి. ఈ గణాంకాలను బట్టి కరోనా పూర్తిగా కట్టడిలో ఉందని చెప్పలేమన్నారు. అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందేనని సూచించారు. ముఖ్యంగా మూడు డోసుల్లో వ్యాక్సిన్ తీసుకోవాల్సి ఉందన్నారు. 'పూర్తి వ్యాక్సినేషన్ కింద మూడు డోసులు తీసుకోవాలి. రెండు డోసులు వేయించుకున్న 4-6 నెలల్లో బూస్టర్ వేయించుకోవాలి. భారత్‌తో పాటు చాలా దేశాల్లో బూస్టర్ వేయించుకోవడం చాలా తక్కువగా ఉంది'అని అన్నారు. తీవ్ర వ్యాధి లక్షణాల నుంచి రక్షణ పొందేందుకు ఇప్పటికీ టీకాలు ఉపకరిస్తున్నాయని, కరోనా కేవలం ఫ్లూ అనే భావన సరికాదని హెచ్చరించారు. ఇదే సమావేశంలో భాగంగా సీరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా సిఇఒ అదర్ పూనావాలా మీడియాతో మాట్లాడారు. కరోనాతో ప్రజలు విసిగిపోయారని, దాని వల్ల ఏర్పడిన ఉదాసీనత వల్ల బూస్టర్ డోసులకు డిమాండ్ లేదని అన్నారు. 2021 డిసెంబర్ నుంచి మేం కొవిషీల్డ్ ఉత్పత్తిని నిలిపివేశాం. అప్పటికే మా వద్ద కొన్ని వందల మిలియన్ల డోసుల స్టాక్ ఉందన్నారు.




# టపాసుల బదులు స్వీట్లు కొనుక్కోండి



## స్వచ్ఛమైన గాలి పీల్చుకుందాం
## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశవ్యాప్తంగా దీపావళి సందర్భంగా వెలువడుతున్న గాలి కాలుష్యంపై ప్రతీ యేటా కోర్టులు, ప్రభుత్వాలు పలు సూచనలు చేస్తూనే ఉన్నాయి. కాలుష్యాన్ని తగ్గించే దిశగా నిర్ణయాలు తీసుకుంటూనే ఉన్నాయి. అయినా జనంలో మార్పు రావడంలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఢిల్లీ ప్రభుత్వం తీసుకున్న బాణాసంచా నిషేధం చర్చనీయాంశమైంది. దీనిపై కొందరు సుప్రీంకోర్టు వరకూ వెళ్లినా నిషేధం ఎత్తివేతకు అంగీకరించలేదు. ఢిల్లీలో బాణసంచా నిషేధాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరుతూ బిజెపి ఎంపి మనోజ్ తివారీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ప్రజలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకోనివ్వాలని, మీ డబ్బును స్వీట్లకు ఖర్చు చేయండి అంటూ పిటిషనర్‌కు సుప్రీంకోర్టు చురకలు అంటించింది. అంతకుముందు ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ అన్ని రకాల టపాసుల అమ్మకాలు, వినియోగంపై పూర్తి నిషేధాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను స్వీకరించడానికి ఢిల్లీ హైకోర్టు కూడా నిరాకరించింది. పండుగ సీజన్‌లో కేవలం గ్రీన్ క్రాకర్స్‌ను మాత్రమే కొనడం, అమ్మడం, నిల్వ చేయడం వంటివి చేసుకునేందుకు అనుమతించాలని కోరుతూ ఇద్దరు వ్యాపారులు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు జస్టిస్ యశ్వంత్ వర్మ తోసిపుచ్చారు. దీనిపై హైకోర్టు కూడా పిటిషన్లను విచారణకు స్వీకరించవద్దని సుప్రీంకోర్టు సూచించింది.

ప్రతీ యేటా ఢిల్లీలో కాలుష్యం పెరుగుతూనే ఉంది. దీపావళి సీజన్‌లో మరింతగా ఇది పెరుగుతోంది. ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, నిషేధాజ్ఞలు విధిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. దీంతో ప్రభుత్వం ఈ సారి బాణాసంచా కొనుగోళ్లు, అమ్మకాలతో పాటు వాడకంపైనా పూర్తిగా నిషేధం విధించింది.

## చైనా బౌద్ధ సన్యాసిని అరెస్ట్
## గూఢచారిగా అనుమానం?



**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ఢిల్లీలో ఓ చైనా మహిళను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. చైనా తరఫున ఆమె భారత్‌లో గూఢచర్యం చేస్తున్నట్లుగా అనుమానిస్తున్నారు. ఆమెను ఢిల్లీ యూనివర్సిటీ క్యాంపస్ సమీపంలోని మజ్నూకా టిల్లా వద్ద టిబెట్ శరణార్థులు నివసించే ప్రాంతంలో గుర్తించారు. మారువేషంలో ఆమె దాదాపు మూడేళ్ల నుంచి అక్కడ ఉంటున్నట్లు తెలుస్తోంది. డోల్‌మా లామా పేరుతో ఆమె చలామణీ అవుతున్నారు. అయితే, ఆమె అసలు పేరు కాయ్‌రో అని తేలింది. ఆమె వద్ద నేపాల్ రాజధాని కాఠ్మండ్ చిరునామా లభించింది. ఆమె పురుష బౌద్ధ సన్యాసిలా ఎరుపురంగు వస్త్రంతో, గుండుతో ఉన్నారు. ప్రాథమిక దర్యాప్తులో ఆమెకు సంబంధించిన పలు వివరాలను రాబట్టామని పోలీసులు తెలిపారు. ఫారెనర్స్ రీజినల్ రిజిస్ట్రార్ ఆఫీస్(ఎఫ్ఆర్ఆర్ఒ) ప్రకారం ఆమె కాయ్‌రో పేరుతో చైనా పాస్‌పోర్టు ద్వారా 2019లో భారత్‌లోకి ప్రవేశించినట్లు తేలింది. తనకు చైనాలోని కమ్యూనిస్ట్ నేతల నుంచి ప్రాణహాని ఉన్నదని పోలీసులకు ఆమె తెలిపారు. ఆమెకు ఇంగ్లీష్, నేపాలీ, మాండరీన్ భాషలు తెలుసు. ఢిల్లీలోని స్పెషల్ సెల్ పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. ఆమె భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారా..? అనే కోణంలో దర్యాప్తు సాగిస్తున్నారు.

## అరుణాచల్ ప్రదేశ్‌లో కూలిన ఆర్మీ హెలికాప్టర్


**ఇటానగర్, అక్టోబరు 21:** అరుణాచల్ ప్రదేశ్‌లోని మిగ్గింగ్ గ్రామంలో ఇండియన్ ఆర్మీకి చెందిన ఓ హెలికాప్టర్ శుక్రవారం కూలిపోయింది. అధునాతన టెక్నాలజీతో తయారైన ఈ హెలికాప్టర్ ఆర్మీ సిబ్బందిని తీసుకువెళ్తుండగా శుక్రవారం ఉదయం 10 గంటల 43 నిమిషాలకు ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. వెస్ట్ సియాంగ్ జిల్లా ప్రధాన కార్యాలయం నుంచి 25 కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద స్థలానికి రోడ్డుతో అనుసంధానం లేదని భారత సైన్యం వెల్లడించింది. ప్రస్తుతం ఘటన ప్రదేశానికి సహాయక బృందాలు చేరుకున్నాయని, సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని పంపినట్లు డిఫెన్స్ పిఆర్‌వో గౌహతి తెలిపారు.

# ఢిల్లీ సామూహిక అత్యాచార ఘటనలో ట్విస్ట్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** రెండు రోజుల క్రితం ఢిల్లీలో జరిగిన సామూహిక అత్యాచార ఘటన గురించి అంతా ఆవేదన వ్యక్తం చేశారు. అమానుషం, దారుణం అని ఎంతో బాధపడ్డారు. కానీ ఆ కేసు విషయంలో ఉత్తరప్రదేశ్ పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. అసలు ఆ ఘటన నిజం కాదని గుర్తించారు. ఆస్తి వివాదంలో కొందరిని ఇరికించే ఉద్దేశంతో ఆమె అల్లిన కట్టుకథ అని తెలిపారు. ఆ ఘటన గురించి ప్రచారం చేసేందుకు కొందరిని నియమించుకుందని ప్రాథమికంగా తెలిసినట్లు చెప్పారు. దానికి సంబంధించి ముగ్గురిని అరెస్టు చేశారు. ఢిల్లీకి చెందిన 36 యేళ్ల మహిళ ఈ నెల 16న ఉత్తరప్రదేశ్‌లోని ఘాజియాబాద్‌లో సోదరుడి పుట్టిన రోజు వేడుకలకు హాజరయ్యారని, ఆస్తి విషయమై మహిళపై కక్ష పెంచుకున్న ఐదుగురు వ్యక్తులు ఆమెను కిడ్నాప్ చేసి, సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని మొదట వార్తలు వచ్చిన సంగతి విదితమే. రెండు రోజుల పాటు ఆమెను దారుణంగా హింసించి, అనంతరం గోనే సంచిలో చుట్టి ఘాజియాబాద్ సమీపంలో రహదారిపై పడేశారని వాటి సారాంశం. దానిపై పోలీసులకు సమాచారం అందగా, వారు బాధితురాలిని సమీప ఆసుపత్రిలో చేర్పించారు. ఆమె ఫిర్యాదులో పేర్కొన్న నలుగురిని అరెస్టు చేశారు. తర్వాత వైద్యులు పరీక్షించి ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని, అంతర్గతంగా ఎలాంటి గాయాలు కనిపించలేదని చెప్పారు. కానీ ఢిల్లీ మహిళా కమిషన్ చీఫ్ స్వాతి మాలివాల్ చేసిన ట్వీట్ మాత్రం ఇది నిర్భయ ఘటనను గుర్తుచేస్తోందని, ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆ రోజు ట్వీట్ చేశారు. దాంతో ఈ ఘటన అందరి దృష్టికి వెళ్లింది. కానీ విచారణ అనంతరం పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, విరుద్ధంగా ఉన్నాయి. ఆమె కనిపించకుండా పోయిన రెండు రోజులు తమ స్నేహితుల వద్ద ఉందని చెప్పారు. 'ఆ రెండు రోజులు ఆమె తన ఇద్దరు స్నేహితుల వద్ద ఉంది. ఇక ఆమెను గుర్తించిన ఆశ్రమ్ రోడ్డు వద్ద ఆమె స్నేహితుల్లో ఒకరి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసినట్లు సిగ్నళ్లను బట్టి తేలింది. వారు తిరిగిన కారును స్వాధీనం చేసుకున్నాం. ఆమె ఫిర్యాదు అంతా అత్యాచార కేసులో వారిని ఇరికించే కుట్రగానే కనిపించింది. అలాగే ఈ కేసుకు ప్రచారం కల్పించే విధంగా డబ్బు చెల్లించిన సాక్ష్యాలను గుర్తించాం' అని యుపి పోలీసు ఉన్నతాధికారి ప్రవీణ్ కుమార్ వెల్లడించారు.

## ప్రపంచ దేశాల్లో 63.21కోట్లకు పెరిగిన కరోనా కేసులు
## 65.80 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 21:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు మళ్లీ పెరుగుతూ పోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 63.21 కోట్లమందికి కరోనా సోకి వారిలో 65.80 లక్షలమంది చనిపోయారు. మరో 38,557 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.35 లక్షలమంది చనిపోయారు. మరో 9924 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.49 కోట్లకుపైగా నమోదుకాగా మరో 59.24 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.74 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.48 లక్షల మంది చనిపోయారు. మరో 7909 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.35 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.24 కోట్లకుపైగా వైరస్‌కేసులుంటే వారిలో 14.85 లక్షలమంది చనిపోయారు. మరో 9488 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 18.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 46.41 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.34 కోట్లమందికి కరోనా సోకి వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,143 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.29 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,57,754 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా 4,06,219 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగా చూస్తే 1.25 కోట్లకుపైగా వైరస్‌బాధితులుంటే వారిఒల ఇప్పటివరకూ 21,390 మంది చనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,97,275 మంది ఇప్పటికీ ఆందోళనకరపరిస్థితుల్లో ఆసుపత్రులకు చేరారు.



## టివి నటి వైశాలి కేసులో.. రాహుల్ నవలానీ అరెస్ట్

**ఇండోర్, అక్టోబరు 21:** టివి నటి వైశాలీ ఠక్కర్(30) ఆత్మహత్య కేసులో ప్రధాన నిందితుడు రాహుల్ నవలానీని ఇండోర్ సమీపంలో పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిపై మధ్యప్రదేశ్ హోంమంత్రి నరోత్తమ్‌మిశ్ర మీడియాతో మాట్లాడారు. నిందితుడి నుంచి ఫోన్, ఇతర వస్తువుల్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆత్మహత్య కారణాలను తెలుపుతూ వైశాలి రాసిన ఐదు పేజీల నోట్‌ను ఆమె నివాసం నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. నవలానీ, దిశ దంపతులు రెండున్నరేళ్లుగా తనను వేధించారని వైశాలి అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం దిశ పరారీలో ఉంది. వైశాలీ పెళ్లి ప్రయత్నాల్లో ఉండగా, రాహుల్ అడ్డంకులు సృష్టిస్తున్నాడని ఆమె కుటుంబసభ్యులు వెల్లడించారు. నవలానీని వైశాలీకి మాజీ బోయ్‌ఫ్రెండ్‌గా భావిస్తున్నారు. అంతేగాక నవలానీ దంపతులు వైశాలీ పక్క ఇంట్లోనే నివాసముంటున్నారు. మరోవైపు నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ఇండోర్‌లోని కోర్టు తిరస్కరించింది. ఈ నెల 15న ఇండోర్‌లోని తన ఇంట్లో వైశాలి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

## లిజ్‌ట్రస్‌పై రష్యా విమర్శలు




**మాస్కో, అక్టోబరు 21:** బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన లిజ్‌ట్రస్ కేవలం ఏడు వారాల్లోపే తన పదవికి రాజీనామా చేశారు. ఈ ఊహించని పరిణామంపై రష్యా కూడా స్పందించింది. లిజ్‌ట్రస్ రాజీనామాను స్వాగతించిన రష్యా ఇంతటి అపకీర్తి కలిగిన వ్యక్తిని ప్రధానిగా బ్రిటన్ ఎన్నడూ చూడలేదని పేర్కొంది. విపత్కర పరిస్థితులను అంచనావేయడంలో విఫలమైన నేతగా ఆమె గుర్తుండి పోతారు. బ్రిటన్‌కు ఇంతటి అపకీర్తి వ్యక్తిని ప్రధానిగా బ్రిటన్ ఎన్నడూ చూడలేదు అని రష్యా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మారియా జఖరోవా విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా గతేడాది ఎస్తోనియాలో ఉన్న బ్రిటిష్ సైన్యాన్ని కలిసినప్పుడు ఫ్లాక్ జాకెట్, హెల్మెట్ ధరించి లిస్ ట్రస్ హైప్రొఫైల్ ఫొటో షూట్ చేశారని జఖరోవా ఎగతాళి చేశారు. బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆమెపై విమర్శలు గుప్పించారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటులో కేవలం కన్జర్వేటరీ పార్టీ సభ్యులు మాత్రమే నాయకురాలిగా ఆమెను ఎన్నుకున్నారని దేశ ప్రజలు కాదని అన్నారు. ఈ యేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా తలపెట్టిన యుద్ధాన్ని నివారించేందుకు పాశ్చాత్య దేశాలు ప్రయత్నాలు చేశాయి. అప్పట్లో బ్రిటన్ విదేశాంగ మంత్రిగా ఉన్న లిజ్ ట్రస్ రష్యాలో పర్యటించి ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్‌తో భేటీ అయ్యారు. ఆ సందర్భంగా రష్యాకు చెందిన రెండు ప్రాంతాల విషయంలో తడబడడంపై రష్యా మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. అప్పటి నుంచి లిజ్‌ట్రస్‌ను లక్ష్యంగా చేసుకుని రష్యా వ్యంగ్యాస్త్రాలు విసురుతూనే ఉంది.

## ప్రజాప్రయోజన వ్యాజ్యంపై మండిపడ్డ సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** తాజ్‌మహల్ చరిత్రపై దర్యాప్తు జరపాలని కోరుతూ దాఖలైన ఓ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యంపై (పిల్) భారత అత్యున్నత న్యాయస్థానం మండిపడింది. ఆ ప్రాచీన కట్టడం ప్రాంగణంలోని 22 గదులను తెరవాలని చేసిన విజ్ఞప్తిలో ప్రజాప్రయోజనం లేదని, అది ప్రచారం కోసం వేసిన వ్యాజ్యమేనని అభిప్రాయపడింది. దీనిని తోసిపుచ్చుతూ గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తాజ్‌మహల్ చరిత్రతో పాటు ఆ ప్రాంగణంలోని 22 గదులు తెరవడంపై విచారణ జరపాలని దాఖలైన వ్యాజ్యాన్ని జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ ఎంఎం సుందరేశ్‌ల ధర్మాసనం పరిశీలించింది. 'ఈ పిటిషన్‌ను కొట్టివేయడంలో హైకోర్టు తప్పేమీలేదు.

ఇది కేవలం ప్రచారం కోసం వేసిన వ్యాజ్యం మాత్రమే. దీనిని తోసిపుచ్చుతున్నాం అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

తాజ్‌మహల్ అంశానికి సంబంధించి అయోధ్యకు చెందిన బిజెపి నేత, మీడియా ఇంఛార్జ్ రజనీశ్ సింగ్ అలహాబాద్ హైకోర్టులో గతంలో ఓ పిల్ దాఖలు చేశారు. పరిశీలించిన హైకోర్టు ధర్మాసనం న్యాయపరమైన, రాజ్యాంగ హక్కులకు ఏవిధంగా భంగం కలిగిందో చెప్పడంలో పిటిషనర్ విఫలమయ్యారని పేర్కొంది. పిటిషనర్ తరపున న్యాయవాదిని మందలించిన హైకోర్టు, ఆ వ్యాజ్యాన్ని మే 12న కొట్టివేసింది.



## ట్రస్ రాజీనామాతో సందిగ్ధంలో భారత వాణిజ్య ఒప్పందం!


**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** యునైటెడ్ కింగ్‌డమ్ ప్రధాని లిజ్ ట్రస్ కేవలం 45 రోజుల్లోనే అనుహ్యరీతిలో రాజీనామా చేసిన విషయం విదితమే. దీంతో భారత్‌కి యుకేతో ఉన్న వాణిజ్య ఒప్పందాల విషయమై సందిగ్ధం నెలకొంది. ఈ మేరకు న్యూఢిల్లీలో జరిగిన జాతీయ ఎగుమతుల సదస్సులో వాణిజ్య పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ మాట్లాడుతూ, ప్రతిపాదిత స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందంపై బ్రిటన్‌తో భారత్ చర్చలు బాగానే సాగిస్తోంది. అయితే ఇటీవల బ్రిటన్‌లో జరుగుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా న్యూఢిల్లీ కాస్త వేచి ఉండక తప్పదని అన్నారు. ఆ తర్వాత మాత్రమే యుకేకి సంబంధించిన వ్యూహాన్ని రూపొందిచగలమని చెప్పారు. అదీగాక వచ్చే వారంలోనే బ్రిటన్లఓ ఎన్నికలు పూర్తివుతాయన్నారు. ఆ తర్వాత లిజ్ వారసురాలిగా కొత్త ప్రధానిని పాలక కన్జర్వేటివ్ పార్టీ ఎన్నుకోవడం కూడా జరుగుతోందని తెలిపారు. అంతేకాకంఉడా యుకే నాయకులు కూడా భారత్‌తో వాణిజ్య వ్యాపారాలు అత్యంత ముఖ్యమని గుర్తించినట్లు చెప్పారు. యుకెలో ఎవరూ నాయకులుగా వచ్చినా భారత్‌తో వాణిజ్యం సాగించేందుకు ముందుకు రావాలిన ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇరుదేశాలకు ఈ ట్రేడ్ డీల్ విషయం చేకూరడంతోపాటు సంతృప్తి చెందాలి అప్పుడే ఈ ఒప్పందం ఖరారవుతుందని లేదంటే ఎలాంటఒ ఒప్పందం ఉండదని తేల్చి చెప్పారు. అలాగే బ్రిటన్, కెనడా, యూరప్‌ల వంటి దేశాలతో కనీసం ఒకటి లేదా రెండు స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు జరుగుతాయని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా 2017 నాటికి వస్తువుల సేవల కోంస సుమారు రూ.2 లక్షల కోట్లు లక్ష్యం ఉందని, దీన్ని 2030 కన్నా సాధించగలమని చెప్పారు. ఈ మేరకు పరస్పర వస్తువుల ప్రమాణాల గుర్తింపు ఒప్పందం విషయం గురించి ప్రస్తావిస్తూ, భారత్‌కి ఏ కారణం చేతన ఎక్కువ ఎంఆర్ఎలు ఇవ్వడానికి సంకోచిస్తున్నారని ప్రశ్నించారు. బహుశా అధిక నాణ్యత వస్తువుల సేవలను అందించగల భారత్ సామర్థ్యంపై విశ్వాసం రావడానికి మరికొంత సమయం కావాలేమో అని వ్యంగ్యంగా అన్నారు. అలాగే భారత్‌కి సరఫరా చేసే నాణ్యత నియంత్రణ ఆర్డర్‌లను కూడా పెంచాలని నొక్కి చెప్పారు. మీరు ఎంఆర్ఎంలను ఇచ్చినట్లుగానే భారత్ కూడా మీకు ఇస్తుందని తేల్చి చెప్పారు. క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్‌పై కూడా భారత పరిశ్రమలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని, ఈ విషయంలో ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం లేదని అన్నారు.

## మత విద్వేష ప్రసంగాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం
### కఠిన చర్యలు చేపట్టాలని రాష్ట్రాలకు ఆదేశం - మతం పేరుతో మనం ఎక్కడికి పోతున్నామని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశంలో పెరుగుతున్న మత విద్వేష ప్రసంగాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది 21వ శతాబ్దం. మతం పేరుతో మనం ఎక్కడికి పోతున్నాం..? అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదు కోసం వేచి చూడకుండా విద్వేష ప్రసంగాలు చేసినవారిపై సుమోటోగా చర్యలు తీసుకోవాలని ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. మత తటస్థ దేశంలో విద్వేషపూరిత ప్రసంగాల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించింది. దేశంలోని ముస్లింలను లక్ష్యంగా చేసుకొని భయభ్రాంతులకు గురి చేయడం ఎక్కువైందని, దానిని నిలువరించేందుకు జోక్యం చేసుకోవాలని కోరుతూ షహీన్ అబ్దుల్లా అనే వ్యక్తి పిటిషన్ వేశారు. ద్వేషపూరిత ప్రసంగాలు, నేరాలపై స్వతంత్ర, విశ్వసనీయ,నిష్పక్షపాత దర్యాప్తు జరిగేలా కేంద్రం, రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. దానిపై జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ హృషికేష్‌రాయ్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. తమ పరిధిలో జరిగిన ఇలాంటి ఘటనలపై(విద్వేష ప్రసంగాలపై) ఎలాంటి చర్యలు తీసుకున్నారో నివేదిక ఇవ్వాలని ఢిల్లీ,యుపి,ఉత్తరాఖండ్ ప్రభుత్వాలను ధర్మాసనం ఆదేశించింది. అబ్దుల్లా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్‌సిబల్ తన వాదన వినిపించారు. ఇటీవల ఢిల్లీలో జరిగినో విరాట్ హిందూసభ్ణ గురించి ఆయన ప్రస్తావించారు.

ఆ సభలో వెస్ట్ ఢిల్లీ బిజెపి ఎంపి పర్వేశ్‌వర్మ చేసిన ప్రసంగంలో ఓ మతాన్ని ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యల్ని సిబల్ గుర్తు చేశారు. అదే సభలో జగద్‌గురు యోగేశ్వర్ ఆచార్య చేసిన కఠిన వ్యాఖ్యల్ని న్యాయమూర్తులు కూడా గుర్తు చేశారు. విద్వేష ప్రసంగాలు చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రాల్లోని ప్రభుత్వాలకు ఆదేశించినందుకు ధర్మాసనానికి సిబల్ కృతజ్ఞతలు తెలిపారు. అందుకు ధర్మాసనం స్పందిస్తూ.. అది తమ బాధ్యత అని పేర్కొనడం గమనార్హం.

## అగ్ని ప్రైమ్ క్షిపణి పరీక్ష సక్సెస్!



న్యూఢిల్లీ, అక్టోబరు21: ఖండాంతర క్షిపణి అగ్ని ప్రైమ్‌ను భారత రక్షణ,పరిశోధనా విభాగం శాస్త్రవేత్తలు విజయవంతంగా పరీక్షించారు. అణ్వాయుధాల్ని మోసుకుపోగల సామర్థ్యమున్న ఈ క్షిపణిని ఒడిషాలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం ఐలాండ్ నుంచి ప్రయోగించారు. నిర్దేశించిన లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించిందని రక్షణశాఖ అధికారులు తెలిపారు. వరుసగా మూడోసారి జరిపిన పరీక్షలు విజయవంతం కావడంతో క్షిపణి వ్యవస్థ కచ్చితత్వం పట్ల విశ్వసనీయత ఏర్పడిందని వారు పేర్కొన్నారు. రాడార్, టెలిమెట్రీ, ఎలక్ట్రో ఆప్టికల్ సిస్టమ్స్‌లాంటి ట్రాకింగ్ సిస్టమ్స్‌ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా అగ్ని ప్రైమ్ బాలిస్టిక్ మిస్సైల్ పనితీరును మదింపు చేసినట్లు తెలిపారు. ఈ మిస్సైల్ రెండు పరీక్షలు గతేడాది జూన్, డిసెంబర్ నెలల్లో నిర్వహించగా విజయవంతంగా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేశాయి. అగ్ని ప్రైమ్ నవతరానికి చెందిన అత్యాధునిక క్షిపణి. ఇది 2000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. అణుసామర్థ్యం కలిగినది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2114, ఐదుగురు మృతి
## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,38.636

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2114 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,38,636కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,84,646 మంది కోలుకోగా 25,037మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,953కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,29,105కి చేరగా,79,78,077మంది వరకు కోలుకున్నారు.1,48,378మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,18,714కి చేరింది.అందులో 67,43,052మంది కోలుకున్నారు.71,339మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,67,390కి చేరింది.అందులో 40,24,171మంది కోలుకున్నారు.40,295మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,90,016కి చేరింది.అందులో 35,48,276మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

## భారీ డ్యామ్‌ను కూల్చేందుకు రష్యా కుట్ర
## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**కీవ్, అక్టోబరు21:** ఓ భారీ ఆనకట్టను కూల్చేందుకు రష్యా కుట్ర పన్నుతోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. దక్షిణ ఉక్రెయిన్‌లోని కఖోవ్కా జల విద్యుత్ డ్యామ్‌ను పేల్చి భారీ విధ్వంసం సృష్టించాలని రష్యా ప్రయత్నిస్తోందని జెలెన్‌స్కీ అన్నారు. యూరోపియన్ యూనియన్ నేతలతో జెలెన్‌స్కీ ఓ వీడియోకాల్‌లో మాట్లాడుతూ రష్యాపై ఈ ఆరోపణలు చేశారు. జెలెన్‌స్కీ చెబుతున్న డ్యామ్ ప్రస్తుతం రష్యా ఆధీనంలోనే ఉందన్నది గమనార్హం. ఆ డ్యామ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఉక్రెయిన్ దళాలు సమీపంలోకి చేరుకుంటున్నాయి. జెలెన్‌స్కీ ఆరోపణలను రష్యా ఖండించింది. ఉక్రెయిన్ దళాలే ఆ డ్యామ్‌పై క్షిపణులను ప్రయోగిస్తున్నాయని రష్యా అంటోంది. ఖెర్సాన్ ప్రాంతంలోని నీపర్ నదిపై నిర్మించిన ఈ డ్యామ్‌ను రష్యా స్వాధీనం చేసుకోవడం పట్ల జెలెన్‌స్కీ అసహనంతో ఉన్నట్లుగా భావిస్తున్నారు. డ్యామ్‌పై ఉక్రెయిన్ దళాలు జరిపిన దాడిలో తమ సైనికులు నలుగురు మరణించారని రష్యా తెలిపింది. కాగా, ఇప్పటికే తమ దేశానికి చెందిన మూడోవంతు విద్యుత్ వ్యవస్థలను రష్యా ధ్వంసం చేసిందని జెలెన్‌స్కీ చెబుతున్నారు.

# ఆర్టీసి బస్సు దగ్ధం!

## ప్రయాణికులు సురక్షితం



**గుడివాడ, అక్టోబరు 21 ప్రభాతవార్త:** ప్రయాణీకులతో వెళుతున్న ఆర్టీసి బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా బస్సు దగ్ధమైన సంఘటన శుక్రవారం కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలంలోని వెంట్రప్రగడలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాలు ప్రకారం గుడివాడ డిపోకు చెందిన ఆర్టీసి బస్సు విజయవాడ వెళుతుండగా వెంట్రప్రగడ గ్రామం వద్ద బస్సులోని బానెట్‌లో ఒక్కసారిగా పొగలు రావడంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులు, బస్సు డ్రైవర్, కండెక్టర్‌లు భయంతో ఒక్కసారిగా బస్సులో నుండి బయటకు దిగిపోయారు. అయితే క్షణాల్లో పొగలు భారీస్థాయిలో ఎగిసిపడి మంటలు చెలరేగిపోయాయి. దీంతో బస్సు పూర్తిగా మంటల్లో దగ్ధం అయిపోయింది. దీంతో సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది దగ్ధమవుతున్న బస్సులోని మంటలను అదుపు చేశారు. భయంతో కంగారుగా బస్సు దిగిపోయిన ప్రయాణీకులు తమ వస్తువులను, బ్యాగులను బస్సులోనే వదిలివేయడంతో అవి కూడా పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న పామర్రు సిఐ వెంకటనారాయణ, ఎస్ఐ తాతాచార్యులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆర్టీసి అధికారులతో మాట్లాడి ప్రయాణీకులను వేరే బస్సులో తరలించారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణీకులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గుడివాడ - విజయవాడ రహదారిలో ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిల్లో పెట్టుకుని ప్రయాణం చేయాల్సి వస్తుందని, ఈ రహదారిపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా, పూర్తి భరోసాతో ప్రయాణాలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# అడవి జంతువుల నుండి పంటల రక్షణకు సోలార్ ఫెన్సింగ్

**మామిడికి ప్రత్యామ్నాయంగా బొప్పాయి, జామ పంటలు - మామిడి రైతుల కోసం ప్రతి మండలంలో శిక్షణ తరగతులు - ప్రభుత్వ రాయితీ పొందడానికి ఇ-క్రాపింగ్ తప్పనిసరి - జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం**

**చిత్తూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** అటవీ సరిహద్దు ప్రాంతాల్లో రైతులు సాగు చేసే పంటల రక్షణకు సత్వరం సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో సభ్యులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో 23 మండలాల్లో ప్రధాన పంటగా మామిడి సాగు అవుతుందని మామిడి సాగుపై నవంబర్ 1వ తేదీ నుండి ప్రతి మండలంలో రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని సభ్యులు తీర్మానించారు. అలాగే మామిడికి ప్రత్యామ్నాయంగా ఇతర ఉద్యాన పంటలను ప్రోత్సహించడానికి కార్యాచరణ రూపొందించాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన కట్టమంచి బాలకృష్ణారెడ్డికి వైఎస్ఆర్ అచీవ్‌మెంట్ అవార్డు రావడంపై సభ్యులు హర్షం వెలిబుచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సభ్యులు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, గోవర్ధన్‌బాబీ, ధర్మానందరెడ్డి, శివప్రకాష్‌రాజు, రత్నారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ మామిడి పల్ప్ ఫ్యాక్టరీల ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి మామిడి రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు మొగ్గు చూపితే నాణ్యమైన పంటతో పాటు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. ఫ్యాక్టరీలు నేరుగా రైతుల నుండి పంటలను కొనుగోలు చేసే విధానంకు శ్రీకారం చుట్టాలని సభ్యులు కోరారు. జిల్లాలో పశువులకు చర్మ వ్యాధి తీవ్రంగా వుండటంతో 1.6 లక్షల పశువులకు వాక్సినేషన్ ఇవ్వడం జరిగిందని జిల్లా పశుసంవర్ధకశాఖ జెడి వెంకట్రావ్ పేర్కొన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ శేషగిరిరావు మాట్లాడుతూ పంట రుణాలు తీసుకొన్న రైతులు ఈ-క్రాప్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. రైతులు లేకుంటే నాలుగు శాతం వడ్డీ కోల్పోవడం జరుగుతుందని స్పష్టం చేశారు ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ విజయకుమార్‌రెడ్డి, ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ సంపత్‌కుమార్, పశుసంవర్ధకశాఖ జెడి వెంకట్రావ్, లీడ్ బ్యాంకు మేనేజర్ శేషగిరిరావు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి మధుసూధన్‌రెడ్డి, మార్కెటింగ్ ఎడి పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా సెరికల్చర్ అధికారి శోభారాణి, జిల్లా సివిల్ సప్లైయిస్ కార్పొరేషన్ మేనేజర్ మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 21 ప్రభాతవార్త** ప్రేమ విఫలం. అప్పుతీసిస్తే వారు చెల్లించకపోవటం అప్పు ఇచ్చిన వారి వత్తిడి పెరగటం. తాను ప్రేమించిన యువతి తిరస్కరించినట్లు చెబుతున్నారు. దాంతో జీవితం మీద విరక్తి చెందిన యువకుడు మణీంద్ర(మణి) శుక్రవారం వేకువజామున రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే పోలీసు ఎస్ఐ అనిల్ వివరించారు. కరోనా కష్టకాలంలో వాలంటీర్‌గా అద్భుతంగా సేవలందించారు. అయితే ఆ యువకుని తండ్రి ఆలయంలో పరిచారకుడుగా పని చేస్తున్నారు. దాంతో మణి ఆలయంలో ఉచిత సేవకుడుగా చేరారు. పిఆర్ఓ కార్యాలయం వద్ద ఉంటూ భక్తులను దర్శనాలకు తీసుకెళుతుంటారు. మణి వైజాగ్‌కు చెందిన ఓ యువతి ఆలయంలో పూజలకు రావటంతో ఆమెతో స్నేహం చేసాడని వైజాగ్‌కు 4సార్లు వెళ్లి వచ్చినట్లు చెబుతున్నారు. అయితే ఆ యువతి మణి ప్రేమను తిరస్కరించినట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. తాము వారి వివాహానికి అంగీకరించామని ఆయువతి తిరస్కరించిందని మాట్లాడటం మానుకుందని దాంతో మణి ఆత్మహత్యకు పాల్పడ్డాడనిరోదిస్తూ వివరించారు. మణి గురువారం రాత్రి 11.30గంటల వరకు పట్టణంలోనే తిరుగుతున్నట్లు సమాచారం. తరువాత శ్రీకాళహస్తికి సమీపంలోని గూడూరు-రేణిగుంట రైల్వే ట్రాక్‌పై మద్యం సేవించి రైలు కింద పడినట్లు పోలీసులు తెలిపారు. శరీరం ముక్కలు ముక్కలు అయ్యింది. శరీర భాగాలు విడిపోయాయి.

ముఖం బాగా నుజ్జు నుజ్జు అయ్యింది. మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టు మార్టం నిమిత్తం శరీరాన్ని పోస్టుమార్టం జరిపి బంధువులకు అప్పగించారు.

# విద్యావేత్త దాత దివంగత బదరినారాయణ స్ఫూర్తితో యువత రక్తదానం

**జగ్గయ్యపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో పలు విద్యాసంస్థలను నెలకొల్పటంలో కీలకపాత్ర వహించి, పేద విద్యార్థులను అక్కున చేర్చుకుంటూ, ప్రతిభావంతులను ఉన్నత చదువులకు ప్రోత్సహిస్తూ ఎందరో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించిన దివంగత సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్ పెనుగొండ బదరినారాయణ పుట్టినరోజు సందర్భంగా జెఆర్‌సి విద్యాసంస్థల విద్యార్థులు వందమంది రక్తదానం చేశారు. అంతే కాకుండా రక్తదాన ఆవశ్యకతను తెలియజేస్తూ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం ప్రభుత్వవైద్యశాలలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు.

తొలుత బదరినారాయణ చి త్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పిస్తూ ఆయన సతీమణి అనురాధ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెఆర్‌సి కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి-కరస్పాండెంట్ పెనుగొండ రాజీవ్, ప్రిన్సిపల్-వైస్‌ప్రిన్సిపాల్స్ జూటూరి వెంకటేశ్వర్లు, కెవిన్ రమేష్, జెల్లా తిరుపతిరావు, వివిఎల్ నారాయణరావు, అధ్యాపకులు, ప్రభుత్వవైద్యులు విజయరామన్, రాజ్‌కుమార్,

శ్రీధర్, జగ్గయ్యపేట రక్తనిధి సిబ్బంది ప్రేమ్, నాగరాజు, సుధాకర్, జెఆర్‌సి-విశ్వభారతి డిగ్రీ కళాశాలల జాతీయ సేవా విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ కూచిపూడి నాట్య దినోత్సవం

## మంత్రముగ్ధుల్ని చేసిన కౌముది అవార్డు గ్రహీత ఉజ్వల

**జగ్గయ్యపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ మ్యూజిక్ కళాశాలలో పద్మభూషణ్ వెంపటి చినసత్యం జయంతి సందర్భంగా శుక్రవారం నిర్వహించిన 3వ ప్రపంచ కూచిపూడి నాట్య దినోత ్సవం-2022 వేడుకల్లో మహా బృందం నాట్య కార్యక్రమంలో జగ్గయ్యపేట చేగు విద్యాలయ విద్యార్థిని కౌముది అవార్డు గ్రహీత దుడకా ఉజ్వల చేసిన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధుల్నిచేసింది. బాలిక ఉజ్వల జగ్గయ్యపేట చేగు హైస్కూలులో 2వ తరగతి చదువుతోంది. ఇంతకు ముందు 1వ తరగతి చదువుతుండగానే విశాఖపట్నానికి చెందిన భారత్ ఆర్ట్ ్స అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన పధఝురి సంప్రదాయ సంగీత నృత్య పోటీల్లో పాల్గొన్న ఉజ్వల నాట్య కౌముది అవార్డు పొందింది. స్థానిక నృత్య శిక్షకురాలు భారతీదేవి వద్ద కూచిపూడి నాట్యశిక్షణ పొందుతూ పలు పోటీల్లో కూడా పాల్గొంటూ జగ్గయ్యపేట ఖ్యాతి ఇనుమడింపజేస్తోంది. ఉజ్వల తండ్రి జనార్ధనరావు పెనుగంచిప్రోలు మండల తహసీల్ధార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తుండగా తల్లి శ్వేత గృహిణి. పిన్న వయసులో శాస్త్రీయ నృత్యంలో అసాధరణ ప్రతిభాపాటవాలను ప్రదరి ్శంచిన బాలిక ఉజ్వలను చేగు విద్యాలయ ప్రిన్సిపాల్ రాయపూడి నరసింహారావు మేనేజ్మెంట్ తరపున ప్రత్యేకంగా అభినందించారు. ఈచిన్నారిని ఆదర్శంగా తీసుకుని ఆసక్తివున్న రంగాల్లో బాలలు రాణించాలని పేర్కొంటూ శిక్షణ ఇచ్చిన భారతీదేవిని ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ప్రశంశించారు.వ ప్రపంచ కూచిపూడి నాట్య దినోత ్సవం-2022 వేడుకల్లో మహా బృందం నాట్య కార్యక్రమంలో జగ్గయ్యపేట చేగు విద్యాలయ విద్యార్థిని కౌముది అవార్డు గ్రహీత దుడకా ఉజ్వల చేసిన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధుల్నిచేసింది. బాలిక ఉజ్వల జగ్గయ్యపేట చేగు హైస్కూలులో 2వ తరగతి చదువుతోంది. ఇంతకు ముందు 1వ తరగతి చదువుతుండగానే విశాఖపట్నానికి చెందిన భారత్ ఆర్ట్ ్స అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన పధఝురి సంప్రదాయ సంగీత నృత్య పోటీల్లో పాల్గొన్న ఉజ్వల నాట్య కౌముది అవార్డు పొందింది. స్థానిక నృత్య శిక్షకురాలు భారతీదేవి వద్ద కూచిపూడి నాట్యశిక్షణ పొందుతూ పలు పోటీల్లో కూడా పాల్గొంటూ జగ్గయ్యపేట ఖ్యాతి ఇనుమడింపజేస్తోంది. ఉజ్వల తండ్రి జనార్ధనరావు పెనుగంచిప్రోలు మండల తహసీల్ధార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తుండగా తల్లి శ్వేత గృహిణి. పిన్న వయసులో శాస్త్రీయ నృత్యంలో అసాధరణ ప్రతిభాపాటవాలను ప్రదరి ్శంచిన బాలిక ఉజ్వలను చేగు విద్యాలయ ప్రిన్సిపాల్ రాయపూడి నరసింహారావు మేనేజ్మెంట్ తరపున ప్రత్యేకంగా అభినందించారు. ఈచిన్నారిని ఆదర్శంగా తీసుకుని ఆసక్తివున్న రంగాల్లో బాలలు రాణించాలని పేర్కొన్నారు.



ఉజ్వలను అభినందిస్తున్న చేగు విద్యాలయ ప్రిన్సిపాల్ నరసింహారావు

# కర్నూలులో శాశ్వత ప్రాతిపదికన జ్యుడీషియల్ అకాడమి

**విజయవాడ, అక్టోబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రం లోని న్యాయాధికారులకు శిక్షణనిచ్చే రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీని శాశ్వత ప్రాతిపదికన కర్నూలులో ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అకాడమీని ప్రస్తుతానికి మంగళగిరిలో అద్దె భవనంలో ఏర్పాటు చేసేందుకు అనుమతినిచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత ఇప్పటి వరకు రాష్ట్రంలో జ్యుడీషియల్ అకాడమీ లేదు. దీంతో రాష్ట్రంలో జ్యుడీషియల్ అకాడమీ ఏర్పాటుకు హైకోర్టు న్యాయమూర్తుల కమిటీ సిఫారసులు పంపింది. ఈ సిఫారసులను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం కర్నూలులో అకాడమీ ఏర్పాటుకు అనుమతినిచ్చింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి జి.సత్యప్రభాకర్ పేరు మీద జీఓ జారీ అయ్యింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీలో ఉన్న సిబ్బందిలో 58.32 శాతం మించకుండా సిబ్బందిని మంజూరు చేస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. సిబ్బంది మంజూరు, మౌలిక సదుపాయాల కల్పన వివరాలతో తగిన ఉత్తర్వులను నేరుగా జారీ చేస్తామంది. ఈ ఉత్తర్వులకనుగుణంగా తగిన చర్యలు చేపట్టాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను కోరింది. కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేయాలని సంకల్పించిన ప్రభుత్వం ఇప్పటికే అక్కడ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్, రాష్ట్ర లోకాయుక్త కార్యాలయాలను ఏర్పాటు చేసింది.



చేయూతచెక్కును అందచేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

# సిఎం జగన్ పులి

## మంత్రి పెద్దిరెడ్డి

**పుంగనూరు, అక్టోబరు 21 ప్రభాతవార్త :** రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిది పులికున్న ధైర్యం ఉందని, ఎపుడూ ఒంటరిగానే పోరాడుతారని, ఇతరుల్లా గుంపులుగా రాడని రాష్ట్ర ఇంధన, అటవీ, పర్యావరణ, భూగర్భగనులశాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం 2346 మంది చేయూత లబ్దిదారులకు రూ.4.49కోట్ల మెగా చెక్కును అందచేశారు. ఈకార్యక్రమ ంలో ఆయన మాట్లాడుతూ దివంగత రాజశేఖరరెడ్డి మరణానంతరం జగన్‌ను అప్పటి ముఖ్యమంత్రి కిరణ్, చంద్రబాబులు కలసి జైలుపాలుచేశారన్నారు. అయినా, న్యాయంగా వెలుపలకు వచ్చి ఒంటి చేత్తో 151 సీట్లు సాధించి తనసత్తా ఏమిటో చాటారన్నారు. గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులు చంద్రబాబు, కిరణ్‌ల వల్ల రాష్ట్రానికి జరిగిన మంచి ఏమీలేదన్నారు. 2024 ఎన్నికలకోసం చంద్రబాబు ఎన్నితోక పార్టీలతో పొత్తుపెట్టుకున్నా తమకు నష్టమేమీ లేదని, ప్రజలు చంద్రబాబు, పవన్‌ల డ్రామాలు గమనిస్తున్నారన్నారు. పవన్ చెప్పులు చూపడం, మూడుపెళ్ళిళ్ళు చేసుకున్నా నష్టమేమీ లేదని మహిళలకు చెప్పడం లాంటి దిగజారుడుతనాలనుకూడా ప్రజలు గమనించారన్నారు. ఎన్నికలలో తాము చెప్పిన 98శాతం మేనిఫెస్టోలోని హామీలను అమలుచేశామని, కులమతవర్గ పార్టీల విచ క్షణలేకుండా తాము చేస్తున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలతో 2024 ఎన్నికలలో 151 కంటే ఎక్కువ సీట్లు సాధించి తీరుతామని ధీమా వ్యక్తంచేశారు. చంద్రబాబు, పవన్‌లు కుతంత్రాలు సాగిస్తూ ఎలాగైనా అధికారంలోనికి రావాలని కలలు కంటున్నారని, అది నెరవేరని కల అన్నారు. కిరన్, చంద్రబాబులు జిల్లా చరిత్రకు తీరని అపవాదులు తీసుకువచ్చారన్నారు. చంద్రబాబు తన మామకు వెన్నుపోటు పొడచి అధికారంలోనికి దొడ్డిదారిలోవచ్చి జిల్లా కీర్తిని అట్టడుగుకు తీసుకువచ్చారని, కిరణ్ తనకు ఎంతో ప్రాధాన్యతనిచ్చిన దివంగత నేత రాజశేఖరరెడ్డి కుమారుడు జగన్‌ను జైలులోపెట్టి తన అధికారాన్ని కాపాడుకు న్నారని ఇది కూడా చరిత్రహీనమన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోనికి రాగానే ఆసరా, చేయూత, అమ్మఒడి, విద్యాదీవెన, సున్నావడ్డీ, ఈబిసి నేస్తంపథకాలతో పాటూ మహిళా ఆర్భీలకు రూ.3వేలు వేతనం ఇవ్వడంతో వారి ఆర్థికస్థితి మెరుగుపరచర్నారు. వీటన్నింటిని గమనించి మహిళలు జగన్మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని, ఆయనను మరింత మెజార్టీతో మరోసారి సిఎం అయ్యేలా కలసికట్టుగా కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో తితిదే సభ్యుడు పోకల అశోక్‌కుమార్, ఎన్ఆర్ఇజిఎస్ రాష్ట్రసభ్యుడు ముత్తంశెట్టి విశ్వనాథ్, రాష్ట్ర జానపదకళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి, పిఎంకే ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్, జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు, డిసిసిబి ఛైర్మన్ రెడ్డెమ్మ,

వైకాపా రాష్ట్ర కార్యదర్శులు పెద్దిరెడ్డి, బైరెడ్డిపల్లి కృష్ణమూర్తి, ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి, ఛైర్మన్ అలీంబాషా, ఆర్టీసియూనియన్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ నాగరాజారెడ్డిలతో పాటూ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీనాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీ : ముగ్గురు విద్యార్థులు దుర్మరణం

**మూడు కుటుంబాల్లో విషాదం నింపిన రోడ్డు ప్రమాదం**

**కడప క్రైం, అక్టోబరు 21, ప్రభాతవార్త:** కడప నగరంలోని రిమ్స్ రహదారిలో గురువారం రాత్రి 11.30 గంటల సమయంలో స్పిరిట్ కళాశాల సమీపం మలుపు వద్ద రెండు బైక్‌లు పరస్పరం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడు రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నాలుగో యువకుడికి తీవ్ర గాయాలై రిమ్స్‌కు తీసుకొచ్చారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కడపలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కడపనగరంలోని ప్రభుత్వ హోమియోపతి కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న బాబునూరి భవానీ శంకర్(21) మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అతని సీనియర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న షేక్ దొడియం జాఫర్ బాషా(22)లు గురువారం రాత్రి రిమ్స్‌కు వెళ్లి తిరిగి స్కూటలో కడప నగరంలోకి బయలుదేరారు. కడపలోని జుమ్మామసీదు వీధిలో నివాసం ఉంటున్న నాగబాల సాయికృష్ణ(22) అనే యువకుడు తన అవ్వ గారి ఊరి యువకుడు ఎలక్ట్రీషియన్ పని చేసే షేక్ హుసేన్(21)ను తమ ఇంటి వద్దకు పిలిపించాడు. ఇద్దరు కలిసి రిమ్స్ వైపు బయలుదేరారు. సంఘటన స్థలానికి చేరుకేనే సరికి రెండు బైక్‌లు వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన చోటే సాయికృష్ణ, హోమియో వైద్య విద్యార్థి భవానీశంకర్‌లు అక్కడికక్కడే మృతి చెందారు, షేక్ హుసేన్ తీవ్ర గాయాలతో ప్రస్తుతం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనలో మృతుల బంధువులు రోదనలు రిమ్స్ మార్చురీ వద్ద మిన్నంటాయి. ప్రమాదకరమైన మలుపు, అతివేగం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రిమ్స్ సీఐ సదాశివయ్య తెలిపారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన జగ్గయ్యపేట డిఎవి విద్యార్థులు



**జగ్గయ్యపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** డిఏవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో బిడిఎల్ బానూర్ పాఠశాలలో ఈనెల 17, 18 తేదీల్లో జరిగిన జోనల్ లెవల్ జాతీయ ఆటల పోటీలోల పాల్గొన్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట విశాఖ స్టీల్‌ప్లాంట్ డిఏవి విద్యార్థులు నలుగురు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ధరమ్ వీర్‌సింగ్ తెలిపారు. విద్యార్థులు సాయితేజ, సుప్రియ, నిఃల్, ప్రణీత్‌లను అభినందించారు. రన్నింగ్, లాంగ్ జెంప్, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, హైజెంప్, కబడ్డీ, కోకో, టేబుల్ టెన్నీస్, బ్యాడ్మింటన్, చదరంగం, క్రికెట్ తదితర గేమ్స్‌లో వీరు పాల్గొని ప్రధమ, ద్వితీయ స్థానాలు సాధించినట్లు వివరించారు. ఈసందర్భంగా విహెచ్‌పి హెచ్ఆర్ రవీంద్రకుమార్, ఫైనాన్స్ మేనేజర్ బలరామ్, ఏజిఎం కిరణ్‌కుమార్, పిఇటి శ్రీధర్, పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

# పోలీసులు నిస్వార్థ త్యాగ ధనులు

## వారు అందించే సేవలు అమూల్యం: వక్తలు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య వ్యవస్థకు రక్షణగా నిలిచే పోలీసులు త్యాగ ధనులని, నిస్వార్ధంగా విధి నిర్వహణలో సమాజానికి వారు అందించే సేవలు అమూల్యమని పలువురు వక్తలు శ్లాఘించారు. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అడపా నాగమురళి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ, చిల్లకల్లు పోలీసులు, పలు ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బంది, సామాజిక సేవికులు, విద్యాసంస్థల విద్యార్థినీ, విద్యార్థులు పురవీధుల్లో శాంతి ర్యాలీ నిర్వహించారు. తొలుత పట్టణ, చిల్లకల్లు పోలీస్‌స్టేషన్లలో అమరవీరుల స్తూపానికి పూలమాలలు అలంకరించి సెల్యూట్‌చేశారు. శాంతి ర్యాలీ పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ నిరంతరం అసాంఘిక శక్తులతో పోరాడుతూ ప్రాణాలను పణంగాపెట్టి విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు అభినందనీయులన్నారు. నిరంతరం విధి నిర్వహణలో నిమగ్నమై, పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని, ప్రజలకు భద్రత కల్పిస్తున్నారని వారుచేసే సేవలకు ప్రత్యామ్నాయంలేదని పేర్కొన్నారు.

161 ఏండ్ల క్రితం పది మంది పోలీసులను నిర్ధాక్షిణ్యంగా చంపివేసిన దుర్ఘటన నుండి వారి త్యాగాలను స్మరిస్తూ పోలీసు అమరవీరుల దినోత్సవాని ్న ప్రతి ఏడాది అక్టోబర్ 21వ తేదీన నిర్వహించుకోవటం జరుగుతుందని సిఐ నాగమురళి అన్నారు. కార్యక్రమాల్లో సిఐ నాగమురళి, ఎస్ఐలు బి వెంకటరామారావు, సిహెచ్ చినబాబు, పోలీసు సిబ్బంది, సచివాలయాల మహిళా పోలీస్, హోం గార్డులు తదితరులు పాల్గొన్నారు.

కాగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ఘనంగా నివాళు లర్పించారు. నిరంతరం శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములవుతున్న పోలీసులను అభినందించారు.

## బెజవాడలో నకిలీ సిగిరెట్ల దందా - పట్టుకున్న భవానీపురం పోలీసులు

**విజయవాడ క్రైం, అక్టోబరు 21, ప్రభాతవార్త:** గొల్లపూడి, సితార సెంటర్, నలంద కళాశాల వద్దా రోడ్ పక్కన ఆపి ఉన్న వాహనంలో ఈ నెల 4న గోల్డ్ విమల్ అనే పేరుతో 184 అట్టపెట్టెలలో ఉన్న గోల్డ్‌ఫ్లాక్ సిగిరెట్ పెట్టెను పోలిన లోగోతో ఉన్న సిగిరెట్ ప్యాకెట్లు రూ.44లక్షల16వేల విలువ గల వాటిని భవానీపురం ఎస్ఐ సత్యన్నారాయణ పట్టుకున్నారు. శుక్రవారం గొల్లపూడి మహాత్మాగాంధీ హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్, పార్సెల్ ఆఫీసుల వద్ద అదే నకిలీ లోగోలతో 44 ప్లాస్టిక్ బ్యాగుల్లో ఉన్న రూ.21లక్షల36వేల విలువ గల నకిలీ సిగిరెట్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం మీద రూ.65లక్షల52వేల విలువ గల సరుకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నకిలో లోగోలతో సిగిరెట్లను తయారుచేయడం, రవాణా చేయడం, విక్రయించడం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## రాజధానిపై ఎపి హైకోర్టు తీర్పుపై నవంబరు1 సుప్రీంలో విచారణ

**విజయవాడ, అక్టోబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధానిపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ సుప్రీం కోర్టు విచారణ నవంబరు1 చేపట్టనున్నది., సీజెఐ యుయు లలిత్ నవంబర్ 1వ తేదిన పిటిషన్ విచారణకు అనుమమతినిచ్చారు. ఇప్పటికే ఈ పిటిషన్‌పై సుప్రీరం కోర్టు రిజిస్ట్రీ నెంబరును ఇచ్చింది, కేసు ప్రాధాన్యత దృష్ట్యా నిన్ననే విచారించాలని ప్రభుత్వ న్యాయవాదులు సుప్రీం కోర్టును కోరారు. కనీసం నేడైన విచారించాలని కోరారు. అమరావతి విషయంలో హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. అమరావతిపై దాఖలైన నిటిషన్ త్వరగా విచారణ చేయాలంటూ సీజెఐ ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది.

# అమర వీరుల త్యాగ నిరతి వెలకట్టలేనిది : గవర్నర్



**విజయవాడ, అక్టోబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలర్పించిన ధైర్యవంతులకు రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరి చందన్ నివాళి క్రటించారు. అమర వీరుల త్యాగాలన దేశం ఎప్పటికీ మరువదన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీరుల స్మరణ, పౌరులుదగా మన కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు.

వారి అత్యున్నత త్యాగానికి ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలపాలన్నారు. ఆ మేరకు రాజభవన్ నుండి ఒక ప్రకటనను విడుదల చేశారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న విఆర్వో సంఘ ప్రతినిధులు

# రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతాం

**విఆర్వో అసోసియేషన్ అధ్యక్షుడు బిహెచ్ రవీందర్ రాజు**

**విజయవాడ, అక్టోబరు 21, ప్రభాతువార్త" :** అధికారుల వైఖరి ఇలాగే కొనసాగితే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవిన్యూ అధికారులందరూ రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బిహెచ్. రవీందర్ రాజు అన్నారు. శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న సుమారు 15వేల మంది గ్రామ రెవెన్యూ అధికారులు తీవ్ర పనివత్తిడికి గురై ఈ మధ్యకాలంలో చాలామంది గుండెపోటుతో చనిపోతున్నారని, విధి నిర్వాహణలో యాక్సిడెంట్ల పాలవుతున్నారని, సమయపాలన లేకుండా విధులు నిర్వహించాలని అధికారుల వత్తిడి చేయడం పట్ల ఏపి రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం కొంతమంది అధికారులు తహసీల్దార్ల వైఖరికి నిరసనగా అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆర్డీవోలకు తహసీల్దార్లకు సమయపాలన ప్రకారం పనిచేస్తామని సెలవు, పండుగ దినాలలో కూడా పనిచేయడంతో ఆరోగ్యం దెబ్బంతింటోందని, సర్వే విషయంలో మ్యాన్ పవర్ లేకుండా టార్గెట్లు పెట్టి తహసీల్దార్లు వత్తిడి చేయడం, విఆర్వోలు సర్వేకు పెట్టుబడి పెట్టాలని ఒత్తిడి చేయడంపై కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని, సిఎం చెప్పిన ప్రకారం పారదర్శకంగా పనిచేస్తున్న రాత్రి పగలు అని సమయపాలన లేకుండా చేసే పనిలో తప్పులు జరిగితే గ్రామ రెవిన్యూ అధికారులను బాధ్యులను చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జెఎసి రెవెన్యూ ఛైర్మన్ ప్రభుత్వం ప్రస్తుతం గ్రేడ్ టు విఆర్వోలకు సర్వే పరీక్ష షెడ్యూలు డేటు విడుదల చేసిందని, నేను కూడా ఉద్యోగ భవిష్యత్తు కోరుకునే నాయకుడినే అని చెప్పుకు తిరిగే బొప్పరాజు వెంకటేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది స్పోర్ట్స్‌లో పాల్గొంటున్న సందర్భంగా ఖరారు తేదీని పోస్ట్‌పోన్ చేయమని లేఖ రాయడం అత్యంత బాధాకరమని రెవెన్యూ జెఏసి ఛైర్మన్ శ్రీవాస దివాకర్ దుయ్యబట్టారు. కార్యక్రమంలో పలువురు విలేజ్ రెవ్యూ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# శరీర ధర్మాలకు అనుకూలంగా నడిస్తే రోగాలుండవు

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :**
మన శరీరాన్ని సృష్టించిన సృష్టికర్త కొన్ని శరీర ధర్మాలను శరీరం కొరకు రూపొందించటం జరిగిందని ఆ ధర్మాలకు అనుకూలంగా నడిస్తే రోగాలు,రొప్పులు ఉండవని అవగాహన సంస్థ ఆరోగ్యసభలో ప్రముఖ ప్రకృతి జీవన విధాన ప్రచారకులు డాక్టర్ బి.ఎస్.కృష్ణవేణి అన్నారు.సంస్థ కార్యాలయంలో ప్రకృతి జీవన విధానంపై అవగాహన సభ జరిగింది.ఈ విధానంలో కృషిచేస్తున్న డాక్టర్ కృష్ణవేణిని సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.సభలో ప్రకాశం జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ ప్రకృతి జీవన విధాన ప్రచారకులు డాక్టర్ బి.ఎస్.కృష్ణవేణి మాట్లాడుతూ నాగరికత ఇంత పెరగకముందు మానవుడు శరీర ధర్మాలను గౌరవించడం వల్ల ఆరోగ్యవంతంగా జీవించగలిగాడన్నారు.ఇప్పటివరకు ఏ వైద్యవిధానాన్ని అవలంభిస్తున్నా,ఏ మందులు వాడుతున్నా శరీరాన్ని బాగుచేసుకుందాము,ఆరోగ్యాన్ని అనుభవిద్దాము అన్నఆర్తి,స్ఫూర్తి ఉన్నవాళ్ళు ఈదినచర్య సంజీవని సహకరిస్తుందన్నారు.కార్యక్రమానికి యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో యోగాచార్యులు కొండయ్య,డాక్టర్ సిహెచ్ సుశీలలు ప్రసంగించారు.

# వృద్ధాప్య ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేదంతో చక్కటి పరిష్కారం

## --ఆయుర్వేద వైద్యులు గోపాలన్

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :**
వృద్ధాప్యంలో వచ్చే దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేద వైద్యంతో చక్కటి పరిష్కారం లభిస్తుందని ఆయుర్వేద వైద్య నిపుణులు,స్నిగ్ధ ఆయుర్వేద వైద్యశాల నిర్వాహకులు డాక్టర కె.ఎస్.ఆర్.గోపాలన్ పేర్కొన్నారు.జాతీయ ఆయుర్వేద డే వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదిక వద్ద గోపాలన్ వృద్ధాప్యంలో వచ్చే వ్యాధులపై వయోవృద్ధులకు విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయుల జీవనంలో అంతర్భాగమైన ఆయుర్వేద వైద్యంలో అన్ని రకాల వ్యాధులకు చక్కటి పరిష్కార మార్గాలు లభిస్తాయన్నారు.ఆయుర్వేదం వ్యాధికారక మూలాలపై పనిచేసి రోగికి పూర్తిస్థాయి స్వస్థత చేకూరుస్తుందన్నారు.ముఖ్యంగా మహిళలు,వయోవృద్ధుల్లో ఎముకల సాంద్రత క్షీణించి,ఎముకలు గుల్లబారి నడవలేని స్థితిలో చాలామంది మంచానికే పరిమితమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.సీనియర్ సిటిజన్లు ఎక్కువగా పార్కిన్సన్,దృష్టిలోపం,గుండె,మూత్రపిండాల సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు.నలభైఏళ్ళు పైబడిన స్త్రీలల్లో రక్తహీనత కారణంగా వారిలో వివిధ రకాల వ్యాధులు దరిచేరుతున్నాయన్నారు.ఆయుర్వేద మందులతో వేడి చేస్తుందనే అపోహల్లో వాస్తవం లేదన్నారు.రోగుల శరీరతత్వాన్ని బట్టి వారికి అనుగుణమైన మందులు అందుబాటులో ఉన్నాయన్నారు.కేంద్ర ఆయుష్ శాఖ ఆయుర్వే వైద్యాన్ని ప్రోత్సహించేలా ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడం శుభపరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య,డాక్టర్ సుదర్శన్,పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# వర్సిటీకి చేరిన గ్రీన్ యూనివర్సిటీ అవార్డు ధృవీకరణ పత్రం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు21, ప్రభాతవార్త:** న్యూయార్క్‌కి చెందిన గ్రీన్ మెంటార్ సంస్థ ఏఎన్‌యుకు ప్రకటించిన అంతర్జాతీయ గ్రీన్ యూనివర్సిటీ ర్యాంకు ధృవీకరణ పత్రం వర్సిటీకి చేరింది. ఐక్యరాజ్యసమితీ ఆర్థిక, సామాజిక మండలి ప్రత్యేక హోదా



కలిగిన ఈ సంస్థ నిర్వహించిన సర్వేలో ఏఎన్‌యుకు అవార్డు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ కీర్తిప్రతిష్టలు ప్రపంచ వ్యాప్తంగా నలుదిశలా వ్యాప్తి చెందుతున్నాయని పేర్కొన్నారు. ఈ స్థాయికి వచ్చేందుకు వర్సిటీలో ప్రతీ ఒక్కరు తోడ్పాటునందించారని అన్నారు. ఈ సందర్భంలో రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ఐక్యుఏసి డైరెక్టర్ ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులకు వరాలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు21, ప్రభాతవార్త:** వర్సిటీలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు వర్సిటీ త్వరలో తీపికబురు చెప్పనుంది. ఎన్నో ఏళ్ళుగా అతిథి అధ్యాపకుడు అనే హోదా మార్చాలని చేస్తున్న అభ్యర్థనలను ప్రస్తుత వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ పరిగణలోకి తీసుకున్నారు. త్వరలోనే అతిథి అధ్యాపకుల హోదాను మార్చేందుకు




చర్యలు తీసుకుంటామని వీసి హామీ ఇచ్చారు. శుక్రవారం వర్సిటీలోని అతిథి అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీసి రాజశేఖర్ మాట్లాడుతూ వర్సిటీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న వీరు ఇతర యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అతిథి అధ్యాపకుడు అనే పదానికి గుర్తింపు ఇవ్వడంలేదని పలువురు తనదృష్టికి తెచ్చారని, వారి భవిష్యత్ దృష్ట్యా వర్సిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. అతిథి అధ్యాపకులకు త్వరలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని స్పష్టంచేశారు. వర్సిటీ త్వరలో నాక్ రీఅక్రిడిటేషన్‌కు వెళ్ళనుందని దానికి అతిథి అధ్యాపకులంతా తమవంతు సహకారం అందించాలన్నారు.
రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి , రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ఆర్ట్స్, సైన్స్, ఇంజనీరింగ్ ఆర్కిటెక్చర్ కళాశాలల అతిథి అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఈస్ట్రోజన్ తేడాలతోనే పార్కిన్‌సన్ వ్యాధి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు21, ప్రభాతవార్త:** పార్కిన్‌సన్ వ్యాధికి ఈస్ట్రోజన్ హార్మోన్లలో వచ్చే తేడాలే కారణమని నాగాలాండ్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ వై.శరత్‌చంద్ర అన్నారు. ఏఎన్‌యు ఫార్మశీ కళాశాల, ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లు సంయుక్తంగా శుక్రవారం న్యూరో బయాలజీ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు పార్కిన్‌సన్స్ డిసీస్ మోడలింగ్ యూసింగ్ డ్రొసొఫిల అనే అంశంపై డా॥సుబ్బిరాజు ఎండోమెంట్ లెక్చర్ జరిగింది. ఈసందర్భంగా శరత్‌చంద్ర మాట్లాడుతూ డ్రొసొఫిల నమూనాలను ఉపయోగించి పార్కిన్‌సన్స్ వ్యాధిపై జరిగిన పరిశోధనలను వివరించారు. ఈ లక్షణాలు ఎక్కువగా మగవారిలో కన్పిస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏపిఏస్ సెక్రటరి ప్రొఫెసర్ ఎమ్.వి.బసవేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీళారాణిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా॥కె.ఇ.ప్రవల్లిక, డా॥సి.హెచ్.స్రుజని, డా॥ పి.రఘువీర్, డా॥రవిశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మహోన్నత సాహితీశిఖరం గుంటూరు శేషేంద్రశర్మ

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** ఆధునికాంధ్ర సాహిత్యంలో శరత్కాల చంద్రునిలా మండే సూర్యునిలా కవితాకిరణాలు ప్రసరింపచేసిన మహోన్నత సాహితీ శిఖరం గుంటూరు శేషేంద్రశర్మ అని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో కవి శేషేంద్రశర్మ జయంతి కార్యక్రమం జరిగింది.శేషేంద్ర శర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ అక్షరాల్లో అగ్నిపర్వత విస్ఫోటనాలు,అంతరాంతరాల్లో అతి శీతల హిమాలయాలు ఇలా విభిన్న పార్శ్వాల సంగమ స్వరూపమై సాక్షాత్కరించి గొప్పకవి శేషేంద్రశర్మ అన్నారు.రచయిత బండి జమదగ్ని , నాటక రచయిత కావూరి సత్యనారాయణ , సంస్థ సభ్యులు మల్లేశ్వరరావు మొగిలి రవిచంద్రలు శేషేంద్రశర్మ కవితల్ని ఆలాపించారు.

# ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డాక్టరేట్

**గుంటూరు విద్య, అక్టోబర్ 21, ప్రభాతవార్త :**
క్రోసూరు మండలంలోని హసనాబాద్ జిల్లా పరిషత్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మునీర్‌బేగ్‌కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టరేట్‌ను అందజేసింది.ఫిజికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఐ.దేవీ ప్రసాద్ పర్యవేక్షణలో "ఇన్వెస్టిగేషన్ ఆఫ్ ది చేంజేస్ ఆన్ సెలెక్టెడ్ హెల్త్ రిలేటెడ్ ఫిజికల్ ఫిట్‌నెస్ కాంపోనెంట్స్ అండ్ ఫిజియోలాజికల్ పెరామీటర్స్ ఇన్ రెస్పాన్స్ టు యోగిక్ ప్రాక్టిస్ అండ ఫిజికల్ ఎక్సర్‌సైజ్ అమాంగ్ మిడిల్ ఏజ్డ్ మెన్" అనే అంశంపై చేసిన పరిశోధనకు పిహెచ్‌డి ని అందజేసినట్లు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రీసెర్చ్ సెల్ కో ఆర్డినేటర్ ఆచార్య ఎల్ ఉదయకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.



# పోలీసులు చేస్తున్న త్యాగాలను గౌరవించాల్సిన బాధ్యత అందరిదీ

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** రాత్రనక, పగలనక 366రోజులూ ప్రజల జీవితాలకు,ఆస్తులకు రక్షణ,భద్రత కల్పిస్తున్న పోలీసులను వారి త్యాగాలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అవగాహన సంస్థ సభ్యులు అభిప్రాయపడ్డారు.అవగాహన సంస్థ కార్యాలయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు నివాళులర్పించే కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ వరదలు, భూకంపాలు,ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పోలీసులు అందించేసేవలు సదాస్మరించుకోవాలన్నారు.ఏదోకొందరు తప్పులు చేస్తునారని పోలీసులు అందర్ని తక్కువచూపు చూడరాదని వారు లేకపోతే మనం లేము అనే వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.వాణిజ్యవేత్త వెంకటరత్నం మాట్లాడుతూ దేవాన్ని కాపాడేవారు సైనికులైయితే అంతర్గత శత్రువుల నుండి ప్రజలను కాపాడి వారి భద్రతకు భరోసా ఇస్తూ సామాజిక ఆస్తులు రక్షించేది మన పోలీసులేనన్నారు.కార్యక్రమంలో అధ్యాపకులు,కవి,కె.జయకుమార్,సభలో పాల్గొన్నవారు అమరవీరులకు సెల్యూట్ చేస్తూ దేశభక్తి గీతాలను ఆలాపించారు.రాజశేఖర్,సాయిబాబు,రవిచంద్ర,తదితరులు గీతాలు ఆలాపించారు.




# బండి సాహితి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సామాజికసేవలు ప్రశంసనీయం

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** అల్లారుముద్దుగా పెంచుకున్న ఆకస్మిక మృతిని తట్టుకొని ఆమె జ్ఞాపకార్థం చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసుకొని గత నాలుగు సంవత్సరాలుగా విద్య వైద్య సేవలకు భూరి విరాళాలు అందిస్తున్న బండి సాహితి చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు అశోకరెడ్డి సుధారాని దంపతులు ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక బ్రాడీపేట శారదా నికేతన్ విద్యాసంస్థల్లో బండి సాహితిరెడ్డి చారిటబుల్ ట్రస్టు నాల్గవ స్ఫూర్తి దినోత్సవం సందర్భంగా పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు,జ్ఞాపికలు అందించారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మధ్య విమోచన ప్రచార కమిటీ చైర్మన్ వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ వారెన్ బఫెట్,బిల్‌గేట్స్,సుధా నారాయణమూర్తి వంటి వారి బాటలో తమకు తోచిన విధంగా అశోకరెడ్డి సుధారాణి దంపతులు సమాజాభివృద్ధికి కృషిచేస్తున్నారని అభినందించారు.సభకు అధ్యక్షత వహించిన శాసనమండలి సభ్యులు,ఎల్ అప్పిరెడ్డి మాట్లాడుతూ మహిళల విద్యావంతులైతే సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రాష్ట్ర సమాచార కమీషనర్ శామ్యూల్ జానాథన్,విద్యావేత్త గుమ్మ సాంబశివరావు,ఓరియంటల్ కళాశాల ప్రిన్సిపాల్ కోటిరత్నం,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్ ఉషాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# గృహఆర్థిక ప్రణాళిక అమల్లో మహిళలు కీలకం

**గుంటూరు విద్య, అక్టోబర్ 21, ప్రభాతవార్త :**
భారతీయ మహిళలు స్వతంత్ర్యంగా ఆర్థికనిర్ణయాలను తీసుకోవడంలో కాస్త వెనుకబడే ఉన్నారని అయితే గృహ సంబంధ ఆర్థిక ప్రణాళికలను స్వతంత్రంగా తయారు చేయడంలో మహిళలు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారని టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఫైనాన్షియల్ అవేర్‌నెస్ ఎమాంగ్ ఉమెన్ (మహిళల నడుమ ఆర్థిక అవగాహన) అధ్యయనం వెల్లడించిందని చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ గిరిష్ తెలిపారు.అద్యయనం వెల్లడించే దాని ప్రకారం మహిళలు అధికశాతం ఇప్పటికీ ఇంటి యజమానిపై ఆధారపడుతున్నారని,అయితే తమకు అవకాశం వస్తే నిర్ణయాలు తీసుకుంటామిన 44శాతం మంది వెల్లడిస్తున్నారని ఈ అధ్యాయనం వెల్లడించినట్లు పేర్కొన్నారు.ఈ అధ్యాయన ఫలితాలను గురించి గిరించి గిరిష్ కల్రా మాట్లాడుతూ..ఆర్థిక ప్రణాళిక దగ్గరకు వచ్చేసరికి మహిళలు అత్యంత కీలకమని,అయినప్పటికీ తమ ప్రాధాన్యతల పట్ల వారికి అతి తక్కువ అవగాహన ఉందని అన్నారు.

# ఫార్మసీ విద్యార్థులు జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలి

**గుంటూరు విద్య, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు 2022-23విద్యా సంవత్సరానికి గాను నేషనల్ కెడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) లో ఎంపిక కార్యక్రమం నిర్వహించారని కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు తెలియజేశారు. కార్యక్రమానికి గుంటూరులోని 25(ఎ)బెటాలియన్ అధికారులు ఎస్ఎం విజయ మోహిత్, హవిల్దార్ ఆనంద్‌బాబు లు పాల్గొని విద్యార్థులకు శరీర సౌష్టవ పరీక్షలు నిర్వహించి 17మంది విద్యార్థులను ఎంపికచేశారు.అందులో 6గురు బాలికలు,11మంది బాలులు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన సమావేశంలో కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు,ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం,వైస్ ప్రిన్సిపాల్ కె.రవికుమార్,ఓఎస్‌డి డాక్టర్ పి.సీతారామయ్య,ఎన్‌సిసి ఎఎన్ఓ లెఫ్టినెంట్ సిహెచ్ అజిత్‌బాబు పాల్గొని ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# సుమేధలో బాలోత్సవ్-5 ప్రారంభ వేడుకలు

**గుంటూరు విద్య, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** స్థానిక ఎన్జీఓ కాలనీలోని సుమేధ హైస్కూల్లో బాలోత్సవ్-5-2022ప్రారంభ వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ గ్రీన్ కోర్ కో-ఆర్డినేటర్ తిరుపతిరెడ్డి,సైకాలజీ ప్రొఫెసర్ శ్రీహరిలు పాల్గొని బాలోత్సవ్ లోగోను ఆవిష్కరించారు.బెలూన్లు గాలిలోకి వదిలి సందడి చేశారు.అనంతరం ముఖ్యఅతిదులు మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని 25రోజుల ముందు నుంచే బాలోత్సవ్ పేరిట ఇలాంటి కార్యక్రమాలను సుమేధ హైస్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి స్కూల్ ప్రాంగణంలో నిర్వహించటం అభినందనీయమని అన్నారు.స్కూల్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బాలల శారీరక మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.25రోజుల పాటు నిర్వహించే బాలోత్సవ్‌లో గేమ్స్,క్రీడలు,లిటరసీ,కల్చరల్ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఇందులో భాగంగా 34 రకాల ఈవెంట్స్ నిర్వహించి 2037బహుమతులను విద్యార్థులకు అందచేయనున్నట్లు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# యార్డుకు 27వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 27,347 బస్తాల మిర్చి శుక్రవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 28,089 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 10,248 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.11,200నుంచి 26,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.10,000నుంచి 21,000 వరకు, 273 నంబర్ రకం రూ.20,700 నుంచి రూ.22,500 వరకు, 341 నంబర్ రకం రూ.12,500 నుంచి 26,000 వరకు, తేజ రకం రూ.7,000నుంచి రూ.24,000వరకు, బాడిగ రూ.18,000 నుంచి 27,000వరకు,తాలురకం రూ.4,500 నుంచి రూ.13,500 వరకు ధరపలికింది.

# ఉపాధ్యాయ బదిలీల్లో ఇబ్బంది కలిగించే నిబంధనలు మార్పు చేయాలి

## ఎంటియుఏపి నాయకులు మురికిపూడి దేవపాల్

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ బదిలీల్లో ఉపాధ్యాయుల ప్రయోజనాలకు ఇబ్బంది కలిగించే కొన్ని నియమ నిబంధనలను మార్పు చేయాల్సిందిగా



ఎంటియుఏపి నాయకులు,రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణను కలసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి మాట్లాడుతూ 62సంవత్సరాల పదవి విరమణ పెంపు వల్ల ప్రస్తుతం 60సంవత్సరాలకు దగ్గరలో ఉన్న వారు తప్పనిసరి బదిలీ కావల్సిరావడంతో ఎంతో ఆందోళన చెందుతున్నారని,మరో 2సంవత్సరాలు ఆర్థిక భద్రత దొరికిందని అనందపడే లోపు బదిలీల వల్ల వారి ఆరోగ్యస్థితుల వలన ఏమైపోతామనే ఆందోళన చెందుతున్నారన్నారు.తదనుగుణంగా మంత్రికి తమ వినతులతో కూడిన పత్రాన్ని అందించారు.కేవలం ఏ కొద్దిమంది కొరకు అందర్ని అన్యాయం చేయొద్దని విజ్ఞప్తి చేశారన్నారు.ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని తెలియజేశారన్నారు.మంత్రిని కలసిన వారిలో మట్టా రాజేష్,సిరిపెళ్ళ స్వరూప్‌రాజ్ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ టీచర్స్ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

**గుంటూరు విద్య, అక్టోబర్ 21, ప్రభాతవార్త :**
ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని ఎమ్మెల్సీ తమటం కల్పలతరెడ్డి ద్వారా కలసి మున్సిపల్ ఉపాధ్యాయులు ప్రస్తుతం అనిశ్చిత స్థితిలో ఉన్నారని,కనుక ఆర్థికభారంలేని ఎన్నో



సమస్యల్ని ఎదుర్కొంటున్నామని,త్వరగా సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు ప్రొగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు సోమరౌతు శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సమస్యలను సజ్జల రామకృష్ణారెడ్డి వివరించారు.మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీసు,ప్రత్యేక విభాగంగా ఏర్పాటుచేసి,పరిపాలన,పర్యవేక్షణను స్కూల్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్‌కు అప్పగిస్తూ,గత జూన్ 24వ తేదిన ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.ఎంతోమేలు జరుగుతుందని మున్సిపల్ ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తంచేశారు.మున్సిపల్ పాఠశాలలు మరియు .జిల్లా పరిషత్ పాఠశాలలు రెండు యాజమాన్య పాఠశాలలు,స్కూల్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ పరిపాలనలో నున్న దృష్ట్యా మున్సిపల్ ఉపాధ్యాయులకు అంతర యాజమాన్య బదిలీలు కూడా నిర్వహించాలని కోరడమైంది.కార్యక్రమంలో అధ్యక్షునితో పాటు ఎం.శ్రీనివాసరెడ్డి,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# తైక్వాండో పోటీల్లో గుంటూరు క్రీడాకారుల ప్రతిభ

**గుంటూరు విద్య, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** ఈనెల అక్టోబర్ 11నుంచి 13వ తేదీవరకు గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ పట్టణం నందు జాతీయస్థాయి సీఐ ఎస్సీ ఈ తైక్వాండో పోటీలు జరిగాయి.ఈ పోటీలకు వివిధ రాష్ట్రాలనుంచి వివిధ కేటగిరిల్లో సుమారు 400మంది విద్యార్థులు



పాల్గొన్నారు.ఈ జాతీయస్థాయి పోటీల్లో మన గుంటూరు స్టైమ్ స్కూల్‌కు చెందిన విద్యార్థి సిహెచ్ బాజీ (క్లాస్-7), ఆంధ్ర,తెలంగాణా రీజియర్ నుండి అండర్-14విభాగంలో కాంస్య పతకం సాధించి పాఠశాల గౌరవాన్ని ఇనుమడింపచేసి మన ఆంధ్ర తెలంగాణా రీజియన్ తైక్వాండో ప్రతిభను జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చాడు.ఇంతటి పేరు తెచ్చిన విద్యార్థికి స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ భరత్ అభినందనలు తెలిపారు.మంచి శిక్షణ ఇచ్చి విద్యార్థులకు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన కోచ్ బి.కాశీనాద్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# దళిత క్రైస్తవులకు న్యాయం జరగాలి

**గుంటూరు విద్య, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** దళిత క్రైస్తవులకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి రిజర్వేష్ల పరంగా అన్యాయం జరుగుతూనే ఉందని,కేంద్ర ప్రభుత్వం వేసిన జస్టిస బాలకృష్ణన్ కమిషన్ ద్వారా సుప్రీంకోర్టు తీర్పుతోనే దళితక్రైస్తవులకు న్యాయం జరిగే అవకాశం ఉందని




ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ సిహెచ్ మనోరంజని అభిప్రాయపడ్డారు.ఆంధ్రా క్రైస్తవ న్యాయకళాశాల ప్రాంగణంలోని కెఎం పిడిసి సెమినార్ హాల్లో శుక్రవారం ది నేషనల్ కౌన్సిల్ ఆఫ్ దళిత క్రిస్టియన్ నేత కె.హెచ్ బెంజిమన్ నేతృత్వంలో సెమినార్ జరిగింది.ఈ సెమినార్‌లో దేశవ్యాప్తంగా దళత క్రైస్తవులు ప్రస్తుత పరిస్థితుల్లో ఎదుర్కొంటున్న సామాజిక సాంఘీక సమస్యలపై వక్తలు చర్చించారు.మోస్ట్ రెవ.ఫాదర్ బోస్కో మాట్లాడుతూ ప్రస్తుతం దళిత క్రైస్తవుల సమస్య సుప్రీంకోర్టులో ఉందని,మంచి న్యాయవాదిని మనం ఏర్పాటు చేసుకోవాలని అందుకు రూ.70లక్షలు ఖర్చు అవుతుందని మనకు ఇప్పటివరకు సమకూరింది రూ.10లక్షలని వెల్లడించారు.హైదరాబాద్‌లో ఈనెల 23న జాతీయస్థాయిలో నేషనల్ కౌన్సిల్ సమావేశం జరగనున్నదని దీనిపై మరింత లోతుగా చర్చ జరుగుతుందని ఆయాన స్పష్టంచేశారు.ఫాదర్ మద్దు బాలస్వామి మాట్లాడుతూ ప్రస్తుత జనరేషన్‌లోకి దళితక్రైస్తవుల సమస్య పెద్దఎత్తున చర్చకు రావాల్సి ఉందన్నారు.డాక్టర్ లయన్ కె.హెచ్ బెంజిమన్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులందరూ ఐక్యంగా ఉంటేనే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.కార్యక్రమం ఆసాంతం అర్థవంతంగా జరిగింది.

# సూపర్12 మ్యాచ్‌లకు వరుణుడి ఆటంకం!



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా చరిత్రలో తొలిసారి టి20 ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఐసిసి టి20 ప్రపంచకప్ 2022 ఈనెల 16న ప్రారంభించారు. ప్రస్తుతం గ్రూప్‌మ్యాచ్‌లు జరుగుతుంటే శనివారంనుంచి సూపర్12 మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి. ప్రారంభ మ్యాచ్ ఆతిథ్యజట్టు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ల మధ్య జరుగుతుంది. 22న ఈ మ్యాచ్ జరుగుతుంటే 23న భారత్‌పాక్‌మధ్య మ్యాచ్ జరుగుతుంది.
ఇక మెల్‌బోర్న్‌పరంగా ఆదివారంమ్యాచ్‌కు 90శాతం వర్షం కురిసే అవకాశం ఉంది. 10 నుంచి 25 మిల్లీమీటర్ల వర్షం కురిసే అవకాశం ఉందని బ్యూరో ఆఫ్‌మ ఎటీరియాలజీ వెల్లడించింది సెప్టెంబరులో ఈ ఏడాది లానియా ఈవెంట్ వేసవి అంతా ఉండకపోవచ్చని చెపుతోంది. దీనితో సూపర్ 12 మ్యాచ్‌లకు వర్షం ఆటంకాలు తప్ప వన్న భావన వ్యక్తం అవుతోంది. మెల్‌బోర్న్‌లోని క్రికెట్‌గ్రౌండ్‌లో ఆదివారం భారత్ తన ప్రత్యర్ధి పాకిస్థాన్‌తో తలపడుతోంది. సిడ్నీలో వర్షం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, 90శాతం జల్లులుపడతాయని, ఉరుములతోకూడిన వర్షం కురిసే అవకాశం ఉందని స్థానిక వాతావరణశాఖ వెల్లడించింది. ఇదిలా ఉంటే శనివారం సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో న్యూజిలాండ్‌తో ఆస్ట్రేలియా తలపడుతోంది. గత ఏడాది ఐసిసి టి20 వరల్డ్‌కప్ 2021ఫైనల్‌లో ఆస్ట్రేలియా న్యూజిలాండ్‌ను ఓడించి పొట్టిఫార్మాట్‌లో మొదటిప్రపంచకప్ ఎగరేసుకుపోయింది. ఈపుడు ఈమ్యాచ్‌లో గెలిచి వరల్డ్‌కప్ బోణీకొట్టాలనిచూస్తోంది. అయితే సిడ్నీలో 1నుంచి మూడు మిల్లీమీటర్ల వర్షంకురుస్తుందని, 80శాతం భారీ వర్షాలే ఛాన్స్ అనివాతావరణశాఖ ప్రకటించింది.
ఇక ఇండియా కివీస్‌జట్టుకు వార్మప్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. పాకిస్థాన్ ఆఫ్ఘనిస్తాన్ వార్మప్‌మ్యాచ్‌కూడా వర్షంతో మధ్యలోనే నిలిచిపోయింది. తర్వాతజరిగే ఆస్ట్రేలియా న్యూజిలాండ్, భారత్ పాక్ మ్యాచ్‌లకు సైతం వరుణుడి గండం తప్పదన్న హెచ్చరికలు అందుతున్నాయి. దీనితో ప్రత్యేకించి భారత్; పాక్, ఆసీస్ అభిమానులకు తీవ్ర నిరాశకలుగుతోంది.



# సూపర్12లోకి జింబాబ్వే ఎంట్రీ

## ఐదు వికెట్ల తేడాతో స్కాట్లాండ్‌పై విజయం

**గీలార్డ్:** టి20 ప్రపంచకప్‌టోర్నీలో పాల్గొన్న జింబాబ్వేజట్టు సూపర్12లోప్రవేశించింది. గ్రూప్బిలో భాగంగా స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వే ఐదు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. 133 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే 18.3 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టంతో టార్గెట్‌ను ఛేదించింది. క్రెయింగ్ ఇర్విన్(58') పరుగులు చేసాడు. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడితే సికిందర్‌రజా 23 బంతుల్లో 40 పరుగులు కీలక ఇన్నింగ్స్ ఆడాడు. చివరిలో జింబాబ్వే వరుసగా వికెట్లు కోల్పోయినప్పటికీ మిల్టన్ షుంబా 11, రియాన్‌బర్ల్ తొమ్మిది పరుగులుచేసి జట్టును గెలిపించారు. స్కాట్లాండ్ బౌలర్లలో జోష్ డేవీ రెండు బ్రాడ్‌వీల్, మార్క్‌వాట్, మైకెల్ లీస్క్‌లు తలా ఒక వికెట్‌తీసారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్‌చేసిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 132 పరుగులుచేసింది. స్కాట్లాండ్ ఇన్నింగ్స్‌లో ఒక్కసిక్సర్‌కూడా లేకపోవడం విచిత్రం. స్కాట్లాండ్ ఇన్నింగ్స్‌లో మున్సీ 54 పరుగులతో టాప్‌స్కోరర్‌కాగా మెక్ లియోడ్ 25 పరుగులుచేసాడు. జింబాబ్వే బౌలర్లలో చతరా, నగర్వాలు తలా రెండు వికెట్లు తీయగా ముజరబాని, సికిందర్‌రజాలు చెరొక వికెట్‌తీసారు. జింబాబ్వే జట్టు గ్రూప్‌బి టాపర్‌గా సూపర్12లో ఇండియా ఆకిస్థాన్‌లు ఉన్న గ్రూప్2లోకి రాగా వెస్టిండీస్‌పై విజయం సాధించిన ఐర్లాండ్ బి2గా ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలున్న గ్రూప్వన్‌లోకి అడుగుపెట్టింది. ఇక సూపర్12లో గ్రూప్‌వన్‌లో ఆస్ట్రేలియా ఇంగ్లండ్, న్యూజిలాండ్, శ్రీలంక, ఐర్లాండ్‌లు ఉండగా గ్రూప్2లో ఇండియా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, జింబాబ్వేలున్నాయి.

# విండీస్‌కు ఐర్లాండ్ షాక్

## తొమ్మిది వికెట్ల తేడాతో విండీస్ ఓటమి

## ఇంటిముఖం పట్టిన వెస్టిండీస్ టీమ్



**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్ టోర్నీలో ఐర్లాండ్‌జట్టు అద్భుతాలుచేసింది. టాప్‌జట్టు వెస్టిండీస్‌కు షాక్ ఇచ్చి టి20 ప్రపంచకప్ సూపపర్12లోకి దూసుకువచ్చింది. గ్రూప్‌బినుంచి అర్హత సాధించిన జట్టుగా నిలిచింది. అయితే జింబాబ్వే స్కాట్లాండ్ జట్లలో విజేతను బట్టి స్థానం మారుతుంది. టి20 ప్రపంచకప్‌లో రెండుసార్లు టైటిల్‌ను కొట్టిన వెస్టిండీస్ ఈసారి మాత్రం క్వాలిఫయర్‌రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టింది. నికోలస్ పూరన్ నాయకత్వంలోని విండీస్ కీలకమైన పోరులో ఐర్లాండ్ చేతిలోఘోర పరాభవం ఎదుర్కొంది. ఆల్‌రౌండ్ ప్రదర్శనచేసిన ఐర్లాండ్ తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 146 పరుగులుచేసింది. బ్రాండన్‌కింగ్ 62 పరుగులుచేసి అర్ధశతకం సాధించగా ఛార్లెస్ 24, ఓడియన్‌స్మిత్ 19 పర్వాలేదనిపించారు. అయితే ఐర్లాండ్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులను సంధించడంతో భారీ స్కోరును సాధించలేకపోయారు. ఐర్లాండ్ బౌలర్లలో డెలాని మూడు, బారీ సిమిసింగ్‌చెరోవికెట్‌తీసారు. అల్జారీ జోసెఫ్, జేసన్ హోల్డర్, మెక్కాయ్ వంటిపేసర్లు ఉన్న వెస్టిండీస్‌ను ఎదుర్కొనడం ఐర్లాండ్‌కు కష్టమనే భావనను పటాపంచలుచేస్తూ ఓపెనర్లు అదరగొట్టారు. తొలి వికెట్‌కు పాల్ స్టిర్లింగ్ 66, ఆండ్రూ బాల్బిర్నీ 37, కేవలం 7.3 ఓవర్లలోనే 73 పరుగులజోడించి బోణీచేసారు. బాల్బిర్నీ ఔట్ అయినా ఐర్లాండ్ ఇన్నింగ్స్ స్పీడ్ ఏమాత్రం ఆగలేదు. లొర్కాన్ టక్కర్ 45తో కలిసి స్టిర్లింగ్ విజయతీరాలకు చేర్చారు. ఈ క్రమంలో అర్ధ సెంచరీకూడా పూర్తిచేసాడు. కేవలం ఒక్క వికెట్‌ను మాత్రమే కోల్పోయిన ఐర్లాండ్ 17.3 ఓవర్లలో 150 పరుగులుచేసి విజయం సాధించింది. విండీస్ బలర్ అకీల్ హోసేన్ వికెట్‌తీసాడు.



# వరల్డ్ షూటింగ్‌లో

# భారత్‌కు రజతం

**కైరో:** ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ మరో రజతపతకం గెలిచింది. 25 మీటర్ల ర్యాపిడ్‌ఫైర్ పిస్టల్ మిక్సెడ్ టీమ్ ఈవెంట్‌లో భారత ద్వయం రెండోస్థానంలో నిలిచింది. ఫైనల్‌లో అనీశ్, సిమ్రన్‌ప్రీత్‌కౌర్ ద్వయం 14:16 స్కోరుతో ఉక్రెయిన్‌కు చెందిన యులియా కొరస్టెలోపోవా మాక్సిమ్ హొరడైనెట్స్ చేతిలో ఓటమి పాలయ్యారు.
తాజా వెండిపతకంతో ప్రపంచ ఛాంపియన్షిప్‌లో భారత్ మొత్తం పతకాలు 26కి చేరాయి. జట్టు రెండోస్థానంలో కొనసాగుతోంది. ఈ పతకాల్లో పది స్వర్ణాలు, ఆరు రజతాలు, పది కాంస్యపతకాలు ఉన్నాయి. జూనియర్ మహిళల ఎయిర్‌పిస్టల్‌లో వర్ష సింగ్ 0.2 పాయింట్లతో కాంస్య పతకం కోల్పోయింది.
వీటిలోమూడు పతకాలను చైనాయే గెలిచింది. క్వాలిఫికేషన్ అగ్రస్థానం సాధించిన ఇషాసింగ్ ఐదోస్థానానికే పరిమితం అయింది.

# ఎంసిఎ అధ్యక్షుడిగా అమోల్ కాలే

## భారత్‌మాజీ క్రికెటర్ సందీప్‌పాటిల్ ఓటమి



**ముంబయి:** ముంబై క్రికెట్ అసోసియేషన్ (ఎంసిఎ) ఎన్నికల్లో భారత మాజీ బ్యాటర్‌కోచ్ సందీప్‌పాటిల్ ఓటమి చెందారు. మహారాష్ట్ర అధికారపార్టీ బలపరిచిన అభ్యర్థి అమోల్ కాలే విజయం సాధించారు. గతంలో కాలే ఎంసిఎ ఉపాధ్యక్షుడుగా ఉన్నారు. బిసిసిఐ కోశాధికారిగా కొత్తగా ఎన్నికైన ముంబయికి చెందిన బిజెపి ఎమ్మెల్యే ఆశిష్ షెలార్‌కాలేకు మద్దతిచ్చారు. పాటిల్‌పై కాలే 25 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 370 ఓట్లున్న ఎలక్టోరల్ కళాశాలలో కాలేకు 183 ఓట్లురాగా పాటిల్ 158 ఓట్లుసాధించారు. క్రికెట్‌కు సందీప్ చేసిన సేవలు గౌరవిస్తానని అమోల్‌కాలే అన్నారు. ఆయన అనుభవం ఉపయోగించుకుంటామన్నారు. ఎన్నికల్లోప్రత్యర్థులమే కానీ మంచి మిత్రులమని, సందీప్‌పై తనకున్న గౌరవం చెక్కుచెదరదని కాలే అన్నారు. భారత్‌కు సందీప్ ఒక గొప్ప క్రికెటర్ అని ఆయన నైపుణ్యం, అనుభవం ఎప్పటికీ వినియోగించుకుంటామని కొత్త అధ్యక్షుడు అమోల్‌కాలే అన్నారు. మా బృందం ఓటమిని అంగీకరించామని, ఎన్నికైన ప్యానెల్‌కు సంపూర్ణ సహకారం అందిస్తామని పాటిల్ అన్నారు.

**వాణిజ్యం**

# ఇటిఎఫ్ బాండ్‌లకు రెట్టింపు రిటర్నులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** భారత్ బాండ్ ఇటిఎఫ్‌ల పరిధిలోని నిర్వహణ ఆస్తులు (ఎయుఎం) రెండున్నరేళ్లలోనే రికార్డు స్థాయికి చేరాయి. రూ.50వేల కోట్ల మార్క్‌ను అధిగమించాయి. వీటి నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ఎడెల్వీజ్ మ్యూచువల్ ఫండ్ ఈ వివరాలను ప్రకటించింది. 2019 డిసెంబర్‌లో భారత్ బాండ్ ఇటిఎఫ్ మొదటి విడత ఇష్యూ రావడం విశేషం. అప్పటి నుంచి ఐదు ఇష్యూలు పూర్తయ్యాయి. వీటి మెచ్యూరిటీ 2023, 2025, 2030, 2031లో తీరనుంది. 'ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక బలం, ఇన్వెస్టర్లలో వాటి పట్ల ఉన్న విశ్వాసానికి భారత్ బాండ్ ఇటిఎఫ్‌ల విజయం నిదర్శ నం. మన తొలి డెట్ ఇటిఎఫ్ అద్భుత విజయం సాధించడం పట్ల సంతోషంగా ఉంది' అని కేంద్ర ఆర్థిక శాఖ పరిధిలో పనిచేసే దీపమ్ కార్యదర్శి తుహిన్‌కాంత పాండే తెలిపారు. ఎఎఎ రెటెడ్ కలిగిన ప్రభుత్వరంగ కంపెనీలతో కూడిన నిఫ్టీ భారత్ బాండ్ సూచీల్లో భారత్ బాండ్ ఇటిఎఫ్‌లు ఇన్వెస్ట్ చేస్తాయి. భారత్ బాండ్ ఇటిఎఫ్‌ల ఘన విజయంతో ఇతర అస్సెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు 2019 తర్వాత సుమారు 30 వరకు టార్గెట్ మెచ్యూరిటీ ఫండ్స్‌ను తీసుకురావడం విశేషం. ప్యాసివ్ డెట్ విభాగంలో రూ.60వేల కోట్ల ఎయుఎంతో ఎడిల్వీజ్ మ్యూచువల్ ఫండ్ అగ్రగామిగా చేరుకోవడానికి భారత్ బాండ్ ఇటిఎఫ్‌లు దోహదపడ్డాయి.




# స్టాక్ సూచీలకు కలిసొచ్చిన వారం




**ముంబై, అక్టోబరు 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరు రోజులు లాభాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటియా, దేశీయ సూచిలు లాభాల్లో కొనసాగాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సెన్సెక్స్, నిఫ్టీలు దాదాపు చివరి గంటన్నర వరకు అదే దారిలో కొనసాగించాయి. సెన్సెక్స్ ఉదయం 59,381.36 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై చివరికి 104.25 పాయింట్లు లాభపడి 59,307.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 12.35 పాయింట్లు పెరిగి 17,576.30 పాయింట్ల వద్ద నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంకు,నెస్లే ఇండియా, టైటాన్‌కంపెనీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు పుంజుకున్నాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, ఏసియన్ పెయింట్స్, ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి.

## ఇపిఎఫ్‌లో పెరిగిన చందాదారులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశంలో వివిధ రంగాలలో ఉద్యోగుల సంఖ్య పెరిగిపోయింది. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఆగస్టు 2022 నెలలో 16.94 లక్షల మంది సభ్యులను చేరుకుంది. గతేడాది ఆగస్టుతో పోలిస్తే ఈ సంఖ్య 14.4 శాతం ఎక్కువ. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ విడుదల చేసిన రెగ్యులర్ జీతంపై ఉంచిన ఉద్యోగుల తాత్కాలిక గణాంకాల ప్రకారం, ఆగస్టులో మొత్తం 16.94 లక్షల మంది సభ్యులలో దాదాపు 9.87 లక్షల మంది కొత్త సభ్యులు ఇపిఎఫ్ఒ పరిధిలోకి వచ్చారు. ఆగస్టు నెలలో 9.87 లక్షల మంది కొత్త సభ్యులలో 58.32 శాతం మంది 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు గలవారే నని నివేదికలు చెబుతున్నాయి. దాదాపు 7.07 లక్షల మంది సభ్యులు పథకం నుంచి నిష్క్రమించారు. కానీ ఇపిఎఫ్ఒ కింద ఉన్న సంస్థల్లో చేరారు. వారి ఖాతాల నుంచి చివరి ఉపసంహారణ ఆప్షన్‌ను ఎంచుకోకుండా, ఈ వ్యక్తులు తమ నిధులను మునుపటి పిఎఫ్ ఖాతాకు బదలీ చేశారు. పురుషులు, స్త్రీలను విశ్లేషిస్తే 3.63 లక్షల మంది మహిళలు పూర్తిగా పిఎఫ్‌లో చేరారు. అలాగే ఒక సంవత్సరం క్రితంతో పోలిస్తే మహిళల సభ్యత్వం 22.60 శాతం పెరిగింది. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, బీహార్‌లలో నెలవారీ ప్రాతిపదికన పూర్తిగా ఇపిఎఫ్ఒ పరిధిలోకి వచ్చే సభ్యుల సంఖ్య పెరుగుతోంది.




75 Azadi Ka Amrit Mahotsav

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI)

### కార్డ్ హోల్డర్లు తమ కార్డులను టోకనైజ్ చేయమని ప్రోత్సహిస్తుంది

కార్డ్ హోల్డర్ల ప్రయోజనాలను కాపాడేందుకు, అక్టోబరు 1, 2022 నుండి అమలులోకి వచ్చేలా, కార్డ్ నెట్‌వర్క్‌లు మరియు కార్డ్ జారీచేసేవారు కాకుండా ఇతర సంస్థలు కార్డ్ నంబర్, గడువు తేదీ మొదలైన కార్డ్ డేటాను నిల్వ చేయరాదని RBI ఆదేశించింది (కార్డ్-ఆన్-ఫైల్ CoF). అదే సమయంలో, కార్డ్ హోల్డర్లకు అసౌకర్యం కలగకుండా చూసేందుకు, RBI CoF Tokenisationని ప్రవేశపెట్టింది. టోకెనైజేషన్ చేయబడింది, తద్వారా కార్డ్ హోల్డర్ ప్రతి లావాదేవీకి కార్డ్ వివరాలను నమోదు చేయకుండా ఈ సౌలభ్యాన్ని ఆస్వాదిస్తూనే ఉంటారు; అదే సమయంలో వ్యాపారి కార్డ్ వివరాలను నిల్వ చేయడు లేదా ఉపయోగించడు, ఇది కార్డ్ వివరాలను కోల్పోకుండా మరియు సంబంధిత దుర్వినియోగాన్ని నిరోధిస్తుంది. టోకెన్ల ఉపయోగం కార్డ్ లావాదేవీల భద్రత మరియు సౌలభ్యాన్ని పెంపొందిస్తుంది మరియు కార్డ్ హోల్డర్ల ఆసక్తిని కలిగి ఉంటుంది.

### టోకనైజేషన్ లేదా కార్డ్-ఆన్-ఫైల్ (CoF) టోకనైజేషన్ అంటే ఏమిటి?

1. టోకనైజేషన్ (లేదా CoF Tokenisation) మీకు సౌలభ్యం ఉన్న ఏ సమయంలోనైనా చేయవచ్చు.
2. టోకనైజేషన్ అనేది డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ వివరాలను టోకెన్ అని పిలిచే ప్రత్యేకమైన ప్రత్యామ్నాయ కోడ్‌తో భర్తీ చేసే ప్రక్రియ.
3. టోకనైజేషన్ అనేది ఆన్‌లైన్/ఇ-కామర్స్ లావాదేవీలకు మాత్రమే సూచించబడుతుంది మరియు ముఖాముఖి లేదా పాయింట్ ఆఫ్ సేల్ (PoS) లావాదేవీలకు కాదు.
4. ప్రతి కార్డుకు మరియు ప్రతి ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారి వద్ద టోకనైజేషన్ ఒక్కసారి మాత్రమే చేయాలి. ప్రతి టోకెన్ ప్రత్యేక కార్డ్ మరియు ప్రత్యేక ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారికి ప్రత్యేకంగా ఉంటుంది. కార్డ్ హోల్డర్ ఎన్ని ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారుల వద్ద అయినా కార్డ్‌ను టోకనైజ్ చేయవచ్చు.
5. టోకెన్ సృష్టించబడిన వ్యాపారికి కాకుండా మరే ఇతర వ్యాపారికి చెల్లింపు కోసం ఉపయోగించబడదు.
6. ఒకసారి టోకెన్ సృష్టించబడిన తర్వాత, భవిష్యత్తులో లావాదేవీలు చేపట్టడానికి కార్డ్ హోల్డర్ టోకెన్ వివరాలను నమోదు చేయనవసరం లేదా గుర్తుంచుకోవాల్సిన అవసరం లేదు. టోకనైజ్ చేయబడిన కార్డ్‌ని గుర్తించడం కోసం, చెక్‌అవుట్ ప్రాసెస్ సమయంలో కార్డ్‌ని చివరి నాలుగు అంకెలు ప్రదర్శించబడతాయి.
7. కార్డ్ హోల్డర్లు వారి స్వంత ఎంపిక ప్రకారం వారి టోకెన్‌లను డి-రిజిస్టర్ చేసుకోవడానికి కూడా ఒక ఎంపికను కలిగి ఉంటారు.

### కార్డును టోకనైజ్ చేయడం ఎలా?

1. టోకనైజేషన్ను ఎంచుకోవడానికి, కార్డ్ హోల్డర్ వ్యాపారి వెబ్‌సైట్/అప్లికేషన్‌లో వన్-టైమ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేయించుకోవాలి.
2. నమోదు చేసుకోవడానికి, కార్డ్ హోల్డర్ కార్డు వివరాలను నమోదు చేసి సమ్మతిని అందించాలి. కార్డ్ జారీచేసేవారు OTP వంటి అదనపు ప్రమాణీకరణ కారకం ద్వారా సమ్మతిని ధృవీకరిస్తారు.

**కార్డ్ హోల్డర్లు తమ కార్డ్‌ను సురక్షితమైన, అతుకులు లేని మరియు అనుకూలమైన అనుభవాన్ని పొందేందుకు టోకనైజ్ చేయమని ప్రోత్సహిస్తారు.**

*ఈ సలహా సమాచారం మరియు సాధారణ మార్గదర్శక ప్రయోజనం కోసం మాత్రమే RBI ద్వారా జారీ చేయబడింది. స్పష్టీకరణ లేదా వివరణ కోసం, ఏదైనా ఉంటే, RBI జారీ చేసిన సంబంధిత సర్క్యులర్‌లు మరియు నోటిఫికేషన్‌ల ద్వారా ఒకరు మార్గనిర్దేశం చేయబడవచ్చు.*

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14